


# విశ్వం వాయిస్


అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 9 | సంచిక : 132 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | మంగళవారం 03 ఫిబ్రవరి 2026 | పేజీలు : 12 | వెల : 2/-



### వికసిత్ భారతానికి

# ఊతమిచ్చేలా కేంద్ర బడ్జెట్

- డేటా సెంటర్లకు టాక్స్ హాలిడేతో మరింతగా ఐటీ రంగం వృద్ధి
- రైతులు, మహిళలు, యువతలో ఆర్థిక సాధికారితను పెంచేలా బడ్జెట్ కేటాయింపులు
- హైస్పీడ్ రైల్ , రేర్ ఎర్త్ కారిడార్లతో ఏపీకి మరింత లబ్ది
- కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్ ను స్వాగతించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- ప్రధాని మోదీకి, ఆర్థిక మంత్రికి అభినందనలు తెలిపిన సీఎం

**కుప్పం, విశ్వం వాయిస్ న్యూస్ :** వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్ రూపొందించారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశ భవిష్యత్ ను నిర్దేశించేలా బడ్జెట్ రూపకల్పన జరిగిందని అన్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ పై సీఎం మీడియా సమావేశంలో స్పందించారు. కేంద్ర బడ్జెట్ ను స్వాగతిస్తున్నట్టు ఆయన తెలిపారు. అభివృద్ధికి దోహదపడేలా బడ్జెట్ ను తీర్చిదిద్దినందుకు ప్రధాని నరేంద్ర మోదీకి, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ...' 'కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఫార్వార్డ్ లుకింగ్ బడ్జెట్. రాష్ట్రం అమలు చేస్తున్న ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విదానానికి ఈ బడ్జెట్ మరింత సహకరించేలా ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే ఎంఎస్ఎంఈలపై ఎక్కువగా దృష్టి సారించింది. వీటిని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉంది. మహిళలు, రైతులు, యువత సాధికారిత సాధించేలా బడ్జెట్ ఉంది. 2047 వికసిత్ భారత్ డెవలప్డ్ ఎకానమీగా మారేందుకు ఇది ఉపయోగపడుతుంది. బ్యాలెన్సుడు బడ్జెట్ ఇది. ఏఐ సహా ఆధునిక సాంకేతికత, తదుపరి స్థాయి సంస్కరణలకు బడ్జెట్ ఊతమిస్తుంది. పునరుద్పాదక విద్యుత్ తో పాటు వన్ గ్రిడ్ వన్ నేషన్ దిశగా సహకారం అందిస్తుంది. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించారు. మెరుగైన జీవన ప్రమాణాలు, ఈజ్ ఆఫ్ లివింగ్ కోసం దోహదం చేసేలా బడ్జెట్ ఉంది. హైదరాబాద్-బెంగుళూరు, హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ ద్వారా రాష్ట్రానికి ఉపయోగం ఉంది. తిరుపతి, అమరావతి వంటి ప్రాంతాలు ఈ హైస్పీడ్ కారిడార్ల ద్వారా అనుసంధానం అవుతాయి. బెంగుళూరు- చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ వల్ల పలమనేరు, చిత్తూరు, తదితర ప్రాంతాలకు కనెక్టివిటి వస్తుంది. ఈ మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు మిగతా .. 2లో..



### రసాయనాలతో తిరుమల లడ్డూ తయారుచేసి

# వైసీపీ మహాపరాధం చేసింది

- సిట్ నివేదికలో అంశాలను కప్పిపుచ్చి వైసీపీ విష ప్రచారం
- జంతు కొవ్వు లేదు అని ఆ నివేదికలో ఎక్కడా పేర్కొనలేదు
- లడ్డూలో వినియోగించిన నెయ్యి అసలు నెయ్యే కాదు
- రూ.400కి కిలో నువ్వుల నూనె దొరకదు... అలాంటిది ఆవు నెయ్యి ఎలా ఇచ్చారు?
- ఈ వాస్తవాన్ని ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మనపై ఉంది
- వైసీపీ నేతల విద్వేషపూరిత వ్యాఖ్యలే దాడులకు కారణం
- జనసేన పార్టీ కమిటీల్లో మహిళలకు ప్రాధాన్యం
- మార్చి 14 ఆవిర్భావ దినోత్సవం... జెన్ జి డే
- జనసేన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**విశ్వం వాయిస్ న్యూస్ :** 'వైసీపీ పాలనలో తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో ఉపయోగించిన నెయ్యి అసలు నెయ్యే కాదని సిట్ తేల్చింది. రసాయనాలు, పామాయిల్ ఉపయోగించి తయారు చేసిన నూనెతో లడ్డూలు తయారు చేసి శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బ తీశారు' అని జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. కోట్లాది మంది భక్తుల మనోభావాలను దృష్టిలో పెట్టుకొని జంతువుల కొవ్వు కలిసిందా? లేదా? అనే విషయాన్ని సిట్ బహిర్గతం చేయలేదనీ, లడ్డూ విషయంలో వైసీపీ నేతలు చేస్తున్న గోబెల్స్ ప్రచారం ఆగాలంటే వాస్తవాలు ప్రజలకు తెలియజేయాలన్నారు. సోమవారం సాయంత్రం మంగళగిరిలో జరిగిన పార్టీ జనరల్ బాడీ సమావేశంలో పాల్గొన్నారు. పార్టీ కార్యవర్గ సభ్యులు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, వీర మహిళ ప్రాంతీయ సమన్వయకర్తలు, మిగతా .. 2లో..

### లండన్‌లో మంత్రి నారాయణ

# పర్యటన..

### బాటర్సీ పవర్‌స్టేషన్ పరిశీలన



**లండన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ మంత్రి నారాయణ బృందం యూకే పర్యటన కొనసాగుతోంది. లండన్ కార్పొరేషన్ ప్లానింగ్ డైరెక్టర్ గిన్ రిచర్డ్స్‌తో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లండన్ మాస్టర్ ప్లాన్, అభివృద్ధి ప్రణాళికలపై గిన్ రిచర్డ్స్ ప్రజెంటేషన్ ఇచ్చారు. లండన్‌లో గతంలో మూతపడిన బాటర్సీ పవర్ స్టేషన్‌ను అధికారులు పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దారు. ఆ పవర్ స్టేషన్‌ను మంత్రి నారాయణ బృందం సందర్శించింది. పర్యాటకుల్ని ఆకట్టుకునే విధంగా చేసిన ఏర్పాట్లను పరిశీలించింది.

### తన 'కృత్రిమ కాళ్ల'ను టేబుల్‌పై పెట్టి..

# ప్రతిపక్షాలను నిలదీసిన భాజపా ఎంపీ



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఏదైనా విషయంలో కేంద్రాన్ని గుడ్డిగా వ్యతిరేకించొద్దని భాజపా ఎంపీ సి.సదానందన్ మాస్టర్ ప్రతిపక్షాలకు విజ్ఞప్తి చేశారు. జాతీయ ప్రయోజనాల దృష్ట్యా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఆయన రాజ్యసభలో ఈమేరకు తొలి ప్రసంగం చేశారు. ఈ క్రమంలోనే తన రెండు కృత్రిమ కాళ్లను తీసి టేబుల్‌పై పెట్టి.. విపక్షాలను నిలదీయడం చర్చనీయాంశమైంది. "ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడుతున్న వారే.. 31 ఏళ్ల క్రితం కేరళలో నాపై దాడి చేశారు. ఇంటికి తిరిగి వెళ్తున్న సమయంలో.. కొంతమంది పథకం ప్రకారం రోడ్డుపై నన్ను వెనుక నుంచి పట్టుకుని, నా కాళ్లను నరికేశారు" అని సదానందన్ మాస్టర్ గుర్తుచేసుకున్నారు. అయితే, కృత్రిమ మిగతా .. 2లో..

# నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దంటే ఎలా?

### తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** రావి నారాయణరెడ్డి స్ఫూర్తితో తాము పనిచేస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమరవీరుల స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రావి నారాయణరెడ్డి పురస్కారాన్ని జస్టిస్ సుదర్శన్‌రెడ్డికి సీఎం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. "నిజాం పాలకులకు వ్యతిరేకంగా రావి నారాయణరెడ్డి పోరాటం చేశారు. నాడు ప్రజల కష్టాలు, రాచరిక పోకడలు, అరాచక చర్యలపై పోరాడారు. 500 ఎకరాల భూమిని పేదలకు పంచి ఆదర్శంగా నిలిచారు. స్వేచ్ఛను హరించి, హక్కులకు భంగం కలిగిస్తే తిరుగుబాటు వస్తుంది. ప్రజల తిరుగుబాటు సాయుధ పోరాటంగా మారుతుందని ఆయన చాటి చెప్పారు. 60 ఏళ్లు వచ్చేసరికి రాజకీయ పదవీ విరమణ చేసిన మిగతా .. 2లో..

### అంబటి కుటుంబ సభ్యులు

# నిలదీయాల్సింది జగన్‌నే

### జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారాన్ని డైవర్ట్ చేయడానికే అంబటి రాంబాబును వైకాపా అధినేత జగన్ పావులా వాడుకున్నారని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆరోపించారు. ఈ విషయంలో అంబటి కుటుంబ సభ్యులు, సానుభూతి పరులు జగన్‌ను నిలదీయాలన్నారు. కాపులను ఓటు యంత్రాలుగానే ఆ పార్టీ వాడుకుంటోందని మండిపడ్డారు. కాపు రిజర్వేషన్‌ను జగన్ రద్దు చేస్తున్నప్పుడు అంబటి మిగతా .. 2లో..

### లోక్‌సభలో

# రాహుల్ vs కేంద్రం..

### ఆర్మీ మాజీ చీఫ్ పుస్తకంపై వాగ్వాదం



**విశ్వం వాయిస్ న్యూస్ :** లద్దాఖ్, డోక్లాం ప్రతిష్టంభన గురించి కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లోక్‌సభలో లేవనెత్తిన ప్రశ్నలతో గందరగోళం నెలకొంది. చైనా సైన్యం భారత సరిహద్దుల్లోకి చొరబడుతోందని ఆర్మీ మాజీ చీఫ్ మనోజ్ ముకుంద్ నరవణే తన పుస్తకంలో రాసిన కొన్ని అంశాలను ఓ మ్యాగజైన్ ప్రచురిం చింది. ఆ వివరాలను రాహుల్ లోక్‌సభలో ప్రస్తావించారు. ఆయన వ్యాఖ్యలను కేంద్ర మంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్ సింగ్ ఖండించారు. రాహుల్ చెబుతున్న పుస్తకం ఇంకా పబ్లిష్ కాలేదని.. ప్రచురితం కాని పుస్తకంలోని అంశాల గురించి ఎలా మాట్లాడతారని రాజ్‌నాథ్ సింగ్ ప్రశ్నించారు. దీంతో అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సభను అవమానించేలా మిగతా .. 2లో..

### భారత్‌కు గుడ్ న్యూస్ చెప్పిన

# డొనాల్డ్ ట్రంప్



**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. భారత్‌కు గుడ్‌న్యూస్ చెప్పారు. భారత్‌పై విధిస్తున్న టారిఫ్‌లను 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు తన సొంత సామాజిక మాధ్యమం ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. ఇవాళ ప్రధాని మోదీతో ట్రంప్ ఫోన్‌లో మాట్లాడిన సంగతి తెలిసిందే. అక్కడికి కొద్ది సేపటికే టారిఫ్‌లను తగ్గిస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం. రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్న భారత్‌పై ఒత్తిడి తీసుకొచ్చేందుకు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అదనపు సుంకాలను విధిస్తున్న సంగతి తెలిసిందే. "ఇవాళ భారత ప్రధాని మోదీతో మాట్లాడాను. నా అత్యంత సన్నిహిత మిత్రుల్లో ఆయననొకరు. శక్తివంతమైన నేత. ఇరువురం వాణిజ్యం, ఉక్రెయిన్ - రష్యా యుద్ధంతోపాటు అనేక అంశాలపై చర్చించాం. రష్యా నుంచి చమురు కొనుగోలును నిలిపివేసి.. అమెరికా, వెనెజువెలా నుంచి ఎక్కువ మిగతా .. 2లో..

### హైదరాబాద్ నుంచి బెంగళూరు

# రెండు గంటల్లో వెళ్లొచ్చు

### అశ్వినీ వైష్ణవ్



**దిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** హైస్పీడ్ కారిడార్‌తో తెలంగాణ, ఏపీ, తమిళనాడు మధ్య ఆర్థిక, హెల్త్ టూరిజం అభివృద్ధి చెందుతుందని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. బడ్జెట్ లో తెలంగాణ రైల్వేకు రూ.5,454 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. హైస్పీడ్ రైళ్లు తెలంగాణ, ఏపీకి గేమ్ ఛేంజర్‌గా మారుతాయని వెల్ల డించారు. "హైదరాబాద్ నుంచి చెన్నై, పుణె, బెంగళూరుకు 3 హైస్పీడ్ రైళ్లు రాను న్నాయి. దీంతో హైదరాబాద్ నుంచి బెంగళూరుకురెండు గంటల్లో వెళ్లవచ్చు. పుణెకు 1.55 గంటల్లో, చెన్నైకి 2.55 గంటల్లో చేరుకోవచ్చు. హైస్పీడ్ రైళ్లు గంటకు 350 కి.మీ వేగంతో పరుగులు పెడతాయి" అని మంత్రి వివరించారు.

### బడ్జెట్‌పై వైకాపా నేతలకు

# కనీస అవగాహన లేదు

### భాజపా ఎంపీ పురందేశ్వరి



**దిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** బడ్జెట్‌పై కనీసం అవగాహన లేనివారే విమర్శలు చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ భాజపా ఎంపీలు పురందేశ్వరి, సీఎం రమేశ్ ఆక్షేపించారు. దిల్లీలో బడ్జెట్‌పై కేంద్రమంత్రి శ్రీనివాస వర్మతో కలిసి ఎంపీలు మీడియాతో మాట్లాడారు. బడ్జెట్‌పై వైకాపా సహా విపక్షాల ఆరోపణలను ఖండించారు. బడ్జెట్‌తో ఏపీకి కలిగే ప్రయోజనాలను వివరించారు. "ప్రతిపక్ష నేతలు బడ్జెట్‌ను సరిగ్గా అర్థం చేసుకోలేదు. పోలవరానికి మిగతా .. 2లో..

### ప్రజాప్రతినిధుల వివరాలు

# సేకరించండి..

### అధికారులకు ఎస్ఈసీ దిశానిర్దేశం



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** కార్పొరేషన్ మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఎన్నికల కోసం ఎక్స్ అఫిషియో ఓటర్ల జాబితా సిద్ధం చేయాలని కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణికుముదిని సూచించారు. మున్సిపల్ ఎన్నికలు జరగనున్న జిల్లాలకు సంబంధించి కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో ఎస్ఈసీ రాణికుముదిని వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 16న జరగనున్న మేయర్, మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

### వికసిత భారతానికి

## ఊతమిచ్చేలా కేంద్ర బడ్జెట్

ఏపీలోని వివిధ ప్రాంతాలను కవర్ చేస్తాయి. హైదరాబాద్, అమరావతి, బెంగుళూరు, చెన్నై లాంటి నగరాలు అన్నీ అనుసంధానం అవుతాయి. డెడికేటెడ్ రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్లో ఏపీ కూడా ఉంది. అత్యంత విలువైన ఖనిజాలు వెలికి తీసి క్రిటికల్ ఎలక్ట్రానిక్స్ తయారీకి ఉపకరించే అవకాశం ఉంది. ఐఎస్ఎం 2.0 ద్వారా సెమీ కండక్టర్ కు రూ.40 వేల కోట్లు పెట్టారు. టెక్స్ టైల్ రంగం కూడా వృద్ధి చెందేలా బడ్జెట్ ఉంది. పర్యాటకానికి, హాస్పిటాలిటికి కూడా ప్రాధాన్యం ఇచ్చారు. అరకు రీజియన్ అభివృద్ధి అంశాన్ని కేంద్ర బడ్జెట్లో పెట్టారు. పులికాట్ సరస్సు అభివృద్ధికి కూడా బడ్జెట్లో నిధులు కేటాయించారు. ఫ్లెమింగోలు అరుదైన పక్షులు కూడా ఆ ప్రాంతానికి ఆలవాలంగా ఉంటాయి. కోకోనట్, జీడి, కోకో, చందనం లాంటి పంటలకు అభివృద్ధికి కార్యాచరణ ప్రకటించారు. ఇవన్నీ ఏపీ అభివృద్ధికి మేలు చేసే అంశాలే." అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**లాజిస్టిక్స్ రంగంపై కేంద్రం తొలిసారి ప్రస్తావన**

డేటా సెంటర్లకు పన్ను మినహాయింపులు 2047 వరకూ పెట్టారు. భారత్ డేటా సెంటర్ల హబ్ గా తయారవుతుంది. విశాఖకు గూగుల్ సహా వివిధ డేటా సెంటర్లు వస్తున్నాయి. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగానికి ఊతమిచ్చేలా ఈ డేటా సెంటర్లు తయారవుతాయి. పెద్ద ఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. 2047 వరకూ టాక్స్ హాలిడే వల్ల డేటా సెంటర్లు పెద్ద ఎత్తున దేశంలోకి విస్తరిస్తాయి. బిల్ గేట్స్ కూడా త్వరలో అమరావతిలో పర్యటించబోతున్నారు. ఏఐ, క్వాంటం, డేటా సెంటర్స్ లాంటి నెక్స్ జెన్ టెక్నాలజీస్ కు ఏపీ కేరాఫ్ అడ్రస్ గా ఉంటుంది. లాజిస్టిక్స్ రంగంపై ఏపీ పూర్తి స్థాయిలో దృష్టి సారించింది. కేంద్ర బడ్జెట్టులో తొలిసారిగా లాజిస్టిక్స్ రంగం అభివృద్ధి గురించి ప్రస్తావించారు. ఈస్ట్ కోస్ట్ కారిడార్ వల్ల లాజిస్టిక్స్ పరంగా గణనీయమైన వృద్ధి నమోదు అవుతుంది. అంతర్గత జల రవాణా కోసం బడ్జెట్లో నిధులు పెట్టారు. వెయ్యి కిలోమీటర్ల పొడవైన మన తీర ప్రాంతం అంతా గణనీయమైన వృద్ధి చెందుతుంది. లాజిస్టిక్స్ కార్పోరేషన్ ఇప్పటికే ఏర్పాటు చేశాం. పట్టణాల అభివృద్ధి, గ్రోత్ సెంటర్లకు నిధులు కేటాయించారు. విశాఖ ఆర్థిక రీజియన్, తిరుపతి గ్రోత్ రీజియన్, అమరావతి రీజియన్లు వేగంగా వృద్ధి చెందే అవకాశం ఉంది. కంటైనర్స్ ద్వారా లాజిస్టిక్స్ మరింత వేగవంతం అవుతాయి. రీజినల్ మెడికల్ హబ్స్ , ఆయుష్ హబ్స్ ఏర్పాటుకు కూడా బడ్జెట్లో నిధులు ఇచ్చారు. వీటన్నిటినీ ఇంటిగ్రేట్ చేసుకుని ఏపీ వృద్ధి చెందే అవకాశం ఉంది. సంజీవని ప్రాజెక్టు ఈ ఏడాదిలో ఓ గేమ్ చేంజర్ గా మారుతుంది. అని సీఎం అన్నారు.

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు మరింత ఊతం**

వన్ ఫ్యామిలీ వన్ ఎంట్రప్రెన్యూర్ అనే విధానం ద్వారా ప్రతీ ఒక్కరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయి. 75 శాతం ఎంఎస్ఎంఈలకు క్రెడిట్ గ్యారెంటీ ఇచ్చేలా కేంద్రం నిర్ణయించింది... రాష్ట్రం తరపున 20 శాతం ఇస్తున్నాం. స్పీడ్ ఆప్ డూయింగ్ బిజినెస్ కు వెళ్లేలా మరిన్ని సంస్కరణలు రావాలి. ఇప్పటికే జీఎస్టీ సంస్కరణలు, కార్మిక సంస్కరణలు వచ్చాయి. స్పీడ్ ఆఫ్ డూయింగ్ గవర్నెస్సు ద్వారా ఈజ్ ఆఫ్ లివింగ్ సాధ్యం అవుతుంది. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పాలసీలకు వెసులుబాటు కల్పించేలా బడ్జెట్ ఉంది. పూర్వోదయ ద్వారా నిధులు ఇస్తామని బడ్జెట్లో పెట్టారు. రాయలసీమను నెక్స్ట్ లెవల్ కు తీసుకెళ్లేలా మేం ప్రయత్నాలు చేస్తాం. ప్రపంచంలోనే అత్యుత్తమ ఉద్యాన క్లస్టర్ గా రాయలసీమ జిల్లాలు మారబోతున్నాయి. డీపీ వరల్డ్ లాంటి ప్రతిష్టాత్మక సంస్థలు ఇక్కడికి వస్తున్నాయి. పూర్వోదయ ద్వారా నిధులు ఇస్తామని బడ్జెట్లో పెట్టారు." అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**తిరుమలపై రాజకీయం చేస్తున్నారు**

"2019-24 మధ్య జరిగిన వారసత్వంగా వచ్చిన సమస్యలు ఉన్నాయి... వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నాం. తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో నివేదిక వచ్చింది. తిరుమల పవిత్రతను కాపాడ్డానికి చర్యలు తీసుకుంటున్నాం. ఎన్డీడీబీ నివేదిక వచ్చింది... కల్తీ నెయ్యి అని ఆ నివేదిక చెప్పింది. దీనిపై సిట్ వేసి నివేదిక ఇస్తే మళ్లీ నాపై ఆరోపణలు చేసే స్థాయికి వచ్చారు. మహా ద్వారం ద్వారా వెళ్లే అవకాశం ఉన్నా... సామాన్య భక్తుడిగానే స్వామి దర్శనానికి వెళ్తున్నాను. అపచారం చేసి, మహాపాపం చేసి దానిని కప్పి పుచ్చుకోవడానికి నాపైనే తిరిగి దాడి చేస్తున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామిని కూడా రాజకీయం చేస్తున్నారు." అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

## వైసీపీ మహాపరాధం చేసింది

అధికార ప్రతినిధులు, విభాగాల చైర్మన్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభోపన్యాసం చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "కాసులకు కక్కుర్తిపడి వైసీపీ నాయకులు తిరుమలలో అపచారం చేశారు. నిబంధనలు అడ్డగోలుగా మార్చేసి టన్నుల కొద్దీ కల్తీ నెయ్యి కొనుగోలు చేసి ప్రసాదాల్లో కలిపేశారు. రూ.400కి కిలో నాణ్యమైన నువ్వుల నూనె దొరకదు. అలాంటిది నెయ్యి ఎక్కడ నుంచి దొరుకుతుంది. అధికారంలో ఉన్నప్పుడు చేయాల్సిందంతా చేసి ఇప్పుడు బొంకు మాటలు మాట్లాడుతున్నారు. తమకేమీ తెలియదన్నట్లు అబద్ధాలు, బుకాయింపులతో తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. వైసీపీ చేసిన అపరాధాలను ప్రజల్లోకి మనం బలంగా తీసుకెళ్లాలి.

**అదుపు తప్పిన మాటలే దాడులు చేసేలా చేస్తున్నాయి**

వైసీపీ నాయకులంటే నాకు వ్యక్తిగత ద్వేషం, వైరం లేదు. వాళ్ల భాష, క్రిమినాలిటీతోనే సమస్య. ఇళ్లల్లోకి వస్తాం... దాడులు చేస్తాం... నరికేస్తాం అంటూ నోటికొచ్చినట్లు మాట్లాడతారు. వాళ్ల భాష సరిగా లేని కారణంగానే ఈ రోజు దాడులు జరుగుతున్నాయి. దాడులను, హింసను ఏ రాజకీయ పార్టీ సమర్థించదు. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు కూడా చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోకూడదని పదేపదే చెబుతున్నారు. అలా జరిగితే సమాజానికి, ప్రజాస్వామ్యానికి మంచిది కాదనీ హెచ్చరించారు. మనం ప్రజలకు చెప్పే మంచి వెళ్లే లోపు వైసీపీ నాయకులు జనాల్లో భయం క్రియేట్ చేస్తున్నారు. మళ్లీ మేము వస్తే అంటూ రకరకాలుగా బెదిరింపు కామెంట్లు చేస్తున్నారు. గతంలో ఇలాంటి కామెంట్లు చేసే ఆ పార్టీ 151 నుంచి 11కి పడిపోయింది. అయినా వాళ్ల ప్రవర్తనలో మార్పు రాలేదు. స్థిరమైన ప్రభుత్వం ఉంటేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుంది. మరో 15 ఏళ్లు కూటమి అధికారానికి ఢోకా లేదు. ప్రజలు చాలా తెలివైనోళ్లు. వాళ్లు ఎంతో ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు.

**జనసేన ఒక కులానికి, కుటుంబానికి చెందిన పార్టీ కాదు**

జనసేన పార్టీ ఒక కులానికో, కుటుంబానికో చెందిన పార్టీ కాదు. ఒక కులం మీద ఆధారపడి పుట్టిన పార్టీలు ఎక్కువ కాలం నిలబడవు. అందుకు ఉత్తరప్రదేశ్ ఒక ఉదాహరణ. అక్కడ కులం మీద పుట్టిన పార్టీలు కనుమరుగయ్యే స్థితికి వచ్చాయి. కులాలకు అతీతంగా పార్టీ బలోపేతంపై అంతా దృష్టి సారించాలి. ఎన్నికల సమయంలో ఎలా అయితే ప్రజల్ని కలిసి అందుబాటులో ఉన్నామో ఇప్పుడూ అలానే ఉండాలి. వీర మహిళలు, జనసైనికుల త్యాగాలతో జనసేన నిలదొక్కుకుంది. వారి త్యాగాలను విస్మరించకూడదు. పార్టీ నాయకత్వంలో వారికి ప్రాధాన్యమివ్వాలి. నియోజవర్గాల్లో పార్టీ పదవులకు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహించి బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించాము. పైలెట్ ప్రాజెక్ట్ గా పిఠాపురం నియోజకవర్గంలో ఆ ఎన్నికల ప్రక్రియ పూర్తయింది. అన్ని నియోజకవర్గాల్లో ఇదే విధానం అమలవుతుంది. మనకున్న 26 జిల్లాలను జోన్లుగా విభజించుకొని మెంబర్షిప్ డ్రైవ్ చేపట్టాలి. ఈ మెంబర్షిప్ డ్రైవ్ లో ప్రతీ నాయకుడు పాల్గొనేలా ప్రణాళికలు రూపొందించాలి. పార్టీ ఆవిర్భావ దినం మార్చి 14న జెన్ జి డే ఏర్పాట్లపై ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలి.

**సోషల్ మీడియా గెలుపు ఓటముల్ని ప్రభావితం చేసే ఆయుధం కాదు**

సోషల్ మీడియా నిజంగా గెలుపు ఓటములను నిర్ణయించే ఆయుధం అయితే అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి గెలిచేవాడు కాదు. ఆయన మీద వచ్చిన ట్రోలింగ్స్ ప్రపంచంలో ఎవరి మీదా రాలేదు. సోషల్ మీడియా గెలుపు ఓటములను నిర్ణయించదు. అది గెలుపుకి ఒక కారణం మాత్రమే అవుతుంది. మన పార్టీపై వచ్చిన నెగిటివ్ న్యూస్ మనమే వైరల్ చేయడం వల్ల దానికి బలం చేకూరుతుంది. మనం ఆ పద్ధతి మార్చుకోవాలి.

**32 మందితో క్రమశిక్షణ కమిటీ**

సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి తీసుకుంటున్న చర్యల్లో భాగంగా 32 మంది సభ్యులతో ఒక క్రమశిక్షణ కమిటీని నియమిస్తున్నాం. ప్రారంభంలో ఈ కమిటీకి నేనే అధ్యక్షత వహిస్తాను. కమిటీలో ఉండే ప్రతి ఒక్కరు జవాబుదారీతనంతో వ్యవహరించేలా చర్యలు తీసుకుంటాం. ఈ కమిటీలో మూడో వంతు మారుస్తూ ఉంటాం. పార్టీ కమిటీల్లో మహిళకు ప్రాధాన్యమివ్వాలి. పార్లమెంటులో మహిళలకు 33 శాతం అవకాశం కల్పిస్తూ చట్టం చేశారు. మన పార్టీలోనూ మహిళా నాయకత్వం పెరగాలి. పదవుల్లో వారికి కొంత భాగం ఇచ్చేలా చర్యలు తీసుకోవాల"న్నారు.

**రెండు తీర్మానాలకు ఆమోదం**

వైసీపీ హయాంలో రసాయనాలతో సింథటిక్ నెయ్యి తయారు చేసి, దాన్నే తిరుమల లడ్డూ ప్రసాదానికి సరఫరా చేసిన మహాపచారం చేసిన విషయంపై శాసన సభలో చర్చించాలని, సిట్ నివేదికలోని వాస్తవాలను తెలియచెప్పే కార్యక్రమాన్ని జనసేన పక్షాన చేపట్టాలని తీర్మానం ప్రవేశపెట్టారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం 2026-27 బడ్జెట్ రూపుదిద్దుకొందనీ, మన దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతమయ్యే విధంగా ఈ బడ్జెట్ ఉందని, భారత భవిష్యత్ శక్తిని ఆవిష్కరించే విధంగా బడ్జెట్ ను ప్రవేశపెట్టిన కేంద్ర ఆర్థిక శాఖామాత్యులు నిర్మలా సీతారామన్‌కి, దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా పయనింపచేస్తూ, శక్తిమంతంగా తీర్చిదిద్దుతున్న గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి అభినందనలు తెలియచేస్తూ తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ రెండు తీర్మానాలను సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

### బడ్జెట్‌పై వైకాపా నేతలకు

## కనీస అవగాహన లేదు

రూ. 3,300 కోట్లకుపైగా నిధులను కేంద్రం కేటాయించింది. అమరావతిలో మౌలిక వసతుల కోసం రూ.400 కోట్లు ఇవ్వనుంది. 15వ ఆర్థిక సంఘం రికమెండేషన్‌ను కొనసాగిస్తూ రూ. 63 వేల కోట్ల ప్రయోజనాలు రానున్నాయి. 16వ ఆర్థిక సంఘం గ్రాంట్ ప్రకారం రూ.1.04 లక్షల కోట్ల రికమెండేషన్‌ను స్వీకరిస్తున్నట్లు బడ్జెట్‌లో ఉంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని స్థానిక సంస్థల్లో రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయల కోసం నిధులు వస్తాయి" అని పురందేశ్వరి తెలిపారు.

**వారికేం తెలుసు?: సీఎం రమేశ్**

"బడ్జెట్ గురించి వైకాపా నేతలకు ఏం తెలియదు. అధికారంలో ఉన్నప్పుడు దాచుకోవడం, దోచుకోవడమే వారికి తెలుసు. కూటమి ప్రభుత్వం ఎలా ముందుకెళ్తుందో ప్రజలకు తెలుసు. ఈ బడ్జెట్ ద్వారా రాష్ట్రానికి చాలా ప్రయోజనాలు రానున్నాయి. టెక్నాలజీ, గ్రీన్ అమ్మోనియా ప్రాజెక్టుల ప్రయోజనాల్లో ఎక్కువగా ఏపీకే కలగనున్నాయి." అని సీఎం రమేశ్ తెలిపారు.

**వాస్తవాలు పరిశీలించాలి: కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ**

"బడ్జెట్‌లో గ్రామీణాభివృద్ధికి అధిక ప్రాధాన్యత దక్కింది. ఏప్రిల్ 1 నుంచి వీబీజీ రామ్‌జీ పథకం అమల్లోకి రానుంది. దీనికి భారీగా నిధులు కేటాయించారు. వాస్తవాలను పట్టించుకోకుండా వక్రీకరించడం సరికాదు" అని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ అన్నారు.

### తన 'కృత్రిమ కాళ్ల'ను టేబుల్‌పై పెట్టి..

## ప్రతిపక్షాలను నిలదీసిన భాజపా ఎంపీ

కాళ్లను ప్రదర్శించడాన్ని సీపీఎం ఎంపీ జాన్ బ్రిటాస్ తప్పుపట్టారు. ఇది నిబంధనల ఉల్లంఘనేనని 'పాయింట్ ఆఫ్ ఆర్డర్' లేవనెత్తారు. ఈ క్రమంలోనే బ్రిటాస్‌కు సదానందన్ బదులిస్తూ.. "ప్రజాస్వామ్యం అంటే ఏంటో దేశానికి, ప్రజలకు చూపించాలనుకుంటున్నాను. మీరు ఎప్పుడూ ప్రజాస్వామ్యం, సహనం, మానవత్వం గురించి మాట్లాడుతుంటారు. కానీ, మీ నిబద్ధత రాజకీయ హింసపై ఆధారపడి ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు" అని వ్యాఖ్యానించారు. అనంతరం ఆ కృత్రిమ కాళ్లను టేబుల్‌పై నుంచి తొలగించారు.

## నేరాలు చేస్తాం.. ప్రశ్నించవద్దంటే ఎలా?

గొప్ప నాయకుడు రావి నారాయణరెడ్డి. ప్రజల నుంచి తిరస్కారం పొందినా.. నేటి నేతలకు పదవీ వ్యామోహం పోవడం లేదు. తెలంగాణలో పదవులన్నీ కేసీఆర్ కుటుంబం అనుభవించింది. వందల ఎకరాల ఫామ్‌హౌస్‌లు, వేల కోట్ల వ్యాపారాలు మీకెలా వచ్చాయి..? బీఆర్ఎస్ నేతలు చేయాల్సిన తప్పులన్నీ చేశారు. నేరాలు చేస్తాం.. పశ్నించవద్దని మీరెలా అంటారు? అక్రమ మార్గాలు ఎంచుకున్నప్పుడు ప్రజాస్వామ్యబద్ధంగా విచారణ తప్పదు" అని సీఎం స్పష్టం చేశారు. రావి నారాయణ రెడ్డి నేషనల్ అవార్డు పొందడం ఎంతో గొప్పదిగా భావిస్తానని అవార్డు గ్రహీత జస్టిస్ సుదర్శన్ రెడ్డి అన్నారు. రావి నారాయణ రెడ్డి నిత్య చైతన్య స్ఫూర్తి అని కొనియాడారు. సొంత ఆస్తులను ప్రజలకు పంచిన మహానుభావుడని ప్రశంసించారు.

### లోక్‌సభలో

## రాహుల్ vs కేంద్రం..

రాహుల్ గాంధీ మాట్లాడుతున్నారని అమిత్ షా మండిపడ్డారు. స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ..వార్తాపత్రికల క్లిప్పింగులు, ప్రచురణ కాని పుస్తకాలకు సంబంధించిన విషయాలను లోక్‌సభలో ప్రస్తావించకూడదని రూల్ బుక్ నియమాలను చదివి వినిపించారు. రాష్ట్రపతి ప్రసంగంపై, ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై మాట్లాడాలని రాహుల్‌కు సూచించారు. మరోవైపు రాహుల్ మాట్లాడుతుండగా మైక్ కట్ చేశారంటూ కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దీంతో సభాకార్యకలాపాలకు అంతరాయం కలగడంతో లోక్‌సభను మంగళవారానికి వాయిదా వేస్తున్నట్లు స్పీకర్ ప్రకటించారు.

### భారత్‌కు గుడ్ న్యూస్ చెప్పిన

## డొనాల్డ్ ట్రంప్

చమురు కొనుగోలు చేయడానికి మోదీ అంగీకరించారు. ఈ నేపథ్యంలో తక్షణమే అమల్లోకి వచ్చేలా అమెరికా-భారత్ మధ్య వాణిజ్య ఒప్పందాన్ని మేం అంగీకరించాం. దీని ప్రకారం అమెరికా విధించే ప్రతీకార సుంకాన్ని 25 శాతం నుంచి 18 శాతానికి తగ్గిస్తాం. అంతేకాకుండా అమెరికాపై విధిస్తున్న సుంకాలను పూర్తిగా తొలగించేందుకు భారత్ ముందుకొస్తుంది. సుమారు 500 బిలియన్ డాలర్ల కంటే ఎక్కువ విలువైన ఇంధన, సాంకేతిక, వ్యవసాయ, బొగ్గు, ఇతర ఉత్పత్తులను కొనుగోలు చేస్తామని మోదీ హామీ ఇచ్చారు. భారత్‌తో సంబంధాలు భవిష్యత్‌లో మరింత బలోపేతం కానున్నాయి." అని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పోస్టు చేశారు. అయితే, రష్యా నుంచి చమురు కొనుగోలు నిలిపివేతపై భారత్ ఇప్పటి వరకు ఎలాంటి ప్రకటన చేయలేదు.

### అంబటి కుటుంబ సభ్యులు

## నిలదీయాల్సింది జగన్‌నే

నోరెత్తలేదని విమర్శించారు. మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో నిమ్మల మీడియాతో మాట్లాడారు. "ముద్రగడ పద్మనాభ రెడ్డి అని పేరు పెట్టుకున్న వ్యక్తికి ఇవాళ కాపుల గురించి లేఖ రాసే అర్హత ఎక్కడుంది..? చంద్రబాబు తల్లిదండ్రులను ఉద్దేశించి నోరు పారేసుకుంటున్న అంబటికి అతని కుటుంబసభ్యులు ఆరోజే తప్పని ఎందుకు చెప్పలేకపోయారు? కులాలను రెచ్చగొట్టి చిచ్చుపెట్టేందుకే వైకాపా కులం కార్డులు తీస్తోంది. కాపుల సంక్షేమం, భవిష్యత్తు తెలుగుదేశం పార్టీతోనే ముడిపడి ఉన్నాయని చరిత్ర చెప్తోంది" అని నిమ్మల అన్నారు.

## ప్రజాప్రతినిధుల వివరాలు సేకరించండి..

డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్మన్, వైస్ ఛైర్మన్ల పరోక్ష ఎన్నికపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. కార్పొరేటర్లు, వార్డు కౌన్సిలర్లతో పాటు ఎక్స్ అఫిషియో సభ్యులకు ఓటు హక్కు ఉంటుందని కాబట్టి.. ఆ జాబితా సిద్ధం చేయాలన్నారు. "ఎక్స్‌అఫిషియో సభ్యులుగా ఇప్పటికే నమోదైన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల వివరాలు పంపించండి. ఈ నెల 11 నుంచి 14 వరకు కొత్తగా నమోదు చేసుకోవాల్సిన ప్రజాప్రతినిధుల వివరాలు సేకరించాలి. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీలకు ఏదైనా ఒక మున్సిపాలిటీ/కార్పొరేషన్‌లో ఓటు వేసేందుకు అవకాశం ఉంటుంది. ఈ నెల 14న పరోక్ష ఎన్నిక కోసం నోటిఫికేషన్ ఇస్తాం. 16న కార్పొరేటర్లు, కౌన్సిలర్ల ప్రమాణస్వీకారం తర్వాత ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్, మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నిక ఉంటుంది. సమావేశానికి కనీసం సగం మంది సభ్యులుంటే కోరంగా పరిగణించాలి. లేకపోతే మరుసటి రోజున నిర్వహించాలి. చేతులెత్తే విధానంలో ఓటింగ్ ఉంటుంది" అని అధికారులకు ఎస్ఈసీ దిశానిర్దేశం చేశారు.

### ఈ ఏడాది 2500

## ఎలక్ట్రికల్ బస్సుల కొనుగోలు

### ఆర్టీసీ ఎండీ కృష్ణబాబు

**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు సీఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని ఆ సంస్థ ఎండీ కృష్ణబాబు అన్నారు. ఏపీఎస్ ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆర్టీసీలో సమస్యల పరిష్కారం, అభివృద్ధి ప్రణాళికలపై చర్చించారు. "ఆర్టీసీలో ప్రయాణికులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటాం. సంస్థ పట్ల ప్రజల్లో మెరుగైన సంతృప్తి స్థాయి తీసుకువచ్చేందుకు కృషి చేస్తాం. ఈ ఏడాది మొత్తం 2,500 ఎలక్ట్రికల్/సీఎన్‌జీ బస్సులు కొనుగోలు చేస్తాం. ఈ ఏడాది చివరి నాటికి కేంద్రం ఇచ్చే 1,050 ఎలక్ట్రిక్ బస్సులను రోడ్డెక్కించేలా చర్యలు తీసుకుంటాం. కాలం చెల్లిన బస్సులను ఎప్పటికప్పుడు రీప్లేస్ చేస్తాం. సంస్థలో అవసరమైన మేర డ్రైవర్ల నియామకానికి చర్యలు చేపడతాం. ఈహెచ్‌ఎస్‌ను మరింత మెరుగుపరిచి ఆర్టీసీ ఉద్యోగులకు మెరుగైన వైద్యం అందిస్తాం. ఉద్యోగుల పదోన్నతుల సమస్యను పరిష్కరిస్తాం" అని కృష్ణబాబు తెలిపారు.

# ఎడిటర్ వాయిస్

## ఫార్వార్డ్ లుకింగ్ బడ్జెట్ : చంద్రబాబు

కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2026-27 వార్షిక బడ్జట్‌పై ఏపీ సీఎం చంద్రబాబు రియాక్ట్ అయ్యారు. ఈ బడ్జెట్‌ను ఆయన -ఫార్వార్డ్ లుకింగ్ బడ్జెట్-గా అభివర్ణించారు. ఈ కేంద్ర బడ్జెట్టును స్వాగతిస్తున్నానని పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ను అభినందిస్తున్నానని తెలిపారు. గత రెండు రోజులుగా తన సొంత నియోజకవర్గం కుప్పంలో పర్యటిస్తున్న చంద్రబాబు.. తాజాగా బడ్జెట్ ప్రసంగాన్ని వీక్షించారు. అనంతరం.. ఆయన ఓ ప్రకటన చేశారు. విజన్-2047 సాకారానికి ప్రస్తుత కేంద్ర బడ్జెట్ మరింత ఊతం ఇస్తుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించిన అంశాల్లో మరింతగా దూకుడుగా వెళ్లేందుకు ఈ బడ్జెట్టు సహకరించేలా ఉందని సీఎం పేర్కొన్నారు. ముఖ్యంగా రాష్ట్రం అమలు చేస్తున్న -ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్- విధానానికి ఈ బడ్జెట్ మరింత సహకరించేలా ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే చిన్న, సూక్ష్మ, మధ్యతరహా పరిశ్రమల(ఎంఎస్‌ఎంఈ) అభివృద్ధిపై ఎక్కుడా దృష్టి పెట్టిందని.. తాజా బడ్జెట్‌లో ఈ రంగానికి నిధులు కేటాయించడం ద్వారా మేలు జరగుతుందని పేర్కొన్నారు. వీటిని మరింత బలోపేతం చేసుకునే అవకాశం ఉందన్నారు. మహిళలు, రైతులు, యువత సాధికారిత సాధించేలా ప్రస్తుత బడ్జెట్ ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. -2047 వికసిత్ భారత్ డెవలప్‌డ్ ఎకానమీగా మారేందుకు ఇది ఉపయోగపడుతుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చాలా బ్యాలెన్స్‌డ్‌గా బడ్జెట్ ప్రవేశపెట్టారు. అని చంద్రబాబు కొనియాడారు. దిశ అండ్ గతి ఉపకరిచేలా బడ్జెట్ ఉంది అని పేర్కొన్నారు. ఏఐ సహా వివిధ టెక్నాలజీలు, నెక్స్ట్ లెవల్ ఆఫ్ రిఫార్మ్స్ కు వెళ్తాయని తెలిపారు. పునరుత్పాదక ఇంధన వనరులు, -వన్ గ్రిడ్ - వన్ నేషన్- దిశగా బడ్జెట్ ఉందన్నారు. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలకు అనుగుణంగా బడ్జెట్ రూపొందించారని.. ఇది మెరుగైన జీవన ప్రమాణాలు, ఈజ్ ఆఫ్ లివింగ్ కోసం దోహదం చేస్తుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. హైదరాబాద్-బెంగుళూరు, హైదరాబాద్-చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ ద్వారా రాష్ట్రానికి ఉపయోగ పడుతుందని తెలిపారు. తిరుపతి, అమరావతి వంటి ప్రాంతాలు ఈ హైస్పీడ్ కారిడార్లలో కవర్ అవుతాయని పేర్కొన్నారు. అదేవిధంగా బెంగుళూరు- చెన్నై హైస్పీడ్ రైల్ కారిడార్ వల్ల పలమనేరు, చిత్తూరు, తదితర ప్రాంతాలు కవర్ అవుతాయని.. ఇక్కడి వారికి మెరుగైన రవాణా వ్యవస్థ అందుబాటులోకి వస్తుందని వివరించారు. ఈ మూడు హైస్పీడ్ రైల్ కారిడార్లు ఏపీలోని వివిధ ప్రాంతాలను కవర్ చేస్తాయని తెలిపారు. హైదరాబాద్, అమరావతి, బెంగుళూ రు, చెన్నై లాంటి నగరాలు అన్ని అనుసంధానం అవుతాయని సీఎం చంద్రబాబు వివరించారు. ఇక, డెడికేటెడ్ రేర్ ఎర్త్ కారిడార్ లో ఏపీ ఉండడం శుభసూచకమని పేర్కొన్నారు. అత్యంత విలువైన భార ఖనిజాలు వెలికి తీసి క్రిటికల్ ఎలక్ట్రానిక్స్ తయారీకి ఉపకరించే అవకాశం ఉందన్నారు. ఐఎస్‌ఎం 2.0 ద్వారా సెమీ కండక్టర్ రంగానికి రూ.40 వేల కోట్లు కేటాయించారని.. తద్వారా ఈ పరిశ్రమ అభివృద్ధి చెందుతుందన్నారు. టెక్స్ టైల్ సెక్టార్ కు కూడా ఊతమిచ్చారని, ఏపీకి ఈ అంశం చాలా ఉపకరిస్తుందని చంద్రబాబు తెలిపారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైం వాయిస్

## రోడ్ కం రైల్వే బ్రిడ్జిపై ద్విచక్ర వాహనాలు ఢీ

అక్కడికక్కడే మృతిచెందిన ముగ్గురు యువకులు – ఒకరి పరిస్థితి విషమం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాజమహేంద్రవరం రోడ్ కం రైల్వే బ్రిడ్జిపై ఘోర రోడ్డు ప్రమాదం పై సోమవారం సాయంత్రం జరిగింది.కొంత సమాచారం మేరకు ప్రజలు తెలిపిన దాని ప్రకారం రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా అతివేగంగా వచ్చిన స్కూటీని పల్సర్ బైక్ ఢీ కొట్టడంతో అక్కడికక్కడే ముగ్గురు యువకులు మృతి చెందారు. మృతి చెందిన వారు కొవ్వూరు బ్రిడ్జిపేటకు చెందిన యువకులుగా గుర్తింపు ఈ ప్రమాదం సంబందింత పోలీస్ కేసు నమోదు చేయడం మృతదేహాలను రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించనున్నారు. మృతుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఈ సంఘటన జరిగిన తరవాత రోడ్ కం రైల్వే బ్రిడ్జి పై వాహనాలు ఆగిపోవడం తో ట్రాఫిక్ నిలిచిపోయింది, హుటాహుటిన పోలీస్ సిబ్బంది చేరుకోవడంతో ట్రాఫిక్ ను అదుపులోకి తెగలిగారు.

## స్నేహితుడితో వివాహేతర సంబంధం..

భార్యను హత్య చేసిన భర్త అరెస్టు

**నెల్లూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** చిన్ననాటి స్నేహితుడితో వివాహేతర సంబంధం పెట్టుకుందనే కారణంతో భార్యను భర్త హత్య చేశాడు. నెల్లూరు నగరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. మూడ్రోజుల క్రితం వివాహిత హత్య కేసులో భర్తను బాలాజీనగర్ పోలీసులు అరెస్టు చేశారు. హత్యకు దారి తీసిన పరిస్థితులను ఇన్‌స్పెక్టర్ సాంబశివరావు వెల్లడించారు. నెల్లూరు గ్రామీణ మండలం చిన్నచెరుకూరుకు చెందిన శ్రీనందిని (24)కి నెల్లూరు కోటమిట్టకు చెందిన శ్రీహరితో అయిదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి నాలుగేళ్ల కుమార్తె ఉంది. అయితే.. శ్రీనందిని ఆమె చిన్ననాటి స్నేహితుడు సుభాష్‌తో వివాహేతర సంబంధం పెట్టుకోవడంతో.. ప్రవర్తన మార్చుకోవాలని భర్త చెప్పాడు. దీంతో గొడవలు జరిగి ఆమె నెల్లూరుపాలెంలో తన తల్లి వద్దకు వెళ్లిపోయింది. ఇదే క్రమంలో మూడు నెలల క్రితం శ్రీనందిని, సుభాష్‌తో కలిసి మైపాడు బీచ్‌లో ఉండగా శ్రీహరి పట్టుకున్నాడు. అనంతరం వీరి మధ్య గొడవ జరిగి వ్యవహారం చిన్నబజారు పోలీసు స్టేషన్‌కు చేరింది. నాడు పోలీసులు వారిని మందలించి వదిలేశారు. అనంతరం ఆమెకు బెంగళూరులో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం వచ్చింది. అప్పటి నుంచి శ్రీహరి ఆమెతో ఫోనులో మాట్లాడసాగాడు. శుక్రవారం రాత్రి నెల్లూరు వస్తున్నానని శ్రీనందిని భర్తకు ఫోన్ చేయగా బస్సు వద్దకు వస్తానని చెప్పాడు. నెల్లూరుపాలేనికి వెళ్లేందుకు బస్సు ఎక్కిస్తానని చెప్పి తన స్కూటీపై ఎక్కించుకుని చిన్నపిల్లల పార్కు ఎదురుగా ఖాళీ స్థలానికి తీసుకెళ్లాడు. అక్కడ ఆమెను కత్తితో గొంతు కోసి చంపినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన బాలాజీనగర్ పోలీసులు నిందితుడు శ్రీహరిని సోమవారం అరెస్టు చేశారు.

## చెత్తకుప్పలో మృతదేహం.. ముక్కలు చేసి సంచిలో పెట్టి..



**కామారెడ్డి, విశ్వం వాయిస్ న్యూస్ :** కామారెడ్డిలో దారుణం చోటుచేసుకుంది. గుర్తుతెలియని వ్యక్తిని దుండగులు అతి కిరాతకంగా హతమార్చారు. పట్టణంలోని ఓ ప్రార్థనా మందిరం సమీపంలో ఉన్న చెత్తకుప్పలో మృతదేహం లభ్యమైంది. మృతదేహాన్ని ముక్కలు చేసి సంచిలో పెట్టి అక్కడ పడేశారు. కాళ్లు, మొండెం అందులో ఉన్నాయి. కనిపించని తల, చేతుల కోసం పోలీసులు గాలింపు చేపట్టారు. దుండగులు ఎక్కడో హత్య చేసి మృతదేహం సగభాగాన్ని ఇక్కడ పడేసినట్లు అనుమానిస్తున్నారు.

## రాజాంలో భారీ చోరీ..

రెండిళ్లలో కేజీన్నర బంగారం ఎత్తుకెళ్లి..



**రాజాం, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయనగరం జిల్లా రాజాం పట్టణంలో దొంగలు రెచ్చిపోయారు. రెండిళ్లలో దాదాపు కేజీన్నర బంగారం దోచుకెళ్లారు. స్థానిక జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణంలోని డాక్టర్స్ అపార్ట్‌మెంట్‌లో ఆదివారం అర్ధరాత్రి చోరీ ఘటన చోటుచేసుకుంది. చిన్న పిల్లల వైద్యుడిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ నగేశ్ ఇంట్లో దుండగులు 1,250 గ్రాముల బంగారం, కిలో వెండి దోచుకెళ్లారు. వైద్యుడి కుటుంబం విశాఖలో ఉంటోంది. శనివారం విధులు ముగించుకుని నగేశ్ కూడా విశాఖ వెళ్లారు. సోమవారం ఉదయం తిరిగి ఇంటికి వచ్చేసరికి ప్రధాన ద్వారం తాళం తొలగించి ఉంది. బీరువాలోని వెండి, బంగారం చోరీకి గురైనట్లు గుర్తించి ఆయన పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు క్లూస్ టీమ్‌తో ఘటనాస్థలికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. దీనికి సమీపంలోని మరో నివాస సముదాయంలోనూ చోరీ ఘటన చోటుచేసుకుంది. జీఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న కృష్ణారెడ్డి ఇంట్లో 20 తులాల బంగారు నగలను దుండగులు దోచుకెళ్లారు. ఈ రెండు ఘటనలు జిల్లాలో కలకలం రేపాయి.

## ఎన్నికల్లో పోటీ కోసం కన్న కూతుర్ని హత్య చేసిన తండ్రి

**ఎడపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలోని నిజాం సాగర్ కెనాల్‌లో ఇటీవల జరిగిన బాలిక హత్య కేసులో విస్తుపోయే నిజాలు బయటబడ్డాయి. మృతురాలిని మహారాష్ట్రలోని ముఖేడ్ తాలూకా కేరూర్‌కు చెందిన ప్రాచి(6)గా గుర్తించారు. నిజామాబాద్ సీపీ సాయి చైతన్య వెల్లడించిన వివరాల ప్రకారం.. మహారాష్ట్రలో త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కేరూర్ గ్రామ సర్పంచిగా పోటీ చేయాలని ప్రాచి తండ్రి పాండురంగ ప్రయత్నాలు చేస్తున్నాడు. ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హుడని భావించాడు. ప్రస్తుత సర్పంచి గణేశ్‌తో కలిసి తన పిల్లల్లో ఒకరిని హత్య చేసేందుకు కుట్ర పన్నాడు. పెద్ద కూతురు ప్రాచిని ఎడపల్లికి తీసుకొచ్చి కెనాల్‌లో తోసేశాడు. నీటి ప్రవాహంలో కొట్టుకుపోయి బాలిక మృతి చెందింది. ఈ ఘటనలో పాండురంగతో పాటు కేరూర్ సర్పంచి గణేశ్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు నిజామాబాద్ సీపీ తెలిపారు. కేసును చేధించిన పోలీసులను అభినందించారు.

## సూది మందు వేసిన కాసేపటికే చిన్నారి మృతి

వైద్యుడి నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబసభ్యుల ఆందోళన

**కామారెడ్డి, విశ్వం వాయిస్ న్యూస్ :** కుక్కకాటుకు మూడో డోసు సూది మందు వేసిన తర్వాత చిన్నారి అపస్మారక స్థితిలోకి వెళ్లి రెండు గంటల్లోనే ప్రాణాలు విడిచింది. కామారెడ్డిలో ఆదివారం జరిగిన ఈ ఘటన వివరాలను పట్టణ సీఐ నరహరి తెలిపారు. కామారెడ్డి మండలం కొటాల్‌పల్లికి చెందిన రమేష్–అర్చన దంపతులు బతుకుదెరువు కోసం తమ ఇద్దరు పిల్లలతో కామారెడ్డి పట్టణంలోని అయ్యప్పనగర్ కాలనీలో నివాసముంటున్నారు. వీరి కుమార్తె క్రితార్స (రెండున్నరేళ్లు) గత నెల 25న బయట ఆడుకుంటుండగా కుక్క కరిచింది. వెంటనే కామారెడ్డిలోని బోధనాసుపత్రికి తీసుకెళ్లగా వ్యాక్సిన్ ఇచ్చారు. మూడో డోస్ కోసం ఆదివారం మధ్యాహ్నం చిన్నారిని తీసుకెళ్లగా డ్యూటీ డాక్టర్ వ్యాక్సిన్ వేశారు. ఇంటికి వెళ్లాక బాలిక అస్వస్థతకు గురికావడంతో దగ్గరలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకెళ్లారు. పల్స్ పడిపోయిందని అక్కడి సిబ్బంది చెప్పడంతో నేరుగా బోధనాసుపత్రికి తీసుకొచ్చారు. అప్పటికే క్రితార్స మరణించిందని వైద్యులు చెప్పారు. దీంతో కోపోద్రిక్తులైన కుటుంబసభ్యులు, బంధువులు ఆసుపత్రికి పెద్దసంఖ్యలో చేరుకొని ఆందోళన చేశారు. వైద్యుడి నిర్లక్ష్యంతోనే చిన్నారి మరణించిందంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. పాప తండ్రి ఫిర్యాదు మేరకు విధుల్లో ఉన్న వైద్యుడిపై కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ వివరించారు. వ్యాక్సిన్‌లతో మరణాలు సంభవించవని... పాప ఎలా చనిపోయిందో శవ పంచనామా, ఇతర దర్యాప్తు తర్వాతే నిర్ధారించగలమని బోధనాసుపత్రి పర్యవేక్షకుడు వెంకటేశ్వర్లు తెలిపారు.

# హెల్త్ వాయిస్

## వందేళ్ళ జీవితానికి చక్కటి ఆరోగ్య సూత్రాలు!



ఒకప్పుడు ప్రజల జీవనశైలి ఏ విధంగా ఉండేదో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఒళ్ళువంచి పని చేయడమే కాకుండా ఆరోగ్యకరమైన ఆహారాన్ని స్వయంగా పండించుకొని మరీ తినేవారు. కానీ కాలం మారుతున్న కొద్దీ పెరుగుతున్న టెక్నాలజీ పరంగా ఈ మధ్యకాలంలో అన్ని యంత్రాల పైనే ఆధారపడ్డారు. ఒకరకంగా చెప్పాలి అంటే ఈ మధ్యకాలంలో పని చేసేవారు చాలా తక్కువే అని చెప్పాలి.. ఏ చిన్న పని చేయాలి అన్నా సరే యంత్రాలపైన ఆధారపడుతున్నారు. అటు ఆహారం విషయంలో కూడా మందులతో పండించిన ఆహారాలు తినడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది. దీనికి తోడు అధిక ఒత్తిడి, శారీరక శ్రమ లేకపోవడంతో మరెన్నో కారణాలవల్ల గుండెపోటు, మధుమేహం తోపాటు ఇతర అనారోగ్య సమస్యలు కూడా చుట్టూ ముడుతున్నాయి. అలా వందేళ్లు జీవించాల్సిన వ్యక్తులు 50 ఏళ్లు కూడా ఆరోగ్యంగా జీవించలేకపోతూ ఉండడం ఆశ్చర్యకరమనే చెప్పాలి. నిజానికి ఒకప్పుడు మన ఇండియాలోనే వందేళ్లకు పైగా జీవించిన వ్యక్తులు ఉన్నారు. కానీ ఇప్పుడు చూస్తే మాత్రం సగటు వ్యక్తి జీవితకాలం 50 కూడా ఉండడం లేదు అనేది వాస్తవం. అయితే ఆరోగ్యకరమైన జీవితాన్ని కొనసాగిస్తూ వందేళ్ల జీవితం పొందాలి అంటే కచ్చితంగా కొన్ని ఆరోగ్య సూత్రాలు పాటించాలని చెబుతున్నారు జపాన్ ప్రజలు. ఇక్కడ మరో ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే.. ప్రపంచవ్యాప్తంగా వందేళ్లకు పైగా జీవిస్తున్న వారు ఎక్కడ ఉన్నారని ఆరా తీయగా.. జపాన్లోని ఒకినావా ప్రదేశం మొదటి స్థానంలో నిలిచింది. ఆ తర్వాత ఇటలీలోని సార్డీనియా, గ్రీస్‌లోని ఇకారియా, కోస్తారికాలోని నికోయా ప్రాంతాలు ఉన్నాయి.. వీటన్నింటినీ కూడా బ్లూ జోన్స్‌గా పిలుస్తున్నారు. అంటే దీర్ఘకాలిక జబ్బులు ఏమీ లేకుండా వందేళ్లపాటు జీవిస్తున్న వారు ఉండే ప్రాంతాలని బ్లూ జోన్స్ అని పిలుస్తారు. ఇక్కడ ఉండేవారి దృష్టి ఆరోగ్యంపై కాకుండా జీవన నాణ్యత పై ఉంటుంది. వీరెవరు కూడా క్యాలరీలు లెక్కించుకొని తినరు. పదేపదే ఆహారపు అలవాట్లు, పద్ధతులను కూడా మార్చుకోరు. ఈరోజు ఏం తిందాం అని ఆలోచించకుండా ఆయా సమయాలలో స్థానికంగా దొరికే పదార్థాలను తీసుకుంటూ కడుపు నిండేలోపు తిండి ఆపేస్తారు. నూరేళ్లపాటు జీవించడానికి ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు జీవనశైలిపై దృష్టి పెడతారు. కాబట్టి ఈ ఆరోగ్యం వారి సొంతం అయ్యింది పని నిపుణులు సైతం తెలియజేస్తున్నారు. మనిషి ఆరోగ్యంగా జీవించాలి అంటే మానసిక ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఆహ్లాదకరమైన జీవితాన్ని గడపడానికి ప్రయత్నం చేయాలి. ఆహారంపై దృష్టి పెట్టకుండా జీవన శైలిపై దృష్టి పెడితే ఇది సాధ్యమవుతుందని నిపుణులు చెబుతున్నారు.

## స్కూలు పిల్లల లంచ్ బాక్స్‌లో ఏమిటీ దారుణం...

అవును... తాజాగా వైరల్ అవుతున్న ఓ వీడియోలో స్కూలు పిల్లల లంచ్ బాక్సులో... ఇనిస్టంట్ నూడుల్స్ వంటి వంటకాలతో పాటు బంగాళాదుంప చిప్స్, చీజ్ బాల్స్ వంటి ప్యాక్ చేసిన స్నాక్స్ ను కలిగి ఉన్నారు. ఇటీవల కాలంలో పిల్లల్లో ఫిట్ నెస్ పోవడానికి, మానసిక ఎదుగుదలలో పెను మార్పులు సంభవించడానికి, వయసు పెరిగే కొద్దీ వారి శారీరక ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడానికి, చిన్న వయసులోనే బీపీ, షుగర్ వంటి వ్యాధుల బారిన పడటానికి, ఊబకాయానికి గురవ్వడానికి.. శారీరక శ్రమ లేకపోవడం ఎంత కారణమో.. అంతకంటే ఎక్కువగా ఆహారపు అలవాట్లు అంతకంటే ఎక్కువ కారణం అనే చర్చ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ సమయంలో ఓ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. అవును... తాజాగా వైరల్ అవుతున్న ఓ వీడియోలో స్కూలు పిల్లల లంచ్ బాక్సులో... ఇనిస్టంట్ నూడుల్స్ వంటి వంటకాలతో పాటు బంగాళాదుంప చిప్స్, చీజ్ బాల్స్ వంటి ప్యాక్ చేసిన స్నాక్స్ ను కలిగి ఉన్నారు. వారిలో ఇద్దరు విద్యార్థులు మాత్రమే బ్రెడ్ – ఆమ్లెట్, రోటీ – సబ్జీని కలిగి ఉన్నారు. ఈ నేపథ్యంలో దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. ఈ తరహా ఆహారాన్ని లంచ్ బాక్స్ లో పెట్టిపంపడం వెనుక పిల్లల ఒత్తిడా, తల్లితండ్రుల సమయాభావమా అనే చర్చ మొదలైంది! సాధారణంగా... ఇనిస్టంట్ నూడుల్స్, ప్యాక్ చేసిన స్నాక్స్, ఫ్లేవర్డ్ బ్రెడ్లు, రెడీ–టు–ఈట్ ఫుడ్స్ వంటి వాటిని పిల్లలు విస్తృతంగా ఇష్టపడతారనే అనుకోవచ్చు. పైగా.. ఉదయం పూట బాక్స్ లు సిద్ధం చేయడానికి ఇది త్వరిత పరిష్కారం కూడా కావొచ్చు.. అందుకే చాలా లంచ్ బాక్స్ లలో ఇవి శాశ్వత స్థానాన్ని సంపాదించుకుంటుంటాయని చెబుతారు. ఇలాంటి ఆహారం పిల్లల సరదా కోసమో, ఆనందం కోసమో అప్పుడప్పుడూ పెట్టొచ్చు కానీ.. డైలీ ఈ తరహా ఆహారం మంచిది కాదని అంటున్నారు! జంక్ ఫుడ్ పై క్రమం తప్పకుండా ఆధారపడటం పిల్లల ఆరోగ్యాన్ని అనేక విధాలుగా ప్రభావితం చేస్తుందని..



ఇనిస్టంట్ నూడుల్స్, ప్యాక్ చేసిన స్నాక్స్ లో సోడియం, అనారోగ్యకరమైన కొవ్వులు ఎక్కువగా ఉంటాయని.. ఇదే సమయంలో.. ఫైబర్, ప్రోటీన్, అవసరమైన సూక్ష్మపోషకాలు తక్కువగా ఉంటాయని చెబుతున్నారు. ఈ అసమతుల్యత తరచుగా ఆకలి, సరిపడా ఎనర్జీ లేకపోవడంతో పాటు పేలవమైన ఏకాగ్రతకు దోహదం చేస్తుందని చెబుతున్నారు. వీటి స్థానంలో కాస్త పక్కాగా ప్లాన్ చేసుకుని... చూడటానికి పిల్లలు ఇష్టపడే ఫుడ్ లుక్ లోనే ఉంటూ, మరింత కలర్ ఫుల్ గా ఉండే ఆహార పదార్థాలను ప్లాన్ చేసుకోవాలని పలువురు సూచిస్తున్నారు. ఇందులో భాగంగా... వెజిటబుల్ పరాఠాలు, పనీర్ లేదా వెజ్ రోల్స్, చనా చాట్, చట్నీతో ఇండ్లీ లేదా ఉతప్పం, ఉడికించిన గుడ్లు లేదా ఆంలెట్, ఫ్రూట్ చాట్ వంటి వాటిని ఎంపిక చేసుకోవచ్చని సూచిస్తున్నారు. ఇది పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలకు చాలా ముఖ్యమని అంటున్నారు!

విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ
మంగళవారం, 03 ఫిబ్రవరి 2026


# నిత్యం పార్టీలు మారే వలసవాది ఎమ్మెల్సీ తోట

## కాపుల కోసం మాట్లాడే అర్హత ఎక్కడిది ? - పత్రికా సమావేశంలో టిడిపి కాపు నాయకులు




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** నిత్యం అధికార కాంక్ష తో విలువలు అనే పదానికి చోటు లేకుండా ఇష్టానుసారంగా పార్టీలు మారి పబ్బం గడుపుకునే ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు కాపు జాతి నీ ఉద్దేశించి మాట్లాడే అర్హత లేదని మండపేట పట్టణ టీడీపీ కాపు నాయకులు ఉంగరాల రాంబాబు, మత్స నాగబాబు, వాదా ప్రసాదరావు, జొన్నపల్లి సూర్యారావు, సిరంగి ఈశ్వరరావు, గుండు తాతరాజు, శెట్టి రవి, పుత్సకాయల సత్యనారాయణ, బొడ్డపాటి మంగరాజు, గనిశెట్టి బాబి, గాలిదేవర వసంతరాయుడు లు పేర్కొన్నారు. మండపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కాపు జాతి కోసం ఏనాడు ఆలోచన చేయని తోట త్రిమూర్తులు ఇప్పుడు మాత్రం అంబటి వ్యవహారాన్ని రాజకీయంగా వాడుకోవాలని చూడటం సిగ్గు చేటన్నారు. కోట్లాది మంది అభిమాన నాయకుడైన చంద్రబాబుపై చెప్పేందుకు వీలు కానీ విధంగా దుర్భాషలాడితే ఆయన అభిమానుల మనోభావాలు దెబ్బతినవా అని ప్రశ్నించారు. రంగా ను హత్య చేసిన టీడీపీ అని మాట్లాడే ముందు రంగా హత్య అనంతరం అదే తెలుగుదేశం పార్టీ లో తోట ఎందుకు కొనసాగారని ప్రశ్నించారు. రంగా హత్యకు తెలుగుదేశం పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. అయినప్పటికీ ఒకవేళ తోట రంగా ను టీడీపీ ఏ హత్య చేసింది అని అనుకుని ఉంటే అప్పుడు తెలుగుదేశం పార్టీలో ఆయన ఎప్పటికీ కలిసి ఉండకూడదన్నారు. అనేక సార్లు టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచిన ఆయనకు అప్పుడు రంగ హత్య గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. అంటే అప్పుడు తోట కు విలువలు లేవు అని అనుకోవాలా అని ధ్వజమెత్తారు. ముద్రగడ పద్మనాభ రెడ్డి కూడా కేవలం వైసీపీ కి అనుకూల మైన ఉద్యమం మాత్రమే చేస్తారనే విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు అన్నారు. ఆయన పేరు సైతం మార్చుకోవడం జరిగిందన్నారు. అంతకంటే ముఖ్యంగా పద్మనాభం ఉద్యమం చేసే సమయంలో తోట తెలుగుదేశం పార్టీలోనే వున్నారనే విషయం మర్చిపోతే ఎలా అని ప్రశ్నించారు. నిజంగానే ముద్రగడ ను ఉద్దేశ్య పూర్వకంగా వేధించి ఉంటే ఆనాడే ఈ విషయంపై తోట ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. అంటే కాపులకు అన్యాయం జరుగుతున్నా మౌనం వహించిన నేత అని తోట ను భావించాలా అని ప్రశ్నించారు. ఎమ్మెల్సీ తోట కంటే ఊసరవెల్లి నే నయమని, అది కూడా ఆయనలా అవసరానికి అన్ని రంగులు మార్చలేదని పేర్కొన్నారు. ఏ ఎండకు ఆ గొడుగు పెట్టే ఎమ్మెల్సీ తోటకు కాపు జాతిని ఉద్దేశించి మాట్లాడ అర్హత లేదనే విషయం గుర్తుంచుకోవాలన్నారు. కాపుల కోసం ఏనాడు ఏమి చేయని తోట ఇప్పుడు మాత్రం కాపు జాతిపై రాజకీయం చేయాలని చూడటం దుర్మార్గమన్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిపై అత్యంత దారుణంగా మాట్లాడిన వ్యక్తిని సమర్థించడం ఎంత వరకు సబబో తోట విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.

# అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

## ఆర్ అండ్ బి రోడ్లకు మహర్దశ : ఎమ్మెల్యే వేగుళ్ళ



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే సాధ్యమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. రూ.3.50 కోట్లతో నిర్మించబోవు సోమేశ్వరం రాజానగరం రోడ్డుకు సోమవారం ఆయన రాయవరం మండలం, లొల్ల గ్రామంలో శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రోడ్లు అన్నీ పూర్తి నిర్లక్ష్యానికి గురయ్యాయన్నారు. గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రాన్ని పూర్తిగా నాశనం చేశారని మండిపడ్డారు. అభివృద్ధి ఆనవాళ్లు లేకుండా ధ్వంసం చేశారన్నారు. రోడ్లు ను పట్టించుకోకపోవటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారని, కనీసం పాదచారులు కూడా తిరిగే పరిస్థితి లేకుండా పోయిందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రోడ్లు అన్నీ అభివృద్ధి చేస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, లొల్ల గ్రామశాఖ అధ్యక్షులు సుంకవల్లి గంగరాజు, సర్పంచ్ చాట్రాతి జానకి రాంబాబు, ఎంపిటిసి వైట్ల సతీష్, ఎంపిడిఓ కీర్తి స్పందన, ఇతర అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### వేగుళ్ళ రాజకీయ ప్రస్థానం

# ఏ పార్టీ నుంచి ఆరంభించారు

## చంద్రబాబు వెన్నుపోటు మర్చిపోయారా - రాష్ట్రస్థాయి కాపు నాయకుడు తోటను విమర్శించే స్థాయి లేదు
## రంగను విస్మరిస్తే కాపు జాతి క్షమించదు




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్ర కాపు నాయకుడు నిరుపేదలు, బడుగు బలహీన వర్గాలకు అన్ని వేళల అందుబాటులో ఉండే ప్రజా బంధు, రాష్ట్ర సభార్డినేట్ కమిటీ చైర్మన్ శాసన మండలి సభ్యులు తోట త్రిమూర్తులు ను విమర్శించే స్థాయే టిడిపి కాపులకు లేదనీ మండపేట కాపు అభ్యుదయ సంఘం అధ్యక్షుడు జిన్నూరి సత్య సాయిబాబా, కౌన్సిలర్ మెండి బాపిరాజు, వైసిపి నాయకులు ముక్కా సుబ్రహ్మణ్యం ముక్కా దాలియా, కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, వైసిపి నాయకులు జొన్నపల్లి సత్తిబాబు, పిల్లా వీరబాబు, తణుకు అశోక్, కోళ్ళ శ్రీను, అడబాల వీరబాబు, శిరంగి శ్రీను, శెట్టి నాగేశ్వరరావులు పేర్కొన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే వేగుళ్ళకి రాజకీయ బీజం ఎక్కడ పడిందని నిలదీశారు. ఆనాడు మాజీ మంత్రి దివంగత సంగీత వెంకట రెడ్డి ద్వారా కాంగ్రెస్ పార్టీ లో జోగేశ్వరరావు పనిచేయలేదా అని నిలదీశారు. పార్టీ లు మారడం పై వ్యాఖ్యలు చేయడం గురివింద సామెత ను గుర్తు చేస్తుందన్నారు. స్వయంగా చంద్రబాబు నాయుడు కాంగ్రెస్ పార్టీలో లేరా అని ప్రశ్నించారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచి పార్టీ నీ కబ్జా చేసినా మర్చిపోయారా అని ప్రశ్నించారు. రాష్ట్రస్థాయి కాపు నాయకుడు తోట త్రిమూర్తులను విమర్శించే స్థాయి వారికి లేదన్నారు. దివంగత వంగవీటి రంగ ను విస్మరిస్తే కాపు జాతి క్షమించదనీ హెచ్చరించారు. ఆనాడు అత్యంత కిరాతకంగా రంగ ను టిడిపి ప్రభుత్వం హత్య చేసిన విషయం మర్చిపోయారా అంటూ మండిపడ్డారు. ఒక వేళ రంగా ను చంపి ఉండకపోతే ఈ రాష్ట్రానికి ముఖ్య మంత్రి అయ్యేవారన్నారు. కాపుల చిరకాల కోరిక తీరి ఉండేదన్నారు. ఆనాడు మండపేట లో రంగా హత్య అనంతరం వందలాది మంది కాపులు ఉద్యమం చేశారన్నారు. తొమ్మిది ఆర్టీసీ బస్సులు దగ్ధం అయ్యాయని ఆనాటి కేసుల్లో ఇరుక్కున్న కాపులను సంగీత వెంకట రెడ్డి రక్షించారని పేర్కొన్నారు. కేసులు సంగీత తొలగించారని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీకు చెందిన పాలెకాపులు, జోగేశ్వరరావు మోచేతి కింద నీళ్లు తాగే వారు పబ్బం గడుపుకోవడానికీ, పదవులు కోసం ఆరాట పడుతూ మేరు పర్వతం లాంటి తోట ను విమర్శించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో కాపులకు ఆరాధ్య దైవమైన తోట త్రిమూర్తులను విమర్శిస్తే సూర్యుని పై ఉమ్మి వేసినట్లేననీ హెచ్చరించారు. వారు ఎంతకాలం వేగుళ్ళకి భజన చేసినా తోట త్రిమూర్తులు స్థాయిని తగించలేరన్నారు. ముద్రగడ పద్మనాభం కాపు ఉద్యమంలో రామచంద్రపురం నియోజకవర్గంలో తోట అధికార టీడీపీ పార్టీలో ఉండగా కాపులకోసం ఉద్యమం లో పాల్గొన్న విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. అదే మండపేట అధికార టిడిపి ఎమ్మెల్యే జోగేశ్వరరావు కాపు ఉద్యమం లో ఇక్కడి కాపులు పాల్గొనకుండా హుకుం జారీచేసినా వేల సంఖ్యలో కాపు నేతలు పాల్గొన్న సంగతిని గుర్తు చేసుకోవాలన్నారు. ఆనాడు కాపు ఉద్యమంలో పాల్గొన్న కాపునేతలను టీడీపీ పార్టీ నుండి సస్పెండ్ చేసి భయభ్రాంతులకు గురిచేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. ఇండిపెండెన్ గా నెగ్గి ప్రజల ఆకాంక్ష మేరకు టిడిపి పార్టీకు మద్దతు ఇచ్చి అధికారం లోకి రావడానికి సహకరించిన స్థాయి తోట దన్నారు. అసలు వేగుళ్ళ ఏ పార్టీ నుండి టీడీపీ లోనికి వచ్చాడో గుర్తు చేసుకుంటే మంచిదన్నారు. ఆనాడు కాపు జాతి నాయకుడు వంగవీటి మోహన రంగానే స్వయంగా తనకు టిడిపి పార్టీ నుండి ప్రాణహాని ఉందని ఆయన చెప్పిన విషయాన్ని తెలుసుకుంటే మంచిదనీ చెప్పారు. ఇక్కడి కాపులను వేగుళ్ళ ఏనాడు పట్టించుకోలేదని విమర్శించారు.

# ఘనంగా శ్రీవివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రం స్వర్ణోత్సవాలు

- రుగ్మతలపై యువత పోరాడాలి - ఆర్ఎస్ఎస్ సహ సర్ కార్యవాహ ముకుంద
- ప్రభుత్వం, స్వచ్చంద సేవా సంస్థలు కల్పిపనిచేయాలి : మంత్రి దుర్గేష్
- ఎలాంటి సహకారం కావాలన్నా చేయడానికి సిద్ధం : ఎమ్మెల్యే గోరంట్ల
- స్వర్ణోత్సవల్లో 10 లక్షల రూపాయల విరాళం ప్రకటించిన బిజెపి నాయకుడు కంబాల శ్రీనివాసరావు





**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రం గడిచిన 5ఏళ్లుగా చేస్తున్న సేవలు నిరుపమానమని పలువురు కొనియాడారు. ఒక సంస్థ ఏభై ఏళ్ళనుంచి నిరంతరాయంగా సేవలు అందించడం సామాన్య విషయం కాదన్నారు. బొమ్మూరులోని శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రం స్వర్ణోత్సవం కేంద్ర ఆవరణలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకుడు, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రాన్ని అభివృద్ధి చేయడానికి కంబాల శ్రీనివాస్ 10 లక్షలు విరాళం ప్రకటించి, దీనిలో భాగంగా తొలుత లక్ష రూపాయలు చెక్ ను అందించి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. కేంద్రం అధ్యక్షుడు పతివాడ రామరాజు అధ్యక్షత సహించిన ఈ కార్యక్రమంలో. ఆర్ ఎస్ ఎస్ అఖిల భారతీయ సహ సర్ కార్యవాహ ముకుంద సి ఆర్ ముఖ్య అతిథిగా పాల్గొంటూ, ఒకప్పుడు కళంకంగా ఉండే కుష్టు వ్యాధి నివారణకు యువత నడుంబిగిస్తే, తద్వారా ఆర్ ఎస్ ఎస్ నేతృత్వంలో 50ఏళ్లుగా చేసిన కృషి కారణంగా వ్యాధి తగ్గుముఖం పట్టడం అభినందనీయ మన్నారు. సంకల్పం, పనిచేసే కార్యకర్తలు, వనరులు, కార్యాచరణ ఈ నాలుగు ఉంటే ఐదవ రూపంలో తానుంటానని భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పాడని ఆయన గుర్తుచేస్తూ, ఈ నాలుగు లక్షణాలు ఈ సంస్థ విషయంలో ఉండడం వలన పరమాత్మ సహకరించాడని, అందుకే అనుకున్న లక్ష్యం నెరవేరిందని అన్నారు. అయితే ఇప్పుడు ఎక్కడ చూసినా మత్తుపదార్థాల వినియోగం పెరిగిపోయిన నేపథ్యంలో దీని నివారణకు యువత నడుం కట్టాలని ముకుంద పిలుపు నిచ్చారు. డ్రగ్స్ వలన ఒక తరం నాశనమయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఎప్పటికప్పుడు సమాజంలోని రుగ్మతల నివారణకు యువత కృషి చేయాలన్నారు. పుట్టుకతో వచ్చే అంధత్వ నివారణకు కృషి జరుగుతోందని ఆయన ప్రస్తావిస్తూ, భవిష్యత్తులో ఎలాంటి వ్యాధినైనా నయం చేసే విధంగా వైద్యపరంగా పరిశోధనలు వేగంగా జరుగుతున్నాయన్నారు. సమాజం, ప్రభుత్వం కలసికట్టుగా కృషిచేస్తే ఏదైనా సాధించవచ్చని ఆయన అన్నారు. ఆరోగ్య ప్రదాత సూర్య దేవాలయం, 33కోట్లమంది దేవతలు కొలువైన గోవులతో గోశాల ఇక్కడ ఉండడం శుభపరిణామంగా ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర పర్యాటక, సంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఈ సంస్థతో, ఇక్కడి వ్యక్తులతో గల అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ సనాతన ధర్మం కోసం అనువైన కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు.

**శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రం స్వర్ణోత్సవ వేడుకలు**

ఈ కేంద్రం చిత్తశుద్ధితో కృషిచేస్తూ 50ఏళ్ళ ప్రస్థానానికి చేరుకోవడం అభినందనీయమని అన్నారు. ఎన్నిక సంస్థలకు ఈ కేంద్రం మార్గ నిర్దేశనంగా అవుతుందని ఆయన కొనియాడారు. ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు కల్పి పనిచేస్తే అనుకున్న ఫలితాలు సాధించవచ్చన్నది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనగా ఆయన చెబుతూ, ఈ సంస్థకు ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా ఎలాంటి సహకారం కావాలన్న అందించే ప్రయత్నం చేస్తానని ఆయన ప్రకటించారు. రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ హిందూ ఐక్యత కోసం కృషి చేస్తూనే అనేక సేవా కార్యక్రమాల్లో ఆర్ ఎస్ ఎస్ ఆదర్శంగా ఉంటోందని ప్రశంసించారు. హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కుష్టు రోగుల కోసం ఏర్పాటైన శ్రీ వివేకానంద మహారోగి ఆరోగ్య కేంద్రం గడిచిన 50ఏళ్ళలో చేసిన కృషిని ఆయన కొనియాడారు. ఈకేంద్రానికి వచ్చే రోడ్డు, డ్రైన్ కూడా పుష్కరాలనాటికి పూర్తిచేస్తామని ఆయన ప్రకటించారు. ఎప్పుడు ఎలాంటి సహకారం కావాలన్న అడిగితే చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కొంతమంది తమ స్వార్థం కోసం మతమార్పిడులు ప్రోత్సహిస్తున్నారని ఆయన వాపోయారు. ఆఖరికి పవిత్రమైన తిరుపతి లడ్డూలో కూడా కల్తీ చేయడం వంటి ఘటనలను చూస్తున్నామని ఆయన విచారం వ్యక్తంచేసారు. ఇలాంటి ఘటనలను ఖండించాలన్నారు. పరమేష్ బయోటెక్ ప్రైవేటు లిమిటెడ్ ఎండ్ ఆనంద స్వరూప్ అడవాని మాట్లాడుతూ ఈకేంద్రంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అద్వితీయం అన్నారు. ప్రతి ఒక్కరూ తమకు చేతనైనంత మేరకు ఏదో ఒకరూపంలో ఇక్కడ సేవలు అందించాలన్నారు. తాను కూడా అవసరమైన సాయం అందించగలనని చెప్పారు. అర్ కె జైన్ మాట్లాడుతూ తాము చదువుకునే రోజుల్లో సాహిత్య సంస్థగా ఏర్పాటై, ఆతర్వాత సేవామార్గం వైపు ఆలోచన చేయడంతో ఈ కేంద్రం ఏర్పాటైందని, అప్పటి కలెక్టర్ యుబి రాఘవేంద్రరావు ఈ స్థలాన్ని ఇచ్చారని గుర్తుచేసుకున్నారు. ఐదేళ్లు నిర్వహించిన తర్వాత ఎవరికి వారు చదువులు పూర్తయి, ఉద్యోగాల్లో స్థిరపడ్డంతో ఈ సంస్థను ఎవరు నిర్వహిస్తారా అని యోచన చేసినపుడు ఆర్. ఎస్. ఎస్. ని సంప్రదిస్తే ముందుకొచ్చిందని, ఆవిధంగా కల్పి పనిచేశామని చెప్పారు. ఈ 50ఏళ్ళ ప్రస్థానం వెనుక ఎంతో శ్రమ, కష్టం దాగి ఉన్నాయని ఆయన వివరించారు. టిడిపి వైద్య విభాగం నాయకుడు డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ ఇక్కడ హాస్పిటల్ నిర్మాణం చేస్తున్నందున ఎప్పుడు ఎలాంటి వైద్య పరికరాలు కావాలన్నా, ఎలాంటి సేవ కావాలన్నా చేయడానికి సిద్ధమని ఆయన ప్రకటించారు. డా పిడుగు విజయకుమార్ మాట్లాడుతూ ఎన్నో ఇళ్లనుంచి కుష్టురోగులకు ఆపరేషన్లు ఉచితంగా చేస్తున్నామని ఆవిధంగా ఈ కేంద్రంతో పరోక్ష సంబంధం ఉందన్నారు. ఉచితంగా ఆపరేషన్లు చేయడానికి సిద్ధమన్నారు. టీడీపీ నాయకుడు కామిని ప్రసాద్ చౌదరి మాట్లాడుతూ కేంద్రంతో గల అనుబంధాన్ని వివరిస్తూ, ఓలేటి సత్యనారాయణ వంటివాళ్ళు చేసిన కృషి అపూర్వమన్నారు. అప్పట్లో ఒక గోవుని ఇచ్చామని, ఇప్పుడు పెద్ద గోశాల గా వర్ధిల్లడం ఆనందంగా ఉందన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు మత్సేటి శివ సత్యప్రసాద్ మాట్లాడుతూ తనకు ఐదేళ్ల వయస్సు ఉండగా ఈ కేంద్రం ఏర్పడిందని, మొదట్లో ఇటువైపు రావడానికి భయపడే పరిస్థితులు ఉండేవని, కాలక్రమేణా ఓలేటి సత్యనారాయణ వంటి పెద్దలు చేస్తున్న సేవలు చూసి ఆకర్షితులమై, కేంద్రంతో అనుబంధం ఏర్పడిందని ఆయన గుర్తుచేసుకున్నారు. ఆర్ ఎస్ ఎస్ ప్రాంత కార్యకారిణి ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ మంత్రి దుర్గేష్ ప్రతిపాదించినట్లు ప్రభుత్వంతో కల్పి పనిచేయడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఎంపీ లాడ్స్ రూ. 50లక్షలు, రాజ్యసభసభ్యులు తో 20పడకల ఆసుపత్రి నిర్మాణం ప్రారంభ ఆర్ ఎస్ ఎస్ ప్రాంత కార్యకారిణి ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ మంత్రి దుర్గేష్ ప్రతిపాదించినట్లు ప్రభుత్వంతో కల్పి పనిచేయడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి ఎంపీ లాడ్స్ రూ. 50లక్షలు, రాజ్యసభ సభ్యులు విజయేంద్రప్రసాద్ ఎంపీ లాడ్స్ నుంచి రూ. 50లక్షలతో తో 20పడకల ఆసుపత్రి నిర్మాణం ప్రారంభమైందని, దీనికి ఆనంద స్వరూప్ రూ 25లక్షలు, కంబాల శ్రీనివాసరావు రూ 10లక్షలు అందిస్తున్నారని తెలిపారు. ఇక్కడ ఉన్న కుటుంబాల్లోని పిల్లలు చదువుకుని పెద్దయ్యాక కొందరు బయట ఉద్యోగాలు చేస్తుంటే, కొందరు ఇక్కడే పనిచేస్తున్నారని ఆయన వివరించారు. ఈసందర్భంగా కంబాల శ్రీనివాసరావు ఈనాటి కార్యక్రమానికి తనవంతుగా లక్ష రూపాయల చెక్కుని ఓలేటి సత్యనారాయణకు అందజేసారు. పతివాడ రామరాజు మాట్లాడుతూ. రోగ పీడితుడు కేటా అప్పారావు ప్రారంభ దశలో ఇక్కడ అందించిన సేవలనుకొనియాడారు. వారికుమారుడు ప్రసాద్ పిజి పూర్తిచేసి ఇక్కడే పనిచేస్తున్నాడని తెలిపారు. కేంద్రం కార్యదర్శి కెవి సుబ్రహ్మణ్యం నివేదిక సమర్పిస్తూ, స్కిల్ డవలప్ మెంట్ కోసం ఒక సెంటర్ ఏర్పాటుచేయాలని, గ్రామంలోని పేదలు పెళ్లిళ్లు వంటివి చేసుకోవడానికి వీలుగా ఒక సామాజిక భవనం నిర్మించాలని భావిస్తున్నామని, ఔషధ మొక్కలు కూడా పెంచే యోచన ఉందని వివరించారు. డా ఎన్ బి వి తిలక్ వందేమాతరం పూర్తిగీతం ఆలపించారు. పలువురు ప్రముఖులు, గ్రామస్తులు పాల్గొన్నారు. జనగణమనతో కార్యక్రమం ముగిసింది.

# డైవర్షన్ రాజకీయాలకు చిరునామా కూటమి ప్రభుత్వం

## లడ్డు నివేదికపై ప్రజాదృష్టిని పక్క ద్రోవ పట్టించేందుకు ఈ దాడులు




**మండపేట టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రపంచవ్యాప్తంగా భక్తులు కలిగిన తిరుమల వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదమైన తిరుమల లడ్డుపై జంతు కొవ్వులు కలిసాయని అసత్య ప్రచారాలు చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని మండపేట పట్టణ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్ పర్సన్ రాణి తో కలిసి టౌన్ పోలీస్ స్టేషన్ లో సోమవారం మధ్యాహ్నం ఫిర్యాదు ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ రాణి మాట్లాడుతూ కలియుగ దైవంగా భావించే వెంకటేశ్వర స్వామి వారి ప్రసాదమైన లడ్డులో జంతువుల కొవ్వు కలిసాయని కూటమి నాయకులు ప్రచారాలు చేశారు నేడు సీట్ సిబిఐ ఇచ్చిన నివేదికలో ఎటువంటి జంతు కొవ్వులు కలవలేదనీ నివేదిక ఇచ్చినప్పటికీ కూడా కూటమీ ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై బురద చెల్లే ప్రయత్నంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి విద్వేషకాండను సృష్టిస్తున్నారని ఇటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సంక్షేమాన్ని గాలికి వదిలేసి దేవుడిని సైతం రాజకీయ లబ్ధి కోసం వాడడం ఎంతవరకు సమంజసం అన్నారు. అనంతరం పట్టణ అధ్యక్షులు పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పుడు నుండి హింసాకాండకు తెరతీసిందని సీట్ ఇచ్చిన నివేదికను పక్కదోవ పట్టించేందుకు అంబటి రాంబాబు, జోగి రమేష్ లపై దాడులని ఇలాంటి చర్యలకు పాల్పడితే భవిష్యత్తులో ప్రతి చర్యలకు మేము వెనకాడ బోమని అన్నారు.

### కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన

# ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కోశాధికారి మట్టపర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ శ్రీ ఆర్.మహేష్ కుమార్ ని సోమవారం మర్యాదపూర్వకంగా జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు సమయమంతుల హరి ప్రసాద్, పళ్ళ సూర్యప్రకాశరావు కలిశారు. జిల్లా ఎక్రిటేషన్ కమిటీ సమావేశాన్ని తొందరగా ఏర్పాటు చేయాలని కోరడమైనది.



# భూ హక్కుల స్పష్టతకు కీలక చర్యలు : కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** రెవెన్యూ రికార్డుల్లో భూ హక్కులను ధృవీకరించే అత్యంత ముఖ్యమైన పత్రం అయిన పట్టాదారు పాస్‌పుస్తకాలను ఈ కేవైసీ పూర్తి చేసిన రైతులకు మాత్రమే ఖచ్చితత్వంతో పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్. మహేష్ కుమార్ తాహసిల్దార్లను ఆదేశించారు. సోమవారం సాయంత్రం తాహసిల్దారులతో వెబ్‌ఎక్స్ సమావేశం నిర్వహించి, జిల్లా జాయింట్ కలెక్టర్ నిశాంతితో కలిసి పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భూమి యజమాని తప్పనిసరిగా పట్టాదారు అర్హతను పొందినప్పుడే పాస్‌పుస్తకం మంజూరు చేయబడుతుందని స్పష్టం చేశారు. రెవెన్యూ రికార్డుల్లో భూ హక్కులను నిర్ధారించే అధికారిక పత్రంగా పట్టాదారు పాస్‌పుస్తకం కీలకంగా పరిగణించబడుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీ నుంచి ఈ కేవైసీ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రక్రియను పూర్తి చేసి, మార్చి 2 నుంచి 9వ తేదీ లోపు కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను రైతులకు పంపిణీ చేయాలని ఆదేశించారు. భూమి యజమాని భౌతికంగా హాజరై, ఆ భూమి అతని నియంత్రణలో ఉండాలని, భూమి కొనుగోలు లేదా బదిలీలకు సంబంధించిన అనుబంధ పత్రాలు సక్రమంగా ఉండాలని తెలిపారు. రైతులు ఈ కేవైసీ పూర్తిచేసి, రీసర్వే ప్రక్రియలో పాల్గొని మండల రెవెన్యూ అధికారికి దరఖాస్తు చేయాలన్నారు. భూ రికార్డులు, మ్యూటేషన్ పత్రాలు, ఆధార్ తదితరాలను మీసేవ ద్వారా సమర్పించాలని సూచించారు. రీసర్వే పూర్తైన గ్రామాల్లో మాత్రమే కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమం రైతుల భూ హక్కులను మరింత స్పష్టతతో నిర్ధారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. రెవెన్యూ అధికారులతో నిర్వహించిన సమీక్షలో ఈ కేవైసీ పూర్తి శాతం, పంపిణీ లక్ష్యాలు, గ్రామసభల ద్వారా చేపట్టే ప్రక్రియలపై చర్చించారు. రీసర్వే పూర్తైన గ్రామాల్లో రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను ఫిబ్రవరి 2 నుంచి 9వ తేదీ మధ్య 80 శాతం లక్ష్యంతో పంపిణీ చేయాలని ఆదేశించారు. సాంకేతిక సమస్యలను వెంటనే పరిష్కరించి పారదర్శకతను నిర్ధారించాలని అధికారులకు సూచించారు. ఈ కేవైసీ పూర్తిచేసిన పట్టాదారులకు మాత్రమే పాస్‌పుస్తకాలు అందజేయాలని, గ్రామసభల్లో రైతుల హాజరు తప్పనిసరి చేయడంతో పాటు అవసరమైతే ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేయాలని తెలిపారు. పంపిణీలో ఎలాంటి ఆలస్యం జరగకుండా రోజువారీ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు సమగ్ర సమాచారంతో రైతులకు అందజేయబడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# అభివృద్ధిని జీర్ణించుకోలేక చౌకబారు విమర్శలా..

### అంబటిపై గంధం పల్లంరాజు సూటి ప్రశ్నలు

**మాజీ మంత్రి అంబటి వ్యాఖ్యలపై గంధం పల్లంరాజు ఉగ్ర ఆగ్రహం - ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులకు కూడా ఘాటైన కౌంటర్**

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ మంత్రి అంబటి రాంబాబు చేసిన నిరాధార, బాధ్యతారహిత వ్యాఖ్యలను టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంధం పల్లంరాజు తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్యంలో ఉండాల్సిన కనీస హుందాతనం లేకుండా చౌకబారు వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని ఆయన స్పష్టంగా హెచ్చరించారు. మాజీ మంత్రిగా పనిచేసిన వ్యక్తికి ఇప్పటికీ రాజకీయ పరిపక్వత రాలేదా..? అంటూ అంబటిపై పల్లంరాజు తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికారంలో ఉన్నప్పుడు ఏమీ చేయలేకపోయి, ఇప్పుడు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని జీర్ణించుకోలేక ఇలాంటి వ్యాఖ్యలకు దిగడం దురదృష్టకరమని అన్నారు. ప్రజా సమస్యలపై మాట్లాడే అర్హత కోల్పోయిన వారు, వ్యక్తిగత దూషణలకే పరిమితమవడం రాజకీయ పతనానికి నిదర్శనమని ఘాటుగా వ్యాఖ్యానించారు. నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని, లేకపోతే రాజకీయంగా తగిన సమాధానం తప్పదని స్పష్టం చేశారు. ఇదే సమయంలో ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు చేస్తున్న వ్యాఖ్యలపై కూడా గంధం పల్లంరాజు గట్టిగా స్పందించారు. వంగవీటి మోహనరంగా హత్య, ముద్రగడ పద్మనాభంపై జరిగిన హింస వంటి అంశాలను కావాలనే రాజకీయంగా వాడుకోవడం పూర్తిగా తప్పుదారి పట్టించే ప్రయత్నమని మండిపడ్డారు. టీడీపీలో ఉన్నన్నాళ్లు ఈ అంశాలన్నీ ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. అప్పట్లో మౌనం పాటించి, ఇప్పుడు కులాల మధ్య చిచ్చు పెట్టేలా మాట్లాడటం ద్రోహ రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. ఎన్నేళ్లుగా టీడీపీలో పనిచేసి, ఇప్పుడు ఒక్కసారిగా కుల రాజకీయాల పాట పాడటం ఏమిటని పల్లంరాజు నిలదీశారు.



కాపు కులం పేరుతో రాజకీయ లబ్ధి పొందాలనే ప్రయత్నాలు ప్రజలు ఎప్పటికీ అంగీకరించరని స్పష్టం చేశారు. కోనసీమ అల్లర్ల అంశాన్ని రాజకీయ ఆయుధంగా మార్చడం అత్యంత బాధ్యతారహిత చర్యగా అభివర్ణించారు. కాపు కులానికి తోట త్రిమూర్తులు చేసిన మేలు ఏంటో చెప్పాలని సూటిగా ప్రశ్నించారు. కోనసీమ అల్లర్ల కేసుల్లో ఎంత మంది కాపు యువకులను అన్యాయంగా ఇరికించారో ప్రజలకు స్పష్టంగా తెలుసని అన్నారు. కాపులను కేసుల్లోకి లాగి, ఇప్పుడు అదే కులం పేరుతో రాజకీయాలు చేయడం మోసపూరిత రాజకీయమని ఆరోపించారు. డైవర్ట్ రాజకీయాలు చేసి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నాలు చేస్తే సహించేది లేదని గంధం పల్లంరాజు కఠిన హెచ్చరిక చేశారు. కుల రాజకీయాలను తక్షణమే మానుకోవాలని, లేనిపక్షంలో ప్రజలే తగిన తీర్పు ఇస్తారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని అంగీకరించలేని వారు కావాలనే తప్పుడు ప్రచారాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న నాయకత్వంపై బురద జల్లే ప్రయత్నాలు చేసినా టీడీపీ శ్రేణులు మౌన ప్రేక్షకులుగా ఉండబోవని స్పష్టం చేశారు. రాజకీయాలు ప్రజల కోసం ఉండాలే తప్ప, కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు కాదని గంధం పల్లంరాజు తేల్చిచెప్పారు.

# సమాజ సేవే లక్ష్యం...

### కోనసీమలో ఎన్జీవోల ఐక్యతకు కొత్త బలం




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏకగ్రీవంగా ఎన్నికైన ఎన్జీవో అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గం అమలాపురం కాటన్ అతిథి గృహం సోమవారం కోనసీమ జిల్లా స్వచ్ఛంద సంస్థల చైతన్యానికి కేంద్ర బిందువుగా మారింది. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా సేవా భావంతో పనిచేస్తున్న ఎన్జీవోలు ఒకే వేదికపైకి వచ్చి సమాజ హితం కోసం తమ ఐక్యతను చాటాయి. జిల్లా ఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సర్వసభ్య సమావేశం జిల్లాలో స్వచ్ఛంద సేవలకు కొత్త దిశను సూచించింది. దేవరపల్లి శాంతికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి జిల్లా నలుమూలల నుంచి 65 స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరై, కోనసీమ జిల్లా తొలి నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం విశేషం. పేదలు, బడుగు బలహీన వర్గాలు, మహిళలు, విద్యార్థులు, నిరుపేద కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఎన్జీవోలు ఒకే గొడుగు కిందకు రావడం జిల్లాలో సేవా రంగానికి శుభపరిణామంగా పలువురు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా స్నేహిత స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత కుంచే స్వర్ణలత (అమలాపురం) ను జిల్లా ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా యల్లమిల్లి నాగ సుధా కొండలరావు (ఆజాద్ ఫౌండేషన్, అమలాపురం), ప్రధాన కార్యదర్శిగా దేవరపల్లి శాంతికుమార్ (మరియమ్మ ఎడ్యుకేషనల్ సొసైటీ), జనరల్ సెక్రటరీగా పాలగుమ్మి వెంకటకృష్ణ (రావి ఫౌండేషన్, అయినవిల్లి), కోశాధికారిగా పొలమూరు శ్రీ మౌన లను ఎన్నుకున్నారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా పుణ్యమంతుల రజిని (మాతా రమాబాయి అంబేద్కర్ ఫౌండేషన్, భట్నవిల్లి), విప్పర్తి హరీష్ (ఆపద్బాంధవన్ ఫౌండేషన్, పి.గన్నవరం),మారే సుబ్బయ్య (ప్రతిభావంతుల కలయిక, రావులపాలెం),గోడపాటి శ్రీను (జనకల్యాణ్ వెల్ఫేర్ సొసైటీ) లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి నల్లా చారిటబుల్ ట్రస్ట్ అధినేత నల్లా పవన్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అసోసియేషన్ ముందుండి పనిచేస్తుందని తెలిపారు. ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో ముఖ్యంగా జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలలో ఎన్జీవోలను భాగస్వాములుగా చేయాలి. సేవా భావంతో ముందుకు సాగుతున్న స్వచ్ఛంద సంస్థలకు ప్రభుత్వం తగిన గుర్తింపు కల్పించాలి. పేదల సంక్షేమం, విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, విపత్తుల సమయంలో సహాయ చర్యలలో ఎన్జీవోల పాత్రను మరింత బలోపేతం చేయాలి. అనే అంశాలపై ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. కోనసీమ జిల్లాలో సమాజ సేవకు అంకితమైన ఎన్జీవోల ఐక్యత, సమన్వయం, సమర్థతను పెంపొందించడమే లక్ష్యంగా నూతన కార్యవర్గం పనిచేస్తుందని ఈ సమావేశం ద్వారా స్పష్టమైన సందేశం వెళ్లింది. సమాజ అభివృద్ధిలో ప్రభుత్వానికి భుజం తట్టే శక్తిగా ఎన్జీవోలు మరింత ముందుకు సాగనున్నాయని ప్రతినిధులు ధీమా వ్యక్తం చేశారు.

### బాధితుల సమస్యలకు

# సత్వర న్యాయం చేయడమే లక్ష్యం

**జిల్లా ఎస్పీ రాహుల్ మీనా**



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రజల సమస్యలకు త్వరితగతిన పరిష్కారం అందించాలనే లక్ష్యంతో జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, ఐపీఎస్, అడిషనల్ ఎస్పీ ఏ.వి.ఆర్.పి.బి ప్రసాద్ పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఎస్పీ ప్రతి అర్జీదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా, క్షుణ్ణంగా తెలుసుకున్నారు. ఈ వేదికలో మొత్తం 47 ఫిర్యాదులు నమోదు కాగా, భూ తగాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు, సివిల్ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు అధికంగా వచ్చాయి. స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపించి, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. చట్టపరిధిలో బాధితులకు వేగంగా న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిష్కరించి, పోలీసు వ్యవస్థపై ప్రజలకు మరింత నమ్మకం కలిగించేలా పనిచేస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కార్యాలయ సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# రూ.21 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

### గ్రామీణ అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం – కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం పరిధిలోని ద్రాక్షారామం గ్రామంలో రూ.9.50 లక్షల వ్యయంతో రెండు సిసి రోడ్లు, అన్నయ్యపేట గ్రామంలో రూ.11.50 లక్షలతో ఒక సిసి రోడ్డు నిర్మాణానికి కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం శంకుస్థాపన చేశారు. మొత్తం రూ.21 లక్షలతో చేపడుతున్న ఈ రోడ్ల నిర్మాణ పనులు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులను మరింత మెరుగుపరచనున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కృషితో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనే ప్రధాన లక్ష్యమని, గ్రామాల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని అన్నారు. రోడ్ల నిర్మాణంతో ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగుపడటంతో పాటు రోజువారీ జీవనం సులభతరం అవుతుందని పేర్కొన్నారు. స్థానిక ప్రజలు ఈ అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేస్తూ, మంత్రి సుభాష్ కు, కూటమి పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొత్తపల్లి అరుణ,



పంచాయతీరాజ్ డిఈ శ్రీనివాస్, ఏఈ యేసు రత్నం, రామచంద్రపురం రూరల్ మండలం అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనుబాబు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ నాయకులు పెంకే సాంబశివరావు, పిఎసిఎస్ అధ్యక్షులు ముప్పనపల్లి గణేష్ , టేకుమూడి సత్యనారాయణ, ఎంపీటీసీ, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### మాజీ మంత్రివర్యులు జోగి రమేష్ ఇంటిపై దాడిని

# తీవ్రంగా ఖండిస్తున్న సర్పంచ్ గంటి వెంకట సుధాకర్



**కాట్రేనికోన, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగ ఉపాధ్యక్షులు, కాట్రేనికోన సర్పంచ్ గంటి వెంకట సుధాకర్ ఈ కూటమి ప్రభుత్వం శాశ్వతంగా అధికారంలో ఉంటాం అనే ఒక భ్రమలో రాష్ట్రంలో ఆటవిక పాలన కొనసాగిస్తూ నిన్న మాజీ మంత్రివర్యులు అంబటి రాంబాబు పై దాడి మరియు ఇంటిని తగలబెట్టడం ఈరోజు బీసీ నేత మాజీ మంత్రివర్యులు జోగి రమేష్ ఇంటి పై దాడి చేసి తగలబెట్టడం చాలా దారుణమైన విషయం ఈ కూటమి ప్రభుత్వానికి ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము శ్రీవారి లడ్డు పై తప్పుడు ప్రచారం చేసి ఇప్పటికే సిబిఐ సిట్ విచారణ ద్వారా చంపచెళ్ళు అనే తీర్పు వచ్చేసరికి మతిభ్రమించి రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్‌తో పాటు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్ని శ్రేణుల్ని భయభ్రాంతులను చేసి ప్రజలకు చేస్తున్న మోసాన్ని కప్పిపుచ్చుకోవాలని కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్టుగా ఉంది. మీరు ఇచ్చిన హామీలు నిలబెట్టుకోకుండా సంక్షేమాన్ని అభివృద్ధిని గాలికి వదిలేసి చేతగాని పాలనతో దాడుల పాలనల కొనసాగిస్తే ప్రజలు ఎవ్వరు ఊరుకునే పరిస్థితి ఉండదని ఈ కూటమి ప్రభుత్వం తెలుసుకోవాలి. ఇప్పటికే తప్పుడు కేసులతో నాయకుల్ని భయభ్రాంతులు చేయాలనుకుని ఇప్పుడు ఏకంగా దాడులు చేసి భయపెట్టాలని చూస్తే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎవరు భయపడ కుండా ప్రజల పక్షాన పోరాడుతారని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము రానున్నది వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని గుర్తు ఎరగాలని తెలియజేస్తున్నాము మీ పాలనలో ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమాలైనా అభివృద్ధి అయినా ఈ 18 నెలల కాలంలో ఒకటైన ప్రజలు గుర్తుంచుకున్నారా అని ఈ సందర్భంగా ప్రశ్నిస్తున్నాము ప్రజలు అధికారం మీకు ఇచ్చింది ప్రజల మనసులు గెలుచుకుంటారని ఇలా ఆటవిక పాలన చేస్తారని కాదని రాష్ట్రంలో లాండ్ ఆర్డర్ పూర్తిగా విఫలమైంది. ఆడడానికి నిన్న అంబటి రాంబాబు ఇంటిపైన ఆయన పైన ఈరోజు జోగి రమేష్ ఇంటి పైన జరిగిన దాడి ఒక ఉదాహరణగ తెలియజేస్తున్నాము.

# వెంకట సందీప్ ఐ క్లినిక్ పునః ప్రారంభం



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** వాడపాలెం సందీప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ నందు శ్రీ వెంకట సందీప్ ఐ క్లినిక్ పునః ప్రారంభించిన రాజమండ్రి సిటీ న్యూరో కేర్ హాస్పిటల్ డా. యస్,జె. బాల పరమేశ్వరావు ప్రారంభించినారు.కొంత మందికి పేషెంట్ కి ఉచితం గా చూసారు ఈ హాస్పిటల్ నందు ఉచిత కంటికి పరిక్షలు చేసి అవసరమైన వారికి రాజమండ్రి. డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్ లో ఉచిత కంటికి ఆపరేషన్ చేయించబడును. భాను తేజస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ రాజమండ్రి వారిచే 86 మందికి ఉచితంగా చూసి మందులు ఉచితం గా ఇవ్వడం జరిగింది. శ్రీ సాయి డెంటల్ హాస్పిటల్ రాజమండ్రి వారిచే 57 మందికి ఉచిత డెంటల్ పరీక్షలు నిర్వహించడం జరిగింది. మరియు సందీప్ ఐ క్లినిక్ వారిచే 182 మందికి చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు బండారు సందీప్, వాడపాలెం సర్పంచ్ త్యామా బాబు మాజీ సర్పంచ్ బండారు బుల్లి తాత,బండారు సత్తిబాబు,పప్పుల కొత్తయ్య, చీకట్ల అబ్బు, జనసేన 9 వార్డు నెంబర్ బండారు దుర్గ సత్తిబాబు,బీజేపీ రాష్ట కార్యదర్శి బొమ్ముల దత్తు, రాష్ట బీజేపీ కార్యవర్గ సభ్యులు పాలూరి సత్యానందం,రాష్ట యువ మోర్చా అధికారి ప్రతినిధి పాలూరి జయ ప్రకాష్ ఇతర నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందీప్ ఐ క్లినిక్ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు అందుబాటులో ఉండును కొత్తపేట మరియు వాడపాలెం అని అన్నారు.

# రామచంద్రయాదవ్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు మట్టా వీరబాబు గౌడ్



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** బిసివై పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో కొత్తపేట నేత మట్టా వీరబాబు గౌడ్ భారత చైతన్య యువజన పార్టీ (బిసివై) ప్రకటించిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో కోనసీమ జిల్లా కొత్తపేట కు చెందిన ప్రముఖ నాయకుడు మట్టా వీరబాబు గౌడ్‌కు చోటు దక్కింది. పార్టీ ఆశయాల పట్ల ఆయనకున్న అంకితభావం, గౌడ సామాజిక వర్గంతో పాటు, బడుగు బలహీన వర్గాల సమస్యలపై ఆయనకున్న అవగాహనను గుర్తించిన బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్రయాదవ్, ఆయనను ఈ కీలక పదవికి ఎంపిక చేశారు.ఈ సందర్భంగా మట్టా వీరబాబు గౌడ్ మాట్లాడుతూ"బిసివై పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో సభ్యునిగా నాకు అవకాశం కల్పించడం పట్ల పార్టీ అధినేత రామచంద్రయాదవ్ కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు ఆయన నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని కోనసీమ రైతులు, ముఖ్యంగా కొబ్బరి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై, కల్లుగీత కార్మికుల హక్కుల కోసం నా గళాన్ని బలంగా వినిపిస్తాన్నారు పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి, అధినేత ఆశయ సాధనకు నా వంతు కృషి చేస్తాను" అని తెలిపారు.

# ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు

### డీఎస్పీ సుంకర మురళి మోహన్ - కొత్తపేట సబ్ డివిజన్ లో సెక్షన్ 30 అమలు



**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట సబ్ డివిజన్ పరిధిలో సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమలు 01-02-2026 నుండి 28-02-2026 వరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట సబ్ డివిజన్ పరిధిలో ఉన్నటువంటి ఆత్రేయపురం, ఆలమూరు, రావులపాలెం, కొత్తపేట, అయినవిల్లి, అంబాజీపేట, పి.గన్నవరం, నగరం, రాజోలు, మల్కిపురం. సఖినేటిపల్లి పోలీస్ స్టేషన్ల పరిధిలో ఉన్నటువంటి ప్రాంతాలకు ఇది వర్తింపు వీటి ప్రకారం ముందస్తు అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి జరపడానికి వీల్లేదు.అటువంటివి జరపడానికి కొత్తపేట పోలీస్ సబ్ డివిజన్ ఎస్.డి.పి.ఓ వద్ద ముందుగా అనుమతి పొందవలసి ఉంటుంది. ఈ విషయాన్ని అందరూ గమనించి, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న చర్యలకు ఎప్పటిలాగే అందరూ సహకరించవలసిందిగా డీఎస్పీ కోరారు. ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని డీఎస్పీ సుంకర మురళి మోహన్ హెచ్చరించారు.

# గ్రూప్ 2 సాధించిన దినేష్‌ను సత్కరించిన జిల్లా రవాణాధికారి

### పేదరికాన్ని జయించి ప్రభుత్వ సేవలోకి అడుగుపెట్టిన యువకుడు



**విశ్వం వాయిస్ న్యూస్ జిల్లా ప్రతినిధి**

జీవితంలో ఎదురైన కష్టాలు, చిన్న వయసులోనే తండ్రి మరణం వంటి ప్రతికూల పరిస్థితులు కూడా ఒక యువకుడి సంకల్పాన్ని దృఢంగా మార్చాయి. ఆర్థిక ఇబ్బందుల నడుమ కూడా చదువుపై అపారమైన నమ్మకంతో, పట్టుదలతో, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగిన తూర్పుపాలెంకు గ్రామానికి చెందిన కొంబత్తుల దినేష్ గ్రూప్ 2 పరీక్షలో విజయం సాధించి ఎక్సైజ్ శాఖలో పరిశీలకుడిగా ఎంపికై అందరి అభినందనలు పొందారు. ఈ సందర్భంలో జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు దినేష్ స్వగృహానికి వెళ్లి ఆయనను ఘనంగా సన్మానించారు. దినేష్ సాధించిన ఈ విజయం వ్యక్తిగత పరిమితిని దాటి, సమాజానికి ఆదర్శంగా నిలిచిందని ఆయన కొనియాడారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన దినేష్, పేదరికాన్ని వెనక్కి నెట్టే సంకల్పంతో చదువును ఆయుధంగా చేసుకుని నిరంతరం శ్రమించి ఈ స్థాయికి చేరుకున్నాడని డీటీఓ తెలిపారు. జీవితంలో ఎదురయ్యే కష్టాలను అడ్డంకులుగా కాకుండా మెట్లు చేసుకుంటే లక్ష్యసాధన తప్పనిసరిగా సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. దినేష్ విజయగాథను నేటి యువత ఆదర్శంగా తీసుకుని ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో క్రమశిక్షణతో కృషి చేయాలని డీటీఓ సూచించారు. ఈ కార్యక్రమంలో దినేష్ కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, స్నేహితులు పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తూర్పుపాలెంకు గ్రామానికి గర్వకారణంగా నిలిచిన దినేష్ విజయం అనేక మందికి ప్రేరణగా మారింది.



### పిజిఆర్ఎస్ ఫిర్యాదులను

# సకాలంలో పరిష్కరించి బాధ్యతగా వ్యవహరించాలి : కలెక్టర్



**కాకినాడ కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాలలో అందిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, నూరుశాతం సంతృప్తికరమైన పరిష్కారాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా స్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమం, రెవెన్యూ క్లినిక్ కార్యక్రమాలు జరిగాయి. పీజీఆర్ఎస్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షాన్ మోహన్, జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, జీజీహెచ్ అడ్మినిస్ట్రేషన్ అధికారి ఎన్ శ్రీధర్, సీపీవో పీ త్రినాథ్, డీపీవో బాలామణి, ఐసీడీఎస్ పీడీ సీహెచ్ లక్ష్మి తదితర అధికారులతో కలిసి హాజరై జిల్లా నులుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులు అర్జీలు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని ఆయన ఆయా శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డు లలోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై మొత్తం 554 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ప్రజలు వివిధ సమస్యలపై అందిన అర్జీలను సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రీ ఓపెన్ చేసే అర్జీల పట్ల అప్రమత్తంగా వ్యవహరించి క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. వివిధ శాఖల్లో నమోదయ్యే అర్జీలకు నూరు శాతం సంతృప్తికరమైన పరిష్కారాలు ఇవ్వాలని ఆయన కోరారు. అదేవిధంగా రెవెన్యూ శాఖలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రతి సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా రెవిన్యూ క్లినిక్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ అవకాశాన్ని జిల్లా వాసులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ షాన్ మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అందిన అర్జీలపై క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి, ప్రజలకు సంతృప్తికరమైన పరిష్కారాలు ఇవ్వాలని ఆయన అధికారులను ఆదేశించారు.

**రెవెన్యూ క్లినిక్‌కు 86 అర్జీలు..**

రెవిన్యూ అంశాల పరిష్కారం నిమిత్తం సోమవారం పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా కలెక్టరేట్ వివేకానంద హాలు పైన నిర్వహించిన రెవిన్యూ క్లినిక్ కార్యక్రమంలో డీఆర్వో వెంకటరావు, కాకినాడ, పెద్దాపురం ఆర్డీవోలు ఎస్ మల్లి బాబు, కె శ్రీరమణి కెఆర్ఆర్సీ ఎస్డీసీ జి రత్నమణిలతో కలిసి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే, భూముల వివరాలు ఆన్ లైన్లో నమోదు, 22ఏ లోని భూములు, సర్వే నెంబర్లు ఇతర రెవెన్యూ అంశాలపై మొత్తం 86 అర్జీలు అందాయని డీఆర్వో జె వెంకటరావు తెలిపారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు రెవెన్యూ డివిజన్ అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లతో అర్జీల పరిష్కార పురోగతిపై సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, సర్వే అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ఇద్దరు అనుమానితుల నుంచి

# రూ.3 లక్షల సొత్తు స్వాధీనం



**అన్నవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం రైల్వే స్టేషన్ మూడో నెంబర్ నెంబర్ ప్లాట్ఫారంపై ఇద్దరు అనుమానితుల నుంచి రూ. 3,30,000 ల సొత్తును తుని రైల్వే పోలీసులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. రైల్వే ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కాకినాడ లైన్ ఇన్స్పెక్టర్ టి.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తుని జి.ఆర్.పి. సబ్ ఇన్స్పెక్టర్ జి.శ్రీనివాసరావు, జి.ఆర్.పి., ఆర్.పి.ఎఫ్. సిబ్బంది రైళ్లలో నేరాలు అదుపు చేసే విధుల్లో భాగంగా అన్నవరం రైల్వే స్టేషన్లో ఉదయం తనిఖీలను నిర్వహించారు. ఈ తనిఖీల్లో విశాఖపట్నంనకు చెందిన ఇద్దరు అనుమానిత వ్యక్తులు మైలపిల్లి లోకేష్, బొట్ట ఆకాష్ లు ఇరువురినీ అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద 26 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 900 నగదును గుర్తించారు. ఆ బంగారం తమ సొంతమని తగిన ఆధారాలను చూపించ లేకపోడం, సంతృప్తికరమైన సమాధానం చెప్పకపోవడంతో అనుమానిస్తూ ఆ ఇద్దరు ప్రయాణీకుల నుంచి బంగారం, నగదును స్వాధీనం చేసుకుని, వారిని కూడా అదుపులోనికి తీసుకున్నారు. ఈ కేసులో ప్రతిభ కనబరిచిన అర్.పి.హెచ్.సి.పి. శ్రీనివాసరావు, శ్యాం త్రినాథ్, డి.సూర్య ప్రకాష్ రావు, ఆర్పీఎఫ్. ఎస్సై. సతీష్, సామర్లకోట ఆర్పీఎఫ్ సిబ్బంది, అనకాపల్లి ఆర్పిఎఫ్ సిబ్బంది అశోక్ కుమార్, రాంప్రసాద్ లను రైల్వే ఉన్నత అధికారులు ప్రశంసించారు.

### పిఠాపురంలో దళిత విలేకరిపై

# 'కుల' దూషణల కలకలం..

### పవన్ కళ్యాణ్ ఇలాకాలో చట్టం చుట్టమైందా?





**పిఠాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** దక్షిణ కాశీగా వెలుగొందుతున్న పిఠాపురం పాదగయా క్షేత్రం సాక్షిగా ఒక దళిత విలేకరిపై జరిగిన అవమానం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశమవుతోంది. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోనే, ఒక దళిత విలేకరిని కులం పేరుతో అసభ్య పదజాలంతో దూషించడం కలకలం సృష్టిస్తోంది.

**దేవాలయ ప్రాంగణంలోనే దారుణం**

సుమారు వారం రోజుల క్రితం శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవాలయ ప్రాంగణంలో అధికారులు, రాజకీయ నాయకులు మరియు అర్చకుల సమక్షంలో ఒక సమావేశం జరిగింది. ఆ పవిత్ర స్థలంలోనే కరప గ్రామానికి చెందిన సాంబశివరావు మరియు కాకినాడకు చెందిన మహిళా విలేకరి నందిని.. పల్లవరాజు అనే దళిత విలేకరిని కులం పేరుతో దూషిస్తూ, అత్యంత హేయమైన పదజాలంతో బహిరంగంగా అవమానించారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వెలుగులోకి రావడంతో పల్లవరాజు పిఠాపురం పోలీసులను ఆశ్రయించారు.

**పోలీసుల తీరుపై మండిపడుతున్న దళిత సంఘాలు**

బాధిత విలేకరి ఫిర్యాదు చేసి వారం గడుస్తున్నా, పోలీసులు ఇప్పటివరకు కేసు నమోదు చేయకపోవడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

**రాజీ ప్రయత్నాలు:** నిందితులపై ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవాల్సింది పోయి, పోలీసులు రాజీ చేయాలని చూడటంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ఎదురు ఫిర్యాదుల పర్వం:** బాధితుడికి న్యాయం జరగకపోగా, పల్లవరాజు ఫిర్యాదు చేశాడన్న నెపంతో నిందితులు ఇరువురు తిరిగి అతనిపైనే ఎదురు ఫిర్యాదు చేయడం గమనార్హం. ఇది బాధితుడిని మరింత మానసిక వేదనకు గురిచేస్తోంది.

**మౌన ముద్రలో దేవస్థానం యంత్రాంగం:**

దేవాలయ పవిత్రతను కాపాడాల్సిన కార్యనిర్వహణాధికారి తన కళ్ల ముందే ఇంతటి అసభ్యకర ఘటన జరిగినా పోలీసులకు ఫిర్యాదు చేయకపోవడం శోచనీయం. గతంలో అన్నవరం దేవస్థానంలో చిన్నపాటి పొరపాట్లకే అర్చకులను విధుల నుంచి తొలగించిన దేవాదాయ శాఖ, ఇక్కడ కుల దూషణలకు పాల్పడిన వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని భక్తులు ప్రశ్నిస్తున్నారు.

**ఉప ముఖ్యమంత్రి జోక్యం కోరుతున్న బాధితుడు:**

సనాతన ధర్మాన్ని గౌరవించే, సామాజిక న్యాయం కోసం నిలబడే పవన్ కళ్యాణ్ సొంత నియోజకవర్గంలోనే ఇలాంటి అరాచకం జరగడం విడ్డూరం. గతంలో రాజకీయ దూషణల విషయంలో మెరుపువేగంతో స్పందించి అరెస్టులు చేసిన పోలీసులు, ఇప్పుడు ఒక దళిత యువకుడి విషయంలో ఎందుకు తాత్సారం చేస్తున్నారని దళిత సంఘాలు నిలదీస్తున్నాయి. రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిందితులపై తక్షణమే కఠిన చట్టాల కింద కేసు నమోదు చేయాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఈ విషయంలో స్వయంగా జోక్యం చేసుకుని బాధిత విలేకరికి అండగా నిలవాలని దళిత వర్గాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నాయి.

**పోలీసుల వివరణ:**

ఈ ఘటనపై పిఠాపురం పట్టణ ఎస్సై వి.మణికుమార్ వివరణ ఇస్తూ.. "బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆలయంలో జరిగిన సంఘటన వీడియోలను పరిశీలించాము. ప్రాథమిక దర్యాప్తు కొనసాగుతోంది. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరలోనే సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేస్తాము" అని తెలిపారు.

### శంఖవరం మండల అక్రమ మైనింగుపై

# మేకల కృష్ణ ఫిర్యాదు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం లోని వివిధ గ్రామాల్లోని కొండలు, గుట్టలు, మెట్టల్లోని ప్రభుత్వ, ప్రైవేటు భూముల నుంచి గ్రావెల్, మట్టి, రాయి ఆక్రమ తవ్వకాలపై న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయాధికారులకు సామాజిక సేవాకర్త మేకల కృష్ణ ఫిర్యాదు చేశారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం పెదమల్లాపురం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల ఆవరణలో శంఖవరం మండల ఉప ప్రణాళికా ప్రాంతంలోని వేళంగి, పెదమల్లాపురం, గౌరంపేట గిరిజన పంచాయతీల్లోని 19 గిరిజన గ్రామాల ప్రజలకు ప్రత్యేక గిరిజన న్యాయ విజ్ఞాన అవగాహనా సదస్సును శనివారం విజయవంతంగా నిర్వహించారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మండల న్యాయ సేవాధికార సంస్థల సంయుక్త సంరక్షణలో ప్రత్తిపాడు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో గిరిజన హక్కుల రక్షణ, అమలు పథకం-2015, జాగృతి పథకం-2025 ప్రకారం గిరిజనుల్లో చట్టపరమైన అక్షరాస్యతను పెంపొందించడం, సాధికారతను పెంచడం లక్ష్యంగా ప్రత్యేకంగా రూపొందించిన కార్యక్రమ విధి విధానాల అమలులో భాగంగా ఈ సదస్సును నిర్వహించారు. ఈ న్యాయ విజ్ఞాన సదస్సుకు విచ్చేసిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రిన్సిపాల్, సెషన్ జడ్జి చంద్రమౌళీశ్వరి, ప్రత్తిపాడు కోర్టు పస్టుక్లాసు మెజిస్ట్రేట్ లంక గోపినాథ్ లకు సంయుక్తంగా మేకల కృష్ణ లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసారు. ఈ అక్రమమైనింగ్ పై తాను న్యాయ పోరాటం చేసైతూ ఇప్పటికే పలు శాఖల ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి ఆ అధికారులు ఏ విధమైన చర్యలు తీసుకోలేదని ఆయన తన ఫిర్యాదులో తెలిపారు. ఈ విషయమై ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేయడానికి అవసరమయ్యే వేలాది రూపాయలు తన వద్ద లేవని ధర్మమూర్తులకు మేకల కృష్ణ వివరించారు. అందువల్ల తమ న్యాయ సేవాధికార సంస్థ తరపున ఈ ఫిర్యాదు వ్యాజ్యాన్ని స్వీకరించాలని కోరారు. మైనింగ్ అక్రమ తవ్వకందారులపైన వారికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ సహకరిస్తూన్న అధికారులపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవలసినదిగా న్యాయమూర్తులకు మేకల కృష్ణ ఫిర్యాదు చేశారు.

### మరణించిన మహిళ కుటుంబానికి

# 'సత్యం వాసంశెట్టి ఫౌండేషన్' అండ

### రూ. 10 వేలు ఆర్థిక సహాయం, పెద్ద కార్యం ఖర్చులకు హామీ



**కె.గంగవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** క్యాన్సర్ వ్యాధితో అకాల మరణం చెందిన ఒక మహిళ కుటుంబానికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టి సత్యం అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించారు. ఆమె పెద్ద కార్యం కు అయ్యే మొత్తం ఖర్చులు భరిస్తానని హామీ ఇచ్చారు. వివరాల్లోకెలితే కె గంగవరం మండలం కుందూరు గ్రామానికి చెందిన కాగాడ బుజ్జమ్మ తీవ్ర అనారోగ్యంతో మృతి చెందారు. ఈమెకు ముగ్గురు ఆడపిల్లలు, ఒక అబ్బాయి ఉన్నారు. పిల్లలు చిన్న వయసులోనే ఉన్నప్పుడే భర్త బుజ్జమ్మను వదిలి వెళ్ళిపోయాడు. ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఆమె కష్టంతో పిల్లలను పెంచుతూ ఇప్పటివరకు జీవనం సాగించింది. గడిచిన రెండు సంవత్సరాల నుంచి ఈమెకు క్యాన్సర్ వ్యాధి రావడంతో ఆరోగ్యం క్షీణించి ఈ రోజు మరణించారు. ఈ నిరుపేద దళిత కుటుంబం దీన, ఆర్థిక స్థితిని స్థానిక నాయకులు సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంకు వివరించారు. వెంటనే స్పందించిన వాసంశెట్టి సత్యం తక్షణసాయంగా రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందించారు. అలాగే పెద్ద కార్యం రోజున అయ్యే ఖర్చు అంతా సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ నుంచి భరిస్తానని హామీ ఇచ్చి ధైర్యం, భరోసా కల్పించారు. నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన సత్యం వాసంశెట్టి ఫౌండేషన్‌కు బుజ్జమ్మ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, కూటమి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

### పెద్దాపురం డివిజన్లో నెల రోజులపాటు

# సెక్షన్ 30 అమలు

### అతిక్రమిస్తే కఠిన చర్యలు : డిఎస్పీ డి.శ్రీహరిరాజు




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా పెద్దాపురం రెవెన్యూ సబ్ డివిజన్ పరిధిలో 2 తేది నుండి మార్చి 3వ తేదీ వరకూ సెక్షన్ 30 పోలీస్ యాక్టను అమలు చేస్తున్నామని, అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలను తీసుకుంటామని పెద్దాపురం డిఎస్పీ డి.శ్రీహరిరాజు సోమవారం సామాజిక మాధ్యమాల వేదికగా ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దాపురం సబ్ డివిజన్లోని పెద్దాపురం, సామర్లకోట, జగ్గంపేట, గండేపల్లి, కిర్లంపూడి, ప్రత్తిపాడు, ఏలేశ్వరం, అన్నవరం, రౌతులపూడి, తుని టౌన్, తుని రూరల్, తొండంగి, కోటనందూరు పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో సెక్షన్ 30 అమలు విధింపు వర్తిస్తుందని ఆయన వెల్లడించారు. ఈ ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పోలీసు శాఖ నుంచి ముందస్తుగా ఎటువంటి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడానికి వీల్లేదని ఖండించారు. ఒక వేళ అటువంటివి జరపడానికి అవసరం అయితే పెద్దాపురం పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయం నుంచి ముందుగా అనుమతి పొందవలసి ఉంటుందని, ఈ విషయంలో చట్ట పరిధిని అతిక్రమిస్తే కఠిన చర్యలను తీసుకుంటాని పెద్దాపురం డీఎస్పీ. డి.శ్రీహరిరాజు ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.

**పెద్దాపురం డిఎస్పీ వివరణ...**

ఈ విషయమై పెద్దాపురం డిఎస్పీ డి.శ్రీహరిరాజును సాయంత్రం 5.25 గంటలకు చరవాణీలో "విశ్వం వాయిస్" విలేఖరి జక్కల నాగసత్యనారాయణ వివరణ కోరగా సెక్షన్ 30 అమలులో ఉన్న విషయం నిజమే అన్నారు. సర్వ సాధారణంగా ఈ సెక్షన్ ఎప్పుడూ అమలులోనే ఉంటుందని, కొత్తగా అమలు చేస్తున్నది కాదని, ఈ సెక్షన్ జిల్లా అంతటా అమలులో ఉందని, కొన్ని ప్రత్యేక పరిస్థితుల నేపథ్యంలో మరో మారు తాజాగా ప్రకటించా మన్నారు. రాష్ట్రంలోనూ, జిల్లాలోనూ అధికార తెలుగు దేశం పార్టీ, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీల మధ్య పరస్పరం నెలకొన్న తాజా రాజకీయ పరిణామాలు, ఉద్రిక్తత పరిస్థితుల మధ్య పౌరులను మరో మారు అప్రమత్తం, జాగరూకులను చేసేందుకే సెక్షన్ 30 అమలులో ఉన్న విషయం ప్రముఖంగా తెరపైకి వచ్చింది.

# దేవాలయాల ఉద్ధరణా నిధులు మంజూరుకు కృతజ్ఞతలు



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ సంస్థ శ్రీవాణి ట్రస్టు ద్వారా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని వివిధ గ్రామాల్లోని దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం నిధులను మంజూరు చేసినందుకు ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు ఆమె సోమవారం మీడియా ప్రకటన విడుదల చేశారు. తన నియోజకవర్గంలోని ప్రత్తిపాడు మండలంలో వంతాడ, ఉత్తరకంచి, గోకవరం, ఒమ్మంగి, వాకపల్లి, ఏలేశ్వరం మండలంలో ఏలేశ్వరం టౌన్, లింగంపర్తి, భద్రవరం, పేరవరం, పరిమితడక, యర్రవరం, పెద్దనాపల్లి, శంఖవరం మండలంలో వేళంగి, శంఖవరం, కొంతంగి, సీతయమ్మపేట, రౌతులపూడి మండలంలో గుమ్మరేగుల, లచ్చిరెడ్డిపాలెం, గిడజాం, జల్దాం, గంగవరం, దిగువ శివాడ, ధారజగన్నా ధపురం గ్రామాల్లోని దేవాలయాల అభివృద్ధి, పునరుద్ధరణకు నిధులు మంజూరు చేసారని ఆమె వెల్లడించారు. అందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి, తిరుమల తిరుపతి దేవస్థానం చైర్మన్ బిఆర్. నాయుడుకి, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలికి ఎమ్మెల్యే హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపాను అన్నారు. మంజూరైన నిధులతో నియోజక వర్గంలోనీ ఆయా గ్రామాల్లోని ప్రాచీన, చారిత్రక దేవాలయాల అభివృద్ధికి, మౌలిక సదుపాయాల కల్పనతో పాటు భక్తులకు మరిన్ని సౌకర్యాలు కలుగ నున్నాయని ఆమె తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని పలు ఆలయాల పరిరక్షణ, అభివృద్ధికి ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ శ్రీవాణి ట్రస్టు ద్వారా నిధులు మంజూరు చేయడం ఎంతో అభినందనీయం. భవిష్యత్తులో కూడా తన ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఇదే విధంగా నిధులను మంజూరు చేస్తూ సహకారం అందిస్తుందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆకాంక్షించారు.

# పాఠశాల ఆయాల సమస్యలు పరిష్కారం కోరుతూ ధర్నా

### పెండింగ్ వేతనాలు, పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్



**కాకినాడ, కలెక్టరేట్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఏపీ పాఠశాలల శానిటేషన్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో కాకినాడ కలెక్టరేట్ వద్ద ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఆయాలు ధర్నా నిర్వహించి వినతిపత్రం జాయింట్ కలెక్టర్ అపూర్వ భారత్ గారికి అందించారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకురాలు చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ స్కూలు ఆయాలకు చెల్లించే ఆరువేల వేతనాన్ని నెలలు తరబడి బకాయి పెడితే ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. పీఎఫ్, ఈఎస్ఐ, 10 లక్షల ప్రమాద బీమా అమలు చేసి, కనీసం 26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పాఠశాల కంటింజెంట్ నిదులలో కాకుండా, నేరుగా ప్రభుత్వమే వేతనాలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శాతాన్ని బట్టి ఆయాల నియామకం చేపట్టారని, అయితే ప్రస్తుతం పని ఒత్తిడి ఆయాలపై పెరిగిందని, 50 మంది విద్యార్థులకు ఒక ఆయా చొప్పున నూతన ఆయా పోస్టులు భర్తీ చేయడం ద్వారా పని ఒత్తిడి తగ్గించాలని కోరారు. స్కూలు ఆయాలకు సంవత్సరానికి రెండు జతలు యూనిఫామ్ మంజూరు చేసి, వేసవి సెలవుల్లో పూర్తివేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శుభాషిని, జ్యోతి, లక్ష్మీ, వెంకటలక్ష్మి, మంగ, సునీత తదితరులు పాల్గొన్నారు.

### ఆటోల ద్వారా స్కూల్‌కు వచ్చే విద్యార్థులకు

# ట్రాఫిక్ నియమాలపై అవగాహన



**కాకినాడ, సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** స్కూల్‌కు ఆటోల ద్వారా రాకపోకలు సాగించే విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించేందుకు కాకినాడ ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సోమవారం కాకినాడ రామకృష్ణారావు పేటలోని రాజీవ్ గాంధీ మునిసిపల్ హైస్కూల్‌లో ఈ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం ప్రమాదకరమని తెలిపారు. ఆటోలలో వెనుక వైపు లేదా డ్రైవర్‌కు ఇరువైపులా కూర్చోవద్దని సూచించారు. ఆటో డ్రైవర్లు ప్రయాణికుల విషయంలో (3o1), స్కూల్ పిల్లల విషయంలో (6o1) పరిమితిని మించరాదని, నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జీబ్రా లైన్ లేని ప్రాంతాల్లో రోడ్డును దాటేటప్పుడు పాటించాల్సిన జాగ్రత్తలు, వివిధ ట్రాఫిక్ సంకేతాల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఈ విషయాన్ని తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్-1 సీఐ ఎన్. రమేష్, ట్రాఫిక్-1 పీసీ, ఎస్సైలు పి. కిషోర్ కుమార్, సిహెచ్ కిషోర్ కుమార్‌తో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 8న భారీ మెగా జాబ్ మేళా



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా రాజానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిబ్రవరి 8వ తేదీన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఆధ్వర్యంలో భారీ మెగా జాబ్ మేళా నిర్వహించుచున్నట్లు సీతానగరం జనసైనికులు మీడియా సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారు 60 ప్రముఖ కంపెనీలు మూడు వేల మందికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఈ మెగా జాబినాల నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10వ తరగతి,ఇంటర్, డిగ్రీ మరియు పీజీ వరకు పూర్తిచేసిన నిరుద్యోగ యువత ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిభను బట్టి ఎంపికైన వారికి ఇంటర్వ్యూ జరిగిన రోజే ఆఫర్ లెటర్ అందజేయ బడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీతానగరం సొసైటీ చైర్ పర్సన్ మట్ట వెంకటేశ్వరరావు,జనసేన పార్టీ మండల అధ్యక్షులు కారి చర్ల విజయ శంకర్,పి డబ్ల్యు వైస్ చైర్మన్ జగపతి రాజు, రఘుదేవపురం సొసైటీ చైర్ పర్సన్ కవల రంగారావు, గోకాడ సూర్యవతి, గెద్దాడ త్రిమూర్తులు, రుద్రం నాగు, ముత్యాల మహేష్, రొంగల అభిరామ్ నాయుడు, మద్దం శెట్టి వీరన్న,వాకాటి సత్తిబాబు, అంబటి రాజేష్, గట్టి సత్యనారాయణమూర్తి, పిండి వివేక్,సాంబెలకు బాలయోగి తదితరులు పాల్గొన్నారు.





భాస్కర్ నగర్ సొసైటీ

# భూ సమస్యలకు ముగింపు

### ఇది మా చిత్తశుద్ధికి ఫలితం : ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** భాస్కర్ నగర్ సొసైటీ భూముల సమస్యలకు ముగింపు లభిస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. భాస్కర్ నగర్ సొసైటీ భూముల విషయంలో అనేక అవకతవకలు జరిగాయని ఎన్నికల సమయంలో తన దృష్టికి వచ్చాయని తెలిపారు. ఆ సమయంలో కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే, భాస్కర్ నగర్ సొసైటీలోని సమస్యలన్నీ పరిష్కరిస్తానని హామీ ఇవ్వడం జరిగిందని ఆ వాగ్దానాన్ని తాను నెరవేర్చానని తెలిపారు. భాస్కర్ నగర్ సొసైటీ లే అవుట్ లోపలి సర్వే నెంబర్ కాకుండా, చుట్టుపక్కల ఉన్న సర్వే నెంబర్ 116ని అన్ ఫ్రీజ్ చేయించడం జరిగిందని, ఇది ముమ్మాటిగా కూటమి విజయమని పేర్కొన్నారు. ఇప్పుడు 116 సర్వేలో ఉన్న ప్రజలంతా స్వేచ్ఛగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చని తెలిపారు. అలాగే సొసైటీలోని మిగిలిన ప్లాట్ నెంబర్లు పై వెరిఫికేషన్ జరుగుతోందని, అది కూడా త్వరలో పూర్తి చేయించి సమస్య పరిష్కరిస్తామన్నారు. అయితే తప్పు చేసినవారిని ఎవరినీ ఉపేక్షించమని, సొసైటీ భూములు ఎవరికీ అమ్మనివి సొసైటీ లిక్విడేటర్ స్వాధీనం చేసుకుని సంబంధిత శాఖా అధికారులు ఫర్దర్ ఎంక్వైరీలు నిర్వహిస్తారని తెలిపారు. ఇదంతా శాసనసభ్యుడిగా తాను సాధించిన విజయం తన చిత్తశుద్ధికి నిదర్శనం అని పేర్కొన్నారు. ఏ పార్టీ వాళ్ళైనా, ఎవరినీ వదిలిపెట్టమన్నారు. ఎవరైనా తప్పులు చేశారంటే వదలమని హెచ్చరించారు. భాస్కర్ నగర్ ప్రజల విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుంది. అనుకూలంగా పని చేస్తుందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు.

# పోలీస్ పిజిఆర్ఎస్‌లో 39 ఫిర్యాదులు స్వీకరణ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న"ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం",(పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని సోమవారం ఉదయం తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయం లో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి.నరసింహ కిషోర్ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చారు. ఈ సందర్భంగా పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెసెల్ సిస్టం"కార్యక్రమానికి 39 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది.

# రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది

### మాజీ మంత్రి జోగి రమేష్‌పై దాడి అమానుషం - మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్‌పై అక్రమంగా 13 కేసులు ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతున్న కూటమి ప్రభుత్వం - జోగి, అంబటిపై దాడిని ఖండిస్తున్నాం - బీసీ యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శరత్ కుమార్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ మంత్రి, బీసీ నాయకులు జోగి రమేష్‌పై దాడి అమానుషమని, రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోంది బీసీ యువసేన వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శరత్ కుమార్ విమర్శించారు. సోమవారం రాజమహేంద్రవరంలోని జాగృతి బ్లడ్ బ్యాంక్ వద్ద ఏర్పాటు చేసిన పూలే విగ్రహం వద్ద ఆయనకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎస్సీ ఎస్టీ బీసీలపై దాడులు ఎక్కువ అయ్యాయని అన్నారు. బీసీలను కూటమి ప్రభుత్వం ఓటు బ్యాంకుగా మాత్రమే ఉపయోగించు కొని వారిపై దాడులకు పాల్పడుతుందని అన్నారు. ఎన్నికలలో బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని పేర్కొన్నారు. కూటమి పాలల్లో 2024 లో పిఠాపురంలో ఎస్సీలపై దాడులు జరిగాయని, 2025లో బీసీవై పార్టీ నాయకులు బోడె రామచంద్రరావు పర్యటనను అడుగడుగున అడ్డుకున్నారని అన్నారు. ప్రస్తుతం బీసీ నాయకులపై పోలీసుల ఎదుట దాడులు జరుగుతున్న పట్టించు కోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతుందని ఆంధ్ర ప్రదేశ్ మరో బీహార్ రాష్ట్రంలో తయారయిందని విమర్శించారు. బీసీలకు న్యాయం జరగడం లేదని ఉన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలు అక్రమాలపై ప్రశ్నించిన రాజమహేంద్రవరం మాజీ ఎంపీ మార్గాన్ని భరత్ రామ్ పై అక్రమంగా 13 కేసులు కట్టారని అన్నారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన నిరసనకు మద్దతు ఇచ్చినందుకు భరత్ రామ్ పై మరో కేసు కట్టారని అన్నారు. ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు కడతారా అని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బీసీ లకు ప్రాధాన్యత ఇస్తామంటూనే ద్రోహానికి పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో రావణ కాష్ట ఇలాగే కొనసాగితే 2029లో ఎస్సీ బీసీలు కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. భవిష్యత్తులో ఎస్సీలను కలుపుకొని బీసీలు ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీసీ యువసేన నాయకులు వానపల్లి వెంకటేష్,బొట్టు శ్రీను,రవి, మైనార్టీ నాయకులు షరీఫ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రౌతు తాతాలు 45వ వర్ధంతి

### నివాళులర్పించిన కుటుంబ సభ్యులు - జట్టు కార్మికులకు భోజనాలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రంభ ఊర్వసి, మేనక థియేటర్ల అధినేత,ప్రముఖ వ్యాపారి రౌతు తాతాలు 45 వ వర్ధంతి కార్యక్రమం సోమవారం ఊర్వసి థియేటర్ కాంప్లెక్స్‌లో కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. మాజీ ఎమ్మెల్యే,టీటీడీ బోర్డు మాజీ సభ్యులు, రుడా మాజీ చైర్మన్, రౌతు సూర్య ప్రకాశరావు,ఆయన సోదరులు,కుటుంబ సభ్యులు స్వర్గీయ రౌతు తాతాలు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.అనంతరం జట్టు కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రౌతు వెంకట అప్పారావు, రౌతు శ్రీనివాసరావు, రౌతు సూర్య వరుణ్, రౌతు కిరణ్, యియ్యపు మాధవ్, రౌతు రవీంద్ర, యియ్యపు మురళీధర్, రుంకాని భాస్కర్ రామ్, సంతాని గిరి, మాజీ కార్పొరేటర్ వాకచర్ల కృష్ణ, నీలపాల తమ్మారావు,నీలం గణపతి, పెదిరెడ్ల శ్రీనివాస్, రాజు, గాదాల శ్రీను, తలువూరి ప్రసాద్, అందనాపల్లి సత్యనారాయణ, కంది రాఘవ, తదితరులు పాల్గొన్నారు.

# జగన్,అంబటికి గోనిగుంట్ల కోటేశ్వరరావు క్షమాపణ చెప్పాలి

### వైకాపా వికలాంగుల సెల్ జిల్లా అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్ డిమాండ్



**ధవలేశ్వరం, విశ్వం వాయిస్ న్యూస్ :** గోనిగుంట్ల కోటేశ్వరరావు అంబటి రాంబాబుకు జగన్మోహన్ రెడ్డికి బహిరంగ క్షమాపణ చెప్పాలి అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల సెల్ జిల్లా అధ్యక్షుడు ముత్యాల పోసి కుమార్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆదివారం మాజీ మంత్రి అంబటి రాంబాబుపై మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పై దివ్యాంగుల కార్పొరేషన్ మాజీ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు చేసిన వ్యాఖ్యలు సభ్య సమాజం తలదించుకునే విధంగా ఉన్నాయని ముత్యాల పోసి కుమార్ అన్నారు.అరేయ్.. తురే..అంటూ అలాగే కొన్ని చెప్పలేని పదాలను గోనుగుంట్ల కోటేశ్వరరావు అంబటి రాంబాబు పై చేసిన వ్యాఖ్యలు చాలా జుగుప్సాకారంగా ఉన్నాయని ఆయన వెంటనే ఆ వ్యాఖ్యలను వెనక తీసుకుని వైయస్ జగన్మోహన్ రెడ్డికి. అంబటి రాంబాబుకి బహిరంగ క్షమాపణ చెప్పాలని పోసి కుమార్ డిమాండ్ చేశారు. ఈ నాడు దివ్యాంగుల పెన్షన్ పెంపు కూటమి ప్రభుత్వ ఘనత కాదని అది కేవలం మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పోరాట ఫలితమే పోసి కుమార్ అన్నారు.

ప్రెస్ క్లబ్ సమస్యలపై

# అధికారులను కలిసిన జర్నలిస్ట్ జేఏసీ సభ్యులు

## అధికారుల నుంచి సానుకూల స్పందన!





**రాజమహేంద్రవరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలం ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిరంతరం వార్తా ప్రపంచంలో శ్రమించే జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా జర్నలిస్ట్ జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) ఏర్పడి నడుంకట్టింది. సోమవారం ఉదయం రాజమహేంద్రవరం రూరల్ బొమ్మూరు కలెక్టరేట్ కార్యాలయంలో జేఏసీ సభ్యులు డీఆర్వో, డీసీఓ లను కలిసి తమ డిమాండ్లపై అధికారులను కలిసి వివరించారు.ఈ నేపథ్యంలో జర్నలిస్టులు అడిగిన వివరాలకు వివరణ తెలుపుతూ.. దీనికి సంబంధించిన ఫైల్ సిద్ధంగా కలెక్టర్ వారి పేషీ లో ఉంది అని డీఆర్వో సానుకూలంగా స్పందించారు.జిల్లా కలెక్టర్ ప్రస్తుతం విధుల్లో చేరినప్పటికీ, అనివార్య కారణాల వల్ల అందుబాటులో లేరని, మంగళవారం ఉదయం నుంచి ఆమె విధులకు హాజరవుతారని తెలిపారు. జర్నలిస్టుల సమస్యలకు సంబంధించిన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తామని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా, డీసీఓ మాట్లాడుతూ జర్నలిస్టులకు సంబంధించిన ఫైల్ ఇప్పటికే పూర్తి స్థాయిలో సిద్ధమైందని స్పష్టం చేశారు.మీ ఫైల్ మా దగ్గర సిద్ధంగా ఉంది. మేడమ్ (కలెక్టర్) రాగానే వారి ముందు ఉంచుతాము. మీరు కోరిన అంశాలను, చెప్పవలసిన విన్నపాలను వారికి వివరించి సానుకూల నిర్ణయం వచ్చేలా చూస్తాం. ఈ సానుకూలత సమాధానం పట్ల జేఏసీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

# సెస్ తగ్గింపుపై రైతుల హర్షం

### కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం ముగ్గళ్ళ గ్రామంలోని తెదేపా కన్వీనర్ గెద్దం తిమ్మారావు నివాసం నందు పొగాకు రైతులు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పొగాకు రైతులు ఓబులనేని కృష్ణ చైతన్య, గెద్దం తిమ్మారావు, కాట్రగడ్డ సత్యనారాయణ, రాపాక వెంకటలక్ష్మి మాట్లాడుతూ రాజమహేంద్రవరం పార్లమెంట్ నియోజకవర్గంలోని ఎఫ్‌సీవీ పొగాకు రైతులు తీవ్ర ఆందోళనకు గురిఅవుతున్న దృష్ట్యా సిగరెట్లపై 73 శాతం ఎక్సైజ్ సుంకం పెంపు కారణంగా వేలాది మంది రైతులు, వ్యవసాయ కార్మికులు,మహిళా కార్మికుల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఇదే విషయమై స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ,రుడాచైర్మన్ బొడ్డు వెంకట రమణ చౌదరి,బిజెపి కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరి దృష్టికి తీసుకెళ్ళగా సమస్యను రాజమహేంద్రవరం ఎంపి దగ్గుపాటి పురంధేశ్వరి దృష్టిలో పెట్టడంతో వెంటనే స్పందించిన ఎంపి పురంధేశ్వరి కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తో పొగాకు రైతుల సమావేశం ఏర్పాటు చేశారని ముగ్గళ్ళ గ్రామ పొగాకు రైతులు తెలిపారు. ఈ అధిక పన్ను విధానం వల్ల రైతులకు లభించే ధరలు భారీగా పడిపోవడంతో పాటు అక్రమ స్మగ్లింగ్ వ్యాపారానికి ప్రోత్సాహం కలిగే విధంగా నేడు పరిస్థితి ఉందిని కేంద్ర మంత్రి దృష్టిలో పెట్టామని వారు అన్నారు. ప్రత్యేక అవసరాల కోసం సెస్ 18% పన్నులు ముడి సరకు మీదవిధిస్తే లక్షకు 18,000 వేల రూపాయల పొగాకు రైతులు నష్టపోయే పరిస్థితి ఉందని ఆర్థిక మంత్రి దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్ళామన్నారు. దాంతో వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి రైతుల మీద పడకుండా ప్రత్యేక గజిట్ నోటిఫికేషన్‌తో 18% సెస్ పన్ను తొలగించారని, దీని వలన రాష్ట్ర వ్యాప్తంగా 20 లక్షల మంది పొగాకు రైతుల కుటుంబాలకు ప్రయోజనం చేకూరిందని వారన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ తో పాటు కర్ణాటక రాష్ట్రపొగాకు రైతులు లబ్ధి పొందుతున్నారని ఈ సందర్భంగా పొగాకు రైతులు తెలిపారు. ఈసందర్భంగా ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి,కేంద్ర మంత్రి నిర్మలసీతారామన్, స్థానిక ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొగాకు రైతుల చైర్మన్ కాట్రగడ్డ సత్యనారాయణ, గెద్దం తిమ్మారావు, రాపాక వెంకటలక్ష్మి, గూడపాటి జయరాం, గెద్దం రామారావు, బిక్కిన సతీష్, మట్టాడి వెంకటరమణ, వాకలపూడి సత్యనారాయణ, గారపాటి సత్యనారాయణ తదితరులు పొగాకు రైతులు పాల్గొన్నారు.

విశ్వకర్మ యోజన పథకం ద్వారా

# వాషింగ్ మెషీన్‌ల పంపిణీ

### రజకులకు 33 వాషింగ్ మెషీన్‌లు పంపిణీ చేసిన పోస్టాఫీసు సిబ్బంది



**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా చేతివృత్తులే ప్రధాన జీవనోపాధిగా జీవిస్తున్న వారికి చేయూత నందించడంలో భాగంగా మండలం లోని రజక సామాజిక వర్గానికి చెందిన పలువురికి పోస్ట్ ఆఫీస్ సిబ్బంది ద్వారా సోమవారం వాషింగ్ మిషన్‌లు అందించినట్లు రాయవరం సబ్ పోస్ట్ మాస్టర్ బిల్లకుర్తి నాగేశ్వరరావు పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా, మండల కేంద్రమైన రాయవరంలో ఏర్పాటు చేసిన కార్యక్రమం ద్వారా నాగేశ్వరరావు వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా 33 వాషింగ్ మెషిన్ లు పోస్ట్ ఆఫీస్ కార్యాలయ సిబ్బంది ద్వారా లబ్ధిదారులకు అందించామన్నారు. వెదురుపాక 6, రాయవరం 4, కొమరిపాలెం 18, లొల్ల 3, కొప్పవరం గ్రామంలో 2 వాషింగ్ మెషీన్ లను దోబిలకు అందించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ అసిస్టెంట్ ఎమ్. వినాయక్, కార్యాలయ సిబ్బంది కె.సునీత, వై.విజయలక్ష్మి, కె.బాలతేజ, జివివి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు మేలు..

# పేద వర్గాలకు ఒరిగింది లేదు

### నాలుగు లేబర్ కోడ్స్, వ్యవసాయ వ్యతిరేక చట్టాలపై రాష్ట్ర సదస్సు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన కార్మిక హక్కులను కాలరాసే నాలుగు లేబర్ కోడ్స్, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం రాజమహేంద్ర వరం స్థానిక కామ్రేడ్ మావోభవన్‌లో రాష్ట్ర సదస్సు జరిగింది. ఈ సదస్సుకు పార్టీ రాష్ట్ర నాయకులు ఎస్. కిరణ్ కుమార్ అధ్యక్షత వహించారు. కేంద్ర బడ్జెట్ కార్పొరేట్లకు మేలు తప్ప పేద వర్గాలకు ఒరిగిందేమీ లేదు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్స్, రైతు వ్యతిరేక నల్ల చట్టాల రద్దుకై పోరాడుదాం పి.టాన్యా, సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కేంద్ర నాయకులు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టిన 2026-27 బడ్జెట్ కార్పొరేట్లకు వరాల జల్లు తప్ప పేద వర్గాలకు ఒరిగిందేమీ లేదని సీపీఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ కేంద్ర నాయకులు విమర్శించారు. ఈ సదస్సుకు ముఖ్య వక్తగా హాజరైన టాన్యా మాట్లాడుతూ కేంద్రంలో మోదీ ప్రభుత్వం బడా కార్పోరేట్ సంస్థలకు మేలు చేసే విధానాలను అమలు చేస్తున్నాయని, దేశ సంపదను, వ్యవసాయ భూములను కారు చౌకగా కట్టబెడుతుందని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. 8 గంటల పని విధానానికి, కనీస వేతనానికి, మహిళా కార్మికుల భద్రతకు, సంఘం పెట్టుకునే హక్కుకు ముప్పు ఏర్పడుతుందని, కార్మికులను వెట్టి బానిసలుగా మారుస్తుందని దుయ్యబట్టారు. నూటికి 60 శాతం మందికి పైగా ఆధారపడి జీవిస్తున్న వ్యవసాయ రంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెడుతున్నారని, సామ్రాజ్యవాద, కార్పోరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని విమర్శించారు. సీపీఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఎం రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు కార్మిక వర్గాన్ని తీవ్రంగా సంక్షోభంలోకి నెడుతున్నాయని అన్నారు. కార్మిక చట్టాలను కాలరాస్తూ కార్మిక శ్రమని బడా కార్పొరేట్లకు దోచి పెడుతున్నాయని అన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వ్యవహరిస్తున్న తీరుపై మోదీ ప్రభుత్వం మెతకగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఈ సదస్సులో పార్టీ రాష్ట్ర నాయకులు, అఖిల భారత రైతు-కూలీ సంఘం (ఏఐకెఎంఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు.గనిరాజు, సీపీఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వరరావు, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వి చిట్టిబాబు, పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి అనసూయ, పార్టీ జిల్లా నాయకులు కె. దూలన్న, అరుణోదయ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి భీమశంకర్, ఐఎఫ్ టీయు రాష్ట్ర నాయకులు సూరిబాబు,రాజశేఖర్ తదితరులు ప్రసంగించారు. అధిక సంఖ్యలో పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేరవరం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** పేరవరం గ్రామంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. సుమారు 700 మందికి పైగా ప్రజలు హాజరై వివిధ వైద్య సేవలను వినియోగించుకున్నారు. హాజరైన ప్రతి ఒక్కరికీ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆత్రేయపురం ఎంపీపీ కుండా అన్నపూర్ణ, పేరవరం గ్రామ పెద్దలు ముళ్ళపూడి సత్యనారాయణ, ముళ్ళపూడి భాస్కరరావు, పితాల కృపావరం, ఇతర గ్రామ పెద్దలు హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు. రాజమండ్రికి చెందిన కెఎస్ఆర్ హాస్పిటల్ వ్యవస్థాపకులు కొమ్మ శ్రీనివాసరావు, మేనేజింగ్ డైరెక్టర్ కొమ్మ ఉజ్వల్ ఈ శిబిరానికి ప్రత్యేకంగా హాజరై తమ మద్దతు తెలిపారు. ఈ శిబిరంలో డా. కొమ్మ సుష్మిత, డాక్టర్ గీత శ్రవణ్, డాక్టర్ సత్తి రవికాంత్, డాక్టర్ లంక శ్రావణి, డాక్టర్ పవన్ కిశోర్ పోతుల, డాక్టర్ ఆరతి చీకట్ల, డాక్టర్ రామ్ గోపాల్ తేజ తదితర ప్రముఖ వైద్యులు సేవలందించారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, ఈసిజి వంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్య సలహాలు ఇచ్చి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరాన్ని యడ్ల జాన్, తులురి సందీప్ సంయుక్తంగా నిర్వహించారు, గ్రామ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని నిర్వాహకులు తెలిపారు.

# అర్తమూరులో సిసి రోడ్లు, డ్రైనేజీల భూమి పూజ

### ఎమ్మెల్యే వేగుళ్ళకు ఘన సత్కారం



**మండపేట, విశ్వంవాయిస్ న్యూస్ :** మండపేట మండలం అర్తమూరు గ్రామంలో సోమవారం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. సీసీ రోడ్లు, డ్రైనేజీల పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆ గ్రామ కూటమి నాయకులు ఆధ్వర్యంలో మండపేట నియోజకవర్గాన్ని తూర్పుగోదావరి జిల్లాలో కలిపినందుకు గాను ఎమ్మెల్యే వేగుళ్ళ ను ఘనంగా సత్కరించారు. కిరీటం, ప్రత్యేకంగా చేయించిన జీడిపప్పు దండ, దుశ్శాలువాలు, పూల బొకే లతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నల్లమిల్లి వీర్రెడ్డి, పడాల సుబ్బారెడ్డి, పడాల రామకృష్ణారెడ్డి, చిర్ల రామన్నకాపు, చిర్ల వెంకట రెడ్డి, మండపేట మండల టీడీపీ అధ్యక్షులు కర్రి తాతరావు, మాజీ అధ్యక్షులు యరగతపు బాబ్జి, ఇప్పన పాడు సర్పంచ్ కుంచె దుర్గా ప్రసాద్, చిర్ల ఆదిరెడ్డి, తాడి బొజ్జిరెడ్డి, తాడి నాగలక్ష్మి, ఎంపిటిసి తేతల అనిత కళ్యాణి, తేతల వెంకటరెడ్డి, చిర్ల చంద్రారెడ్డి, మేడపాటి వీర్రాఘవరెడ్డి, ఉప సర్పంచ్ కర్రి సత్యనారాయణరెడ్డి, చిర్ల వీర్రాఘవరెడ్డి, చిర్ల శ్రీనివాసరెడ్డి, చిర్ల రామచంద్రారెడ్డి, దేవు సుమలత, నార్కెడిమిల్లి కనక మహాలక్ష్మి దేవి, పట్నాల సత్యనారాయణ, పిల్లా తాతాలు, పెనుమత్స వెంకటవర్మ రాజు, వల్లూరి వీరవెంకట సత్యనారాయణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

### లోక్‌సభలో దుమారం రేపిన

# రాహుల్ గాంధీ వ్యాఖ్యలు..

## రాహుల్ ప్రసంగాన్ని అడ్డుకున్న బీజేపీ సభ్యులు




చైనాతో సరిహద్దు వివాదంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై రచ్చ రాజుకుంది. బీజేపీ సభ్యుల నినాదాల మధ్య రాహుల్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. రిటైర్డ్ ఆర్మీ చీఫ్ జనరల్ నరవణే రాసిన పుస్తకంలోని వ్యాఖ్యలను రాహుల్‌ప ప్రస్తావించడాన్ని కేంద్రం తప్పుపట్టింది. దేశాన్ని , సైన్యాన్ని రాహుల్ పదేపదే అవమానిస్తున్నారని మండిపడ్డారు. స్పీకర్ కూడా రాహుల్ తీరును తప్పుపట్టారు. చైనాతో సరిహద్దు వివాదంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై రచ్చ రాజుకుంది. బీజేపీ సభ్యుల నినాదాల మధ్య రాహుల్ తన ప్రసంగాన్ని కొనసాగించారు. రిటైర్డ్ ఆర్మీ చీఫ్ జనరల్ నరవణే రాసిన పుస్తకంలోని వ్యాఖ్యలను రాహుల్‌ప ప్రస్తావించడాన్ని కేంద్రం తప్పుపట్టింది. దేశాన్ని , సైన్యాన్ని రాహుల్ పదేపదే అవమానిస్తున్నారని మండిపడ్డారు. స్పీకర్ కూడా రాహుల్ తీరును తప్పుపట్టారు. సభ నియామాలను రాహుల్ ఉల్లంఘిస్తున్నారని అన్నారు. ఫిబ్రవరి 2, 2026న లోక్‌సభ బడ్జెట్ సమావేశంలో రాహుల్ గాంధీ రాష్ట్రపతి ప్రసంగంపై చర్చిస్తున్నప్పుడు డోక్లాం గురించి ప్రస్తావించారు. ఆయన ప్రకటన పార్లమెంటులో తీవ్ర గందరగోళానికి దారితీసింది. రాహుల్ గాంధీ డోక్లాం గురించి చర్చించడం ప్రారంభించిన వెంటనే, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోంమంత్రి అమిత్ షా, పార్లమెంటు వ్యవహారాల మంత్రి కికిరణ్ రిజిజు లేచి నిలబడి ఆయన ప్రసంగానికి అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి ప్రసంగంలో ఈ అంశాలు ప్రస్తావించడంలేదని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ పార్లమెంటులో డోక్లాం, చైనా గురించి ప్రస్తావించినప్పుడు, రాజ్‌నాథ్ సింగ్ ఆయన ప్రకటనకు నిరసన తెలిపారు. రాహుల్ గాంధీ మాజీ ఆర్మీ చీఫ్ నరవాణే రాసిన చైనా, డోక్లాం గురించి రాసిన పుస్తకం గురించి ప్రస్తావించాలనుకున్నారు. అయితే, రాజ్‌నాథ్ సింగ్ సహా ఇతర కేంద్ర మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేస్తూ, తాము ప్రస్తావిస్తున్న పుస్తకం ఎప్పుడూ ప్రచురిం చలేదని అన్నారు. ఆయన ప్రస్తావన తప్పు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా రాహుల్ గాంధీ ప్రసంగాన్ని అడ్డుకుంటూ, ప్రచురించని పుస్తకాన్ని పార్లమెంటులో చర్చించలేమని అన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా రాహుల్ గాంధీపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, ఆ పుస్తకం ప్రచురించిందో లేదో ఆయన వెల్లడించాలని అన్నారు. ఆ తర్వాత రాజ్‌నాథ్ సింగ్ రాహుల్ గాంధీని లక్ష్యంగా చేసుకుని, "సభను తప్పుదారి పట్టించడానికి ప్రయత్నించవద్దు. ఇక్కడ అనవసరమైన వ్యాఖ్యలు చేయవద్దు" అని సూచించారు.

**రాహుల్‌కు మద్దతుగా నిలిచిన అఖిలేష్ యాదవ్**

సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ అఖిలేష్ యాదవ్ లేచి నిలబడి రాహుల్‌కు మద్దతుగా ప్రకటన చేశారు. రాహుల్‌ను ఆ పుస్తకంపై మాట్లాడటానికి అనుమతించాలని ఆయన లోక్‌సభ స్పీకర్‌ను కోరారు. చైనా అంశం సున్నితమైనది. కానీ స్పీకర్ రాహుల్‌తో మాట్లాడుతూ, ఆయన సభ మర్యాదను ఉల్లంఘిస్తున్నారని అన్నారు. అధికారపక్షా లను లక్ష్యంగా చేసుకుని రాహుల్ మాట్లాడుతూ, "వారు పుస్తకానికి భయపడు తున్నారు. వారు భయపడకపోతే, నన్ను చదవనివ్వండి" అని అన్నారు. ఇదిలా ఉండగా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ, సభ నిబంధనల ప్రకారం నడుస్తుందని అన్నారు. నరవణే పుస్తకంలో తప్పుడు వాదనలు ఉన్నాయని, అందుకే ఆ పుస్తకాన్ని ప్రచురించడానికి అనుమతించలేదని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ఇప్పుడు రాహుల్ అదే పుస్తకాన్ని చదువుతున్నాడు, అది తప్పు అని రాజ్‌నాథ్ సింగ్ తేల్చి చెప్పారు.

# జమ్మూకశ్మీర్‌లో ఒక్కసారిగా భూకంపం..



జమ్మూకశ్మీర్‌లో స్వల్ప భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై ఇది 4.8గా నమోదవ్వగా.. ఎలాంటి ప్రాణ, ఆస్తి నష్టం జరక్కపోవడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. శ్రీనగర్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు చెబుతుండగా.. అటు పాకిస్తాన్‌లోని పలు ప్రాంతాల్లో కూడా భూమి కంపించినట్లు తెలుస్తోంది. జమ్మూకాశ్మీర్‌లో ఒక్కసారిగా భూప్రకంపనలు చెలరేగాయి. సోమవారం ఉదయం ఐదున్నర గంటల సమయంలో భూకంపం సంభవించింది. భూకంపం తీవ్రత రిక్టర్ స్కేలుపై 4.8గా నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. శ్రీనగర్ సమీపంలోని బుడ్గామ్ జిల్లాలో ఈ భూకంప కేంద్రాన్ని అధికారులు గుర్తించారు. శ్రీనగర్, పుల్వామా, షోపియాన్, బారాముల్లా ప్రాంతాల్లో భూమి కంపించడంతో ప్రజలు భయంతో ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. మళ్ళీ ప్రకంపనలు వస్తాయేమో అనే భయంతో ప్రజలు రోడ్ల మీదనే ఉండిపోయారు. నేషనల్ సెంటర్ ఆఫ్ సీస్మోలజీ ప్రకారం.. భూకంపం 10 కిలోమీటర్ల లోతులో చెలరేగిన్లు వెల్లడైంది. పట్టన్ ప్రాంతంలో భూకంప కేంద్రం ఉన్నట్లు తెలుస్తోంది. అటు పాకిస్తాన్‌లోని పలు ప్రాంతాల్లో కూడా భూమి స్వల్పంగా కంపించినట్లు అంతర్జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఎన్‌సిఎస్ వివరాల ప్రకారం.. భూకంప కేంద్ర ప్రాంతం గుల్మార్గ్‌కు దగ్గరగా, శ్రీనగర్‌కు పశ్చిమాన రిఫరెన్స్ పాయింట్లను ఉపయోగిస్తోంది. ఈ ప్రదేశం పహల్గామ్‌కు పశ్చిమాన 84 కి.మీ దూరంలో, కార్గిల్‌కు పశ్చిమ-నైరుతి దిశలో దాదాపు 164 కిలోమీటర్ల దూరంలో ఉందని అధికారులు చెబుతున్నారు. ఈ భూకంపం వల్ల ఎలాంటి నష్టం జరిగినట్లు ఇప్పటివరకు అధికారులు గుర్తించలేదు. కానీ సోషల్ మీడియాలో భూకంపంకు సంబంధించిన వీడియోలు వైరల్ అవుతున్నాయి. భూప్రకంపనల సమయంలో జజుబ కెమెరాలలో రికార్డయిన దృశ్యాలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. అటు సోమవారం తెల్లవారుజామున 3.30 గంటలకు అండమాన్, నికోబార్ దీవులలో 4.6 తీవ్రతతో భూకంపం సంభవించింది. ఆ తర్వాత ఐదున్నర గంటలకు జమ్మూకశ్మీర్‌లో భూమి కంపించింది. గంటల వ్యవధిలోనే రెండు ప్రాంతాల్లో భూప్రకంపనలు చెలరేగడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.

# చేపల కోసం వల వేస్తే.. బరువుగా తట్టింది..

## గట్టిగా బయటకు లాగి ఉలిక్కిపడ్డ మత్స్యకారులు..!



నది నీరు నిశ్శబ్దంగా ఉంది. చేపల కోసం మత్స్యకారులు వల విసిరారు. అకస్మాత్తుగా, వలలో చిక్కుకుంది భారీ మొసలి. ధైర్యం చేసిన యువకులు వణుకు పుట్టించే ఈ జంతువును సాధారణ చేపలాగా లాగేశారు. భయం, ఆందోళన, విచారం ఏమాత్రం లేదు. ఈ దృశ్యం అచ్చం సినిమాలోని సీన్‌ను తలపించింది. కానీ సోషల్ మీడియాలో వైరల్ అయిన భయంకరమైన దృశ్యాలను చూసే ప్రతి ఒక్కరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తోంది. ఈ వీడియోలో నది మధ్యలో చేపల వేట వలలో చిక్కుకున్న పెద్ద మొసలి స్పష్టంగా కనిపించింది. వలకు చిక్కి మొసలి ఇబ్బంది పడుతోంది. నీరు చిమ్ముతోంది, కానీ భయం లేకుండా, ఒడ్డున నిలబడి ఉన్న గ్రామస్తుల ముఖాలు వింత ఉదాసీనతను చూపిస్తున్నాయి. కొంతమంది పడవల నుండి వల లాగుతున్నారు, మరికొందరు నిలబడి ఆ దృశ్యాన్ని చూస్తున్నారు. ఇది ఒక సాధారణ పనిలా అనిపించింది వాళ్లకు. అత్యంత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, మొసలి వంటి ప్రమాదకరమైన జంతువును పట్టుకునేటప్పుడు, ఎటువంటి భద్రతా ఏర్పాట్లు, అటవీ శాఖ అధికారులు లేరు. స్థానిక యువకులు తమ ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం లేనట్లుగా, తమ చేతులతో మొసలి ఉన్న వల లాగడం కనిపిస్తుంది. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీంతో వినియోగదారుల నుండి వివిధ రకాల ప్రతిస్పందనలు తెలియజేస్తున్నారు. సత్యమ్‌గుప్త.89 అనే ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా షేర్ చేసిన ఈ వీడియోను లక్షలాది మంది వీక్షించారు. చాలామంది దీనిని లైక్ చేశారు. సోషల్ మీడియా వినియోగదారులు ఈ వీడియోపై వివిధ రకాలుగా స్పందిస్తున్నారు. ఒక వినియోగదారుడు "సోదరుడు, అది మొసలి, చేప కాదు" అని రాశారు. మరొక వినియోగదారుడు "నీళ్లలో నివసించేటప్పుడు మొసళ్ళతో శత్రువులను చేసుకోవద్దు సోదరా. మీరు ఇబ్బందుల్లో పడతారు" అని రాశారు.

# దేశ హితం, ప్రజా సంక్షేమం కోసమే కేంద్ర వార్షిక బడ్జెట్ : కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

దేశ హితం, ప్రజా సంక్షేమం కోసమే కేంద్ర వార్షిక బడ్జెట్ అని కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా తెలంగాణకే కాదు, యావత్ దేశానికి న్యాయం జరుగుతుందన్నారు. ఇక హైదరాబాద్ మెట్రో రెండోదశ విస్తరణకు ఇప్పటికే సూత్రప్రాయంగా కేంద్రం అంగీకారం తెలిపింది ఆయన వెల్లడించారు. దేశ హితం, ప్రజా సంక్షేమం కోసమే కేంద్ర వార్షిక బడ్జెట్ అని కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి అన్నారు. ఈ బడ్జెట్ ద్వారా తెలంగాణకే కాదు, యావత్ దేశానికి న్యాయం జరుగుతుందన్నారు. ఇక హైదరాబాద్ మెట్రో రెండోదశ విస్తరణకు ఇప్పటికే సూత్రప్రాయంగా కేంద్రం అంగీకారం తెలిపింది ఆయన వెల్లడించారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సమర్పించిన కేంద్ర బడ్జెట్ అభివృద్ధి మంత్రమని, ప్రతి విభాగం, అన్ని రంగాలను పరిగణనలోకి తీసుకున్నారని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి అన్నారు. ఆర్థిక మంత్రికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర బడ్జెట్ 2026-27 భారతదేశ యువత, మహిళలు, రైతులను ప్రోత్సహిస్తూ.. ఆర్థిక వృద్ధి, జాతీయ అభివృద్ధిలో భాగం చేశారన్నారు. "ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో ఈ బడ్జెట్‌ను సమర్పించారు. అభివృద్ధి చెందిన భారతదేశం వైపు నిర్ణయాత్మక అడుగులు వేస్తున్నందుకు, ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలుపుతున్నాను" అని ఆయన అన్నారు. మూడు లక్ష్యాల నుండి ప్రేరణ పొందిన ఈ బడ్జెట్, సమ్మిళిత, స్థిరమైన అభివృద్ధి కోసం బలమైన, స్పష్టమైన రోడ్‌మ్యాప్‌ను తెలియజేస్తుందని ఆయన అన్నారు. ఈ మూడు లక్ష్యాలలో వేగవంతమైన, స్థిరమైన ఆర్థిక వృద్ధిని కొనసాగించడం, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం, అందరికీ వనరులు, అవకాశాలను మెరుగుపరిచేలా ఉందన్నారు. ఇది సహకార సమాఖ్యవాదాన్ని బలోపేతం చేస్తుందన్నారు. దేశ నిర్మాణంలో కీలక భాగస్వాములుగా రాష్ట్రాలకు అధికారం ఇస్తుందని ఆయన అన్నారు. దేశంలో మౌలికవసతులకు పెద్దపీట వేస్తూ.. రక్షణ రంగాన్ని మరింత శక్తివంతం చేసుకుంటూ.. రైల్వే, ఫార్మా, అగ్రికల్చర్, మహిళా సంక్షేమం వంటి అనే అంశాలకు ఈ బడ్జెట్ లో పెద్దపీట వేశారన్నారు. బడ్జెట్‌లో విదేశీ పెట్టుబడులు, ఐటీ, క్రిటికల్ మినరల్ సెక్టార్‌లో, టాక్స్ విషయంలోనూ చాలా సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. ఇది రిఫామ్స్ ఎక్స్ ప్రెస్ బడ్జెట్. తాత్కాలికంగా లబ్ధి చేకూర్చడం కంటే.. దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన బడ్జెట్ అని కిషన్ రెడ్డి అన్నారు. అనేక దేశాలు ఆర్థిక సంక్షోభంలో ఉన్నాయి. భారత్ మాత్రం అన్ని రాష్ట్రాలను కలుపుకుంటూ వికసిత భారతనిర్మాణం దిశగా దూసుకెళ్తోంది. ఈ బడ్జెట్ దేశాభివృద్ధికి బాటలు వేసే బడ్జెట్ అని పేర్కొన్నారు. సుస్థిరమైన ఆర్థిక ప్రగతి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా భవిష్యత్ తరాల్లో నమ్మకాన్ని కలిగించే బడ్జెట్. 2047 నాటికి దేశం అభివృద్ధి చెందిన దేశంగా వేస్తున్న తొలి అడుగు ఈ బడ్జెట్. తెలంగాణ రాష్ట్రానికి ఈ బడ్జెట్ అనేక రకాలుగా మేలుచేస్తోంది. తెలంగాణ రాష్ట్రానికి 2025-26 ఆర్థిక సంవత్సరంలో.. పన్నుల వాటాగా రూ.29,280 కోట్లు రాగా.. అది 2026-27 సంవత్సరానికి 13.5% పెరుగుదలతో.. రూ.33,180 కోట్లు కేటాయించిందని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. దేశంలో 7 హైస్పీడ్ రైల్ కారిడార్స్ ప్రకటిస్తే.. అందులో మూడు హైదరాబాద్-పుణే, హైదరాబాద్-బెంగళూరు, హైదరాబాద్-చెన్నై ఉన్నాయి. ముఖ్యంగా హైదరాబాద్ నగరం నుంచే ప్రారంభం అవుతున్నాయి. ఇది మనమంతా గర్వించాల్సిన విషయమన్నారు. రింగ్ రోడ్డు, ఐటీ, బయోఫార్మా, రియల్ ఎస్టేట్ రంగాల అభివృద్ధిలో దూసుకుపోతున్న హైదరాబాద్ నగరానికి.. మూడు హై స్పీడ్లు రావడం మరింత లాభం చేకూర్చుతుందని మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ బడ్జెట్‌లో ప్రకటించిన బయోఫార్మా శక్తి (స్ట్రాటజీ ఫర్ హెల్త్ కేర్ అడ్వాన్స్‌మెంట్ త్రూ నాలెడ్జ్, టెక్నాలజీ అండ్ ఇన్నొవేషన్) కార్యక్రమం ద్వారా ఫార్మా కేపిటల్ గా, వ్యాక్సిన్ క్యాపిటల్ గా ఉన్న మన హైదరాబాద్ నగరానికి చాలా మేలు జరగనుందని కేంద్ర మంత్రి వెల్లడించారు. బల్క్ డ్రగ్స్ అయినా, ఫార్ములేషన్ అయినా, వ్యాక్సిన్ రంగం అయినా.. హైదరాబాద్ నగరానికి మేలు జరుగుతుందన్నారు. దీని ద్వారా బయోలాజిక్స్, బయోసిమిలర్స్ (అడ్వాన్స్‌డ్ మెడిసిన్స్) ఉత్పత్తి దేశీయంగా పెరుగుతుంది. దీంతో.. 'గ్లోబల్ బయోఫార్మా మ్యానుఫ్యాక్చరింగ్ హబ్'గా భారతదేశం ఎదగడంలో హైదరాబాద్ కీలకపాత్ర పోషించేందుకు వీలుకలుగుతుందన్నారు. దేశవ్యాప్తంగా వికసిత్ భారత్ రూరల్ అజీవికా మిషన్ - గ్రామీణ్‌కి సంబంధించిన నిధులు పెరిగాయి. ఎరువుల సబ్సిడీకి నిధులు గతంతో పోలిస్తే సుమారు రూ.7 వేల కోట్లు అదనంగా కేటాయించింది. మొత్తం రూ.1.26 వేల కోట్లు ఎరువుల సబ్సిడీ కోసం కేటాయించింది. ఇందులో సింహ భాగం



తెలంగాణకే కేటాయించామని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఈ బడ్జెట్లో వస్త్ర పరిశ్రమ అభివృద్ధికి పెద్దపీట వేశారు. టెక్స్-ఇకో కార్యక్రమం ద్వారా.. టెక్స్‌టైల్ రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఉన్న పోటీకి తగ్గట్లుగా భారతీయ వస్త్ర పరిశ్రమ ఎదిగేందుకు కేంద్రం సహకరించనుంది. ఇందులో భాగంగా వరంగల్‌లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేస్తున్న కాకతీయ మెగా టెక్స్ టైల్ పార్క్ కు ఎంతో మేలు జరుగుతుందన్నారు. STEM కోర్సుల్లో ఉన్నత విద్య చదువుతున్న.. యువతులకు.. ల్యాబ్, క్లాసెస్ కారణంగా.. ఇళ్లకు దూరంగా ఉండి చదివే వారికి ఇబ్బంది అవుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని.. ప్రతి జిల్లాకు ఒక గర్ల్స్ హాస్టల్ నిర్మించాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నానని కిషన్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా తెలంగాణలోని 33 జిల్లాలకు ఒక్కో గర్ల్స్ హాస్టల్ రానుంది. భారతదేశం ప్రపంచ ఐటీ సెక్టార్‌లో నెంబర్ వన్ స్థానంలో ఉంది. మరీ ముఖ్యంగా మన హైదరాబాద్.. దేశ ఐటీ సెంటర్ గా ఉంది. అందుకే ఈ రంగానికి మరింత ఊతమిచ్చేందుకు.. సేఫ్ హార్బర్ మార్జిన్ నిబంధనల్లో మార్పులు తీసుకొచ్చిందని మంత్రి వెల్లడించారు. మునిసిపల్ బాండ్స్ విషయంలో కేంద్ర ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించిన కేంద్ర మంత్రి, హైదరాబాద్ వంటి నగరంలో వెయ్యి కోట్లకన్నా ఎక్కువ విలువైన మునిసిపల్ బాండ్స్ ను రైజ్ చేయగలిగితే.. దీనికి కేంద్ర ప్రభుత్వం తన వాటాగా రూ.100 కోట్ల ప్రోత్సాహకాన్ని ఇస్తుందని తెలిపారు. తెలంగాణలో దాదాపు 32 పట్టణాలకు ౹ావీ=ఖు కింద ప్రస్తుతం ఇస్తున్న రూ. 200 కోట్ల ప్రోత్సాహక పథకం కొనసాగనుందన్నారు. రైల్వేల మౌలికవసతుల విషయంలోనూ.. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక వ్యూహంతో పనిచేస్తోంది. గతేడాది రూ.2.51 లక్షల కోట్లున్న రైల్వే బడ్జెట్ ను 10% పెంచి.. రూ.2.77 లక్షల కోట్లకు పెంచింది. దీని వల్ల.. రైల్వేల్లో కొత్త లైన్లు, సరికొత్త మౌలికవసతుల కల్పన తదితర అంశాల్లో మరింత పురోగతి సాధ్యం కానుంది. 42 రైల్వే స్టేషన్స్ రీమోడలింగ్ చేస్తున్నామన్నారు. భవిష్యత్తులో 3 హైస్పీడ్ రైళు వస్తున్నాయి. తెలంగాణలో రైల్వే నెట్ వర్క్ ను మరింత పెంచుకుంటామని మంత్రి పేర్కొన్నారు. డేటా సెంటర్లలో అవసరమైన క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కు మద్దతివ్వడం, ఇందులో పెట్టుబడులను ప్రోత్సహించేందుకు కేంద్రం నడుంబిగించింది. ఏ విదేశీ కంపెనీ అయినా.. భారతీయ డేటా సెంటర్ల సర్వీసెస్ వాడితే.. ఆ కంపెనీకి.. 2047 వరకు టాక్స్ హాలిడేను ప్రకటించారు. దీని వల్ల భారతదేశంలోని డేటాసెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన వాతావరణం సాధ్యమవుతుంది. డేటా సెంటర్ల సర్వీసు ఉపయోగించుకునేందుకు విదేశీ కంపెనీలు పెరుగుతాయి. ఇప్పటికే వివిధ వీసీజలు హైదరాబాద్, విశాఖపట్టణం, బెంగళూరుల్లో డేటా సెంటర్లు ఏర్పాటుచేస్తున్నాయి. రానున్న రోజుల్లో ఇది మరింత పెరుగుతుందని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. మీవీజుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూ.10వేల కోట్ల బడ్జెట్ ను ప్రకటించిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ గ్రోత్ ఫండ్ ద్వారా.. తెలంగాణలో ఉన్న 38 లక్షల మీవీజులకు కూడా మేలు జరగనుంది. విదేశాలకు వెళ్లే విద్యార్థులు ఖర్చు పెట్టుకునే నిధులపైన పన్నును 5% నుంచి 2%కు తగ్గించారు. ఈ బడ్జెట్ భవిష్యత్ తరాలకు మేలు జరిగే విధంగా రూపొందించిన బడ్జెట్ అన్న కిషన్ రెడ్డి.. ఎన్నికలకోసం రూపొందించిన బడ్జెట్ కాదన్నారు. కేంద్ర గృహ నిర్మాణ, పట్టణాభివృద్ధి శాఖ కోసం.. ఈ బడ్జెట్లో వీ=ూ, మెట్రో ప్రాజెక్టులకు.. దాదాపు రూ.28,740 కోట్లు కేటాయించారన్నారు. పట్టణాభివృద్ధి శాఖ వద్ద.. మెట్రో నిర్మాణంకోసం కేంద్ర ప్రభుత్వ వాటా ఇచ్చేందుకు తగినన్ని నిధులున్నాయి. ముందుగా హైదరాబాద్ మెట్రోపై.. రాష్ట్ర ప్రభుత్వం ఓ స్పష్టత తెచ్చుకుని, ౹ాడు తో విలీనంపై ఏర్పాటుచేసిన కమిటీ చర్చలను పూర్తిచేసి త్వరగా నిర్ణయం తీసుకోవాలి. ఇవన్నీ లావాదేవీలను పూర్తిచేసుకుని వచ్చిన తర్వాత.. సరైన ఖా= సమర్పిస్తే.. దానికి తగ్గట్లుగా కేంద్ర ప్రభుత్వం నిధుల విడుదలపై నిర్ణయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి వివరించారు. ఇది దేశవ్యాప్తంగా ఉపాధి కల్పనను ప్రోత్సహించే బడ్జెట్. వ్యవసాయంతో కమర్షియల్ క్రాప్స్ ను ప్రోత్సహించడం, మహిళలను ప్రోత్సహించడం ఇవన్నీ ఉపాధి అవకాశాలను పెంచడమే. గ్రామీణ స్థానిక సంస్థలు, పట్టణ స్థానిక సంస్థలకు ఈ బడ్జెట్లో నిధులు పెరిగాయన్నారు. క్రిటికల్ మినరల్స్ విషయంలోనూ.. ఎనర్జీ, మినరల్ సెక్యూరిటీ కోసం చాలా నిర్ణయాలు తీసుకున్నారు. ఒడిశా, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలను కలుపుకుంటూ.. రేర్ ఎర్త్ మినరల్స్ కారిడార్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. రేర్ ఎర్త్, క్రిటికల్ మినరల్స్ ఎక్స్ ప్లోరేషన్, ప్రాసెసింగ్ కోసం.. ఈ కారిడార్ ఎంతో ఉపయుక్తం కానుంది. క్రిటికల్ మినరల్స్ పై మనం 98% దిగుమతులపై ఆధారపడుతున్నాం. దీన్ని తగ్గించుకుని ఆత్మనిర్భరత సాధించేందుకు ఈ నిర్ణయం ఎంతో ఉపయుక్తం కానున్నట్లు మంత్రి వివరించారు. ఇదిలావుంటే, ఫోన్ ట్యాపింగ్ కేసు ఇప్పటికే రెండేళ్లకు పైగా ఆలస్యమైంది. సీరియల్ లాగా సాగదీస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ధ్వజమెత్తారు. కవిత తన భర్త ఫోన్ ట్యాప్ అయిందని ఆరోపణ చేసింది. హైకోర్టు జడ్జీల ఫోన్లు ట్యాప్ అయ్యాయని అన్న సందర్భంలో.. ఎవరు చేశారనే దానికన్నా.. ప్రభుత్వం ద్వారా జరిగిందనేది వాస్తవం. వారు, వీరు అని తేడా లేకుండా.. అందరి ఫోన్లు ట్యాప్ అయ్యాయి. తెలంగాణ ప్రభుత్వం హైకోర్టులో అఫిడవిట్ ఇచ్చింది. చట్టం తన పని తాను చేసుకుపోవాలని కిషన్ రెడ్డి సూచించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు అవినీతికి కొమ్ముకాస్తున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు. రెండు పార్టీలపై ప్రజల్లో విశ్వాసం పోయింది. తెలంగాణ ప్రజలు.. ఈ రెండు పార్టీలకు బుద్ధి చెబుతారన్నారు. కేసీఆర్ కుటుంబం డబ్బుల వాటాకోసం కొట్టుకుంటుంటే.. రేవంత్ సర్కారులో మంత్రులు డబ్బుల వాటాకోసం కొట్లాడుకుంటున్నారని కిషన్ రెడ్డి ఆరోపించారు. ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఉద్యోగులకు ఇవ్వలేని దుస్థితి తెలంగాణలో ఉందన్నారు. తెలంగాణకు రూ.51వేల కోట్లు పెండింగ్ లో ఉన్నాయన్నారు. మునిసిపల్ ఎన్నికల్లో.. బీజేపీ మంచి ఫలితాలను సాధిస్తుందనే మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు.

# రెవెన్యూ అధికారుల తీరు అమానుషం

### శ్రీరంగపట్నం సర్పంచ్ ఆవేదన - కలెక్టర్ ఆదేశాలు సైతం బేకాతర్



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** గత వైసిపి ప్రభుత్వంలో శ్రీరంగపట్నం ముంపు బాధితులకు మునగాల గ్రామానికి చెందిన విశ్వేశ్వరరావుకు చెందిన నాలుగు ఎకరాల్లో ఇళ్ల పట్టాలు ఇవ్వడానికి కోటి రూపాయలకు కొనుగోలు చేసి పది లక్షల రూపాయలు అడ్వాన్స్ చెల్లించి ప్రభుత్వానికి ఆ భూమిని దాఖలు చేశానని, ఆ నాలుగు ఎకరాలకు బదులుగా ప్రభుత్వం నరసాపురం రెవెన్యూలోని నాలుగు ఎకరాల సీలింగ్ భూమి ఇవ్వడానికి ఆమోదం తెలిపి, ఇప్పుడు ఆ భూమి తనకు ఇవ్వడానికి జిల్లా రెవెన్యూ అధికారులు ఆర్థికంగా మానసికంగా నానా ఇబ్బందులు పెడుతున్నారని శ్రీరంగపట్నం సర్పంచ్ మద్దాల పెద్దమ్మజీ రమణ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం కోరుకొండ తన కార్యాలయంలో పాత్రికేయులతో మాట్లాడుతూ తన ఆవేదన వెళ్ళబుచ్చారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ తాను వైసిపి ప్రభుత్వం హయాంలో టిడిపిలోకి మారడంతో గత కలెక్టర్ ప్రశాంతి తనకు నాలుగు ఎకరాలు సీలింగ్ భూమిని అప్పజెప్పాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, కింద స్థాయి అధికారులు తనను ఇబ్బంది పెట్టాలన ఉద్దేశంతో నరసాపురం సీలింగ్ భూమిని, మునగాల భూమిని 22(ఏ)లో చేర్చడం బాధాకరమన్నారు. జిల్లాస్థాయి రెవెన్యూ అధికారులకు అనేక ముడుపులు చెల్లించినప్పటికీ, ఇంకా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వెళ్లబుచ్చారు. ఇప్పటికైనా జిల్లా సాయి రెవెన్యూ అధికారులు కళ్ళు తెరిచి తనకు న్యాయం చేయాలని, లేని పక్షంలో తాను తీసుకునే నిర్ణయాలకు జిల్లా స్థాయి అధికారులే బాధ్యత వహించవలసిన ఉంటుందని హెచ్చరించారు. గత ఏడాదిన్నర నుంచి రెవెన్యూ అధికారుల తీరుతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నానని, ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కోరుతున్నారు. అధికారుల తీరిని బట్టి తన స్పందన ఉంటుందన్నారు.

# తపాలా జీవిత బీమా చిన్న పొదుపు, పెద్ద భరోసా

### ఒకే రోజులో క్లెయిమ్ చెల్లింపుతో పాలసీదారుల్లో ఆనందోత్సాహం

### తపాలా జీవిత బీమాను సద్వినియోగం చేసుకోవాలి : పోస్టల్ ఎస్పీ యస్.శ్రీకర్ బాబు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** జాతీయ తపాలా జీవిత బీమా (పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పి ఎల్ ఐ) ఇన్సూరెన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని అమలాపురం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా పి.ఎల్.ఐ కస్టమర్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అమలాపురం డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ యస్. శ్రీకర్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి హాజరైన పలువురు తపాలా జీవిత బీమా పాలసీదారులు తమ అనుభవాలను పంచుకుంటూ, చాలా తక్కువ నెలసరి ప్రీమియంతో ప్రారంభించిన పాలసీల ద్వారా మెచ్యూరిటీ సమయంలో భారీ మొత్తాలు అందుకున్నామని ఆనందం వ్యక్తం చేశారు. తపాలా జీవిత బీమా సామాన్య ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందని వారు పేర్కొన్నారు. పాలసీదారు సి.హెచ్. వీరేశ్వరరావు మాట్లాడుతూ, తాను నెలకు కేవలం రూ.575 చొప్పున పొదుపు చేయగా, పాలసీ మెచ్యూరిటీకి రూ.1,84,200/- మొత్తం అందిందని తెలిపారు. అదేవిధంగా బి. రాధాదేవి మాట్లాడుతూ, తాను నెలకు రూ.92 చొప్పున రెండు పాలసీలు తీసుకోగా, వాటి ద్వారా ఈరోజు రూ.1,05,600/- అందుకున్నానని సంతోషం వ్యక్తం చేశారు. మరొక పాలసీదారు సత్యనారాయణ మాట్లాడుతూ, తన భార్య పోస్టల్ జీవిత బీమా పాలసీ తీసుకుని నెలకు రూ.116 చొప్పున ఆరు సంవత్సరాలు ప్రీమియం చెల్లించిందని, ఆమె అకాల మరణం తరువాత తాను రూ.29,730/- డెత్ క్లెయిమ్ మొత్తాన్ని పొందినట్లు తెలిపారు. వెలవలపల్లి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడైన తనకు ఈ సొమ్ము ఈ కష్టకాలంలో ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా పోస్టల్ సూపరింటెండెంట్ యస్. శ్రీకర్ బాబు మాట్లాడుతూ, 01.02.1884న ప్రారంభమైన తపాలా జీవిత బీమా సేవలు 142 సంవత్సరాలుగా ప్రజలకు నిరంతరంగా సేవలు అందిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా డిజిటల్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. తపాలా శాఖకు ప్రజలకు మధ్య పోస్ట్‌మన్‌లు వారధుల్లాంటి వారు అని, తపాలా శాఖ సేవింగ్స్ స్కీములు, ఇన్సూరెన్స్ పథకాలు ప్రజలకు చేరవేయడంలో సిబ్బంది మరింత చొరవ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాలసీదారులకు మెచ్యూరిటీ, డెత్ క్లెయిమ్ మొత్తాలను చెక్కుల రూపంలో పోస్టల్ సూపరింటెండెంట్ యస్. శ్రీకర్ బాబు చేతుల మీదుగా అందజేశారు. ఈ సమావేశంలో అమలాపురం డివిజన్ అసిస్టెంట్ పోస్టల్ సూపరింటెండెంట్ కె. శ్రీధరం, అమలాపురం హెచ్.ఓ పోస్ట్‌మాస్టర్ బి. వెంకన్న, అమలాపురం సిపిసి ఇన్‌చార్జి ఎం. ఏకాంబరం, పలువురు పాలసీదారులు, తపాలా సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపదలో దేవదూతలుగా మారిన ఖాకీలు

### క్షణాల్లో స్పందించి దంపతుల ప్రాణాలు కాపాడిన కోనసీమ పోలీస్ సిబ్బంది



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** పోలీస్ అంటే కేవలం లాఠీ, చట్టం మాత్రమే కాదని ఆపదలో ఉన్నవారికి ప్రాణరక్షకులుగా మారే మానవత్వమే ఖాకీ అసలైన గుర్తింపని మరోసారి నిరూపించారు కోనసీమ జిల్లా పోలీస్ సిబ్బంది. అమలాపురం రూరల్ మండలం వన్నెచింతలపూడి గ్రామానికి చెందిన నడింపల్లి విశ్వనాథరాజు సుబ్బలక్ష్మి దంపతులు మోటార్ సైకిల్‌పై ముక్కామల వెళ్తుండగా, పాలగుమ్మి గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి ప్రమాదవశాత్తూ రోడ్డుపక్కనున్న పంట బోదెలో పడిపోయారు. ప్రమాదంలో సుబ్బలక్ష్మి తలకు తీవ్ర గాయాలు కాగా, ఇద్దరూ సహాయం కోసం అల్లాడిపోయారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న పోలీస్ సిబ్బంది ఎమ్ టి విభాగానికి చెందిన హోంగార్డ్ బి. సురేష్, అయినవిల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన హోంగార్డ్ ఎం. సత్యనారాయణ పరిస్థితిని గమనించి క్షణాల్లో స్పందించారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా పంట బోదెలో చిక్కుకున్న దంపతులను బయటకు తీసి, రక్తస్రావంతో ఉన్న సుబ్బలక్ష్మికి తక్షణ ప్రాథమిక చికిత్స అందించారు. తర్వాత వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇచ్చి, గాయపడిన దంపతులను అమలాపురం కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. వారి చురుకైన చర్యల వల్ల పెద్ద ప్రమాదం తప్పి, ఇద్దరి ప్రాణాలు నిలిచాయి. ఈ సంఘటనపై స్పందించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్, సకాలంలో స్పందించి సేవాభావాన్ని చాటుకున్న హోంగార్డ్ సురేష్, సత్యనారాయణలను ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ అంటే శాంతిభద్రతల పరిరక్షణ మాత్రమే కాదు... ప్రజల కష్టాల్లో అండగా నిలిచే స్నేహితుడు అని ఎస్పీ పేర్కొన్నారు. ప్రమాద సమయంలో దేవదూతలుగా మారి ప్రాణాలు కాపాడిన పోలీస్ సిబ్బందిని స్థానిక ప్రజలు కూడా వేనోళ్ల అభినందిస్తున్నారు. ఖాకీకి ఉన్న మానవత్వానికి ఇది మరో నిదర్శనం.

# తెదేపా ఎంపీలకు లోక్‌సభ స్పీకర్ తేనీటి విందు

**ఢిల్లీ, విశ్వం వాయిస్ న్యూస్ :** తెదేపా ఎంపీలకు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తేనీటి విందు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీలు లావు శ్రీకృష్ణదేవరాయలు, హరీశ్ బాలయోగి, శ్రీ భరత్, నాగరాజు, అప్పలనాయుడు, లక్ష్మీనారాయణ, దగ్గుమళ్ల ప్రసాద్ పాల్గొన్నారు. సభా కార్యక్రమాలు జరుగుతున్న తీరు, ఇంకా మెరుగ్గా జరగాలంటే ఏం చేయాలనే అంశాలపై ఎంపీల నుంచి అభిప్రాయాలు, సలహాలు, సూచనలను స్పీకర్ తీసుకున్నారు. అలాగే, వారి వ్యక్తిగత, రాజకీయ జీవితం విశేషాలనూ అడిగి తెలుసుకున్నారు. సామాన్య కార్యకర్తలుగా ఉన్న బస్తిపాటి నాగరాజు, అప్పలనాయుడుకు సీఎం చంద్రబాబు ఎంపీలుగా అవకాశం కల్పించారని లావు శ్రీకృష్ణదేవరాయలు స్పీకర్‌కు తెలిపారు. అలాగే, ఇన్‌కమ్ ట్యాక్స్ అధికారిగా రిటైర్ అయిన దగ్గుమళ్ల ప్రసాద్‌కు సైతం చంద్రబాబు ఎంపీగా ఛాన్స్ కల్పించారని వివరించారు. తొలిసారి సభకు వచ్చిన వారికి ప్రశ్నోత్తరాలు, అనుబంధ ప్రశ్నలు, జీరో అవర్‌లో ఎక్కువ అవకాశాలు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎంపీలు స్పీకర్‌ను కోరారు. తమ విజ్ఞప్తికి స్పీకర్ సానుకూలంగా స్పందించినట్లు తెదేపా ఎంపీలు తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్ర బడ్జెట్లో పెద్దపీట

### బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** వికసిత్ భారత్-2047 లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 9వ కేంద్ర బడ్జెట్ భారతదేశాన్ని ప్రపంచ దేశాల్లో అగ్రస్థానంలో నిలిపే విధంగా రూపొందించ బడిందని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ స్పష్టం చేశారు. సోమవారం అమలాపురం జిల్లా బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రాధాన్యం దక్కిందన్నారు. అమరావతి అభివృద్ధికి రూ.1129 కోట్లు, అమరావతి సమీకృత పట్టణాభివృద్ధికి రూ.432 కోట్లు మంజూరు చేయడం అభినందనీయమని తెలిపారు. గ్రామీణ రహదారుల అభివృద్ధికి రూ.500 కోట్లు, పట్టణ రహదారులు, వంతెనల నిర్మాణానికి రూ.350 కోట్లు, ప్రకృతి వ్యవసాయానికి రూ.155 కోట్లు, పట్టణ తాగునీరు, మురికినీటి పారుదల కోసం



రూ.800 కోట్లు కేటాయించడం ద్వారా రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. అలాగే చెన్నై, కేరళ, ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలకు సంబంధించి రేర్ ఎర్త్ ఎలిమెంట్స్ కారిడార్ ప్రకటించడం దేశ భవిష్యత్తుకు కీలకమని పేర్కొన్నారు. వైద్య రంగానికి వేల కోట్ల రూపాయలతో ప్రత్యేక కారిడార్‌లకు అనుమతి ఇవ్వడం, ఆయుష్మాన్ భారత్ పథకం ద్వారా వైద్యం, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కు భారీ నిధులు కేటాయించడం ప్రజారోగ్యాన్ని బలోపేతం చేస్తుందని అన్నారు. సూక్ష్మ, చిన్నతరహా పరిశ్రమలకు రూ.2 వేల కోట్లు, ఎంఎస్ఎంఈలకు రూ.10 వేల కోట్లు కేటాయించడం ద్వారా ఉపాధి అవకాశాలు విస్తృతమవుతాయని చెప్పారు. చేపల పరిశ్రమకు పెద్దపీట వేయడంతో పాటు అరకు, పులికాట్ ప్రాంతాల్లో టూరిజం అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. కార్గో అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణతో పాటు 2047 వరకు డేటా సెంటర్లకు టాక్స్ హాలిడే ప్రకటించడం పెట్టుబడులను ఆకర్షిస్తుందని వివరించారు. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ దాఖలు ప్రక్రియను మరింత సులభతరం చేస్తూ గడువును మార్చి 31 వరకు పెంచడం సాధారణ పౌరులకు ఎంతో ఉపయోగకరమన్నారు. గతంలో ఉన్న చట్టపరమైన చర్యల స్థానంలో పెనాల్టీ విధానాన్ని ప్రవేశపెట్టడం పన్ను చెల్లింపుదారులకు ఊరటనిచ్చే నిర్ణయమన్నారు. మహిళల సాధికారతకు షీ-మార్ట్‌ల ఏర్పాటు, విద్యా సంస్థలను పరిశ్రమలతో అనుసంధానం చేయడం ద్వారా యువతకు ప్రత్యక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా ఈ బడ్జెట్ ఉందన్నారు. రక్షణ రంగానికి గతంతో పోలిస్తే 15 శాతం అధిక నిధులు కేటాయించడం దేశ భద్రతకు నిదర్శనమని పేర్కొన్నారు. 2014లో రూ.17 లక్షల కోట్లుగా ఉన్న కేంద్ర బడ్జెట్‌ను 2026 నాటికి రూ.53,47,315 కోట్లకు పెంచిన ఘనత ఎన్డీయే కూటమి ప్రభుత్వానిదేనని నల్లా పవన్ కుమార్ అన్నారు. ఈ సమావేశంలో జిల్లా బీజేపీ అధ్యక్షులు అడబాల సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమా, పూర్వ పార్లమెంట్ కన్వీనర్ ఇళ్ల సత్యనారాయణ, అమలాపురం పట్టణ అధ్యక్షులు అయ్యల భాషా, రూరల్ మండల అధ్యక్షులు బొంతు శివాజీ, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు సాదిక్, బండి శ్రీనివాస్, బొచ్చు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కారు కొంటున్నారా? తెలియక ఈ పొరపాటు చేస్తే జేబుకు చిల్లే!



సొంత కారు కొనుగోలు చేయడం అనేది ప్రతి ఒక్కరి జీవితంలో ఒక పెద్ద కల. అయితే షోరూమ్‌కి వెళ్ళినప్పుడు ఎదురయ్యే అతి పెద్ద ప్రశ్న ఆటోమేటిక్ కారు తీసుకోవాలా లేక మాన్యువల్ కారు తీసుకోవాలా? ఒకప్పుడు ఆటోమేటిక్ కార్లు అంటే కేవలం లగ్జరీ విభాగంలోనే ఉండవు అనుకునేవారు. కానీ, మారుతున్న టెక్నాలజీతో ఇప్పుడు బడ్జెట్ కార్లలోనూ ఆటోమేటిక్ గేర్ బాక్స్ అందుబాటులోకి వచ్చింది. డ్రైవింగ్ సౌలభ్యం నుండి మైలేజీ వరకు ఈ రెండింటి మధ్య ఉన్న కీలక వ్యత్యాసాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవడం ఉత్తమం. డ్రైవింగ్ అనుభవం అనేది వ్యక్తిగత ఇష్టాఇష్టాలపై ఆధారపడి ఉంటుంది. కొందరికి గేర్లు మారుస్తూ కారును పూర్తిగా తమ నియంత్రణలో ఉంచుకోవడం ఇష్టమైతే, మరికొందరు ఎడమ కాలు చేతికి పని లేకుండా హాయిగా ప్రయాణించాలని కోరుకుంటారు. ముఖ్యంగా మెట్రో నగరాల్లో పెరిగిపోతున్న ట్రాఫిక్ జామ్‌ల దృష్ట్యా ఆటోమేటిక్ కార్లకు డిమాండ్ భారీగా పెరిగింది. మరోవైపు, తక్కువ ఖర్చు ఎక్కువ నియంత్రణ కోరుకునే వారికి మాన్యువల్ కార్లే మొదటి ఛాయిస్. మరి ఈ రెండింటిలో ఏది మీ అవసరాలకు సరిపోతుందో ఇప్పుడు చూద్దాం.

**ఆటోమేటిక్ కార్ల ప్రత్యేకత - నగరాల్లో సౌకర్యం:**

ఆటోమేటిక్ కార్ల ప్రధాన ప్లస్ పాయింట్ 'కంఫర్ట్'. నగరాల్లో గంటల తరబడి ట్రాఫిక్ జామ్ ఉన్నప్పుడు క్లచ్ నొక్కడం, గేర్లు మార్చడం డ్రైవర్లను బాగా అలసట పరుస్తుంది. ఆటోమేటిక్ కార్లలో ఈ ఇబ్బంది ఉండదు. అంతేకాకుండా, గతంలో ఆటోమేటిక్ కార్లు తక్కువ మైలేజీ ఇస్తాయని పేరు ఉండేది, కానీ నేటి ఆధునిక ామీ మరియు జు టెక్నాలజీలు మాన్యువల్ కార్లతో సమానమైన మైలేజీని అందిస్తున్నాయి. కేవలం సౌకర్యవంతమైన ప్రయాణానికి ప్రాధాన్యత ఇచ్చే వారికి ఆటోమేటిక్ కార్లు సరైన ఎంపిక.

**మాన్యువల్ కార్ల పవర్ - తక్కువ ఖర్చు నియంత్రణ:**

మాన్యువల్ కార్లు ఇప్పటికీ డ్రైవింగ్ ప్రియుల ఫేవరెట్. హైవేలపై డ్రైవింగ్ చేస్తున్నప్పుడు లేదా ఓవర్‌టేక్ చేసే సమయంలో గేర్లను మనకు నచ్చిన విధంగా నియంత్రించే సదుపాయం మాన్యువల్ కార్లలో ఉంటుంది. దీనివల్ల డ్రైవింగ్‌లో ఒక రకమైన 'థ్రిల్' లభిస్తుంది. ఆర్థిక పరంగా చూస్తే, ఆటోమేటిక్ కార్లతో పోలిస్తే మాన్యువల్ కార్ల ధర తక్కువ. అలాగే వీటిని మెయింటైన్ చేయడం లేదా రిపేర్ చేయడం కూడా తక్కువ ఖర్చుతో కూడుకున్న పని. వాహనంపై పూర్తి కంట్రోల్ ఉండాలని కోరుకునే వారికి ఇది సరైన ఛాయిస్. మొత్తంమీద, మీరు ఎక్కువగా సిటీ ట్రాఫిక్‌లో తిరుగుతుంటే డ్రైవింగ్ సులభంగా ఉండాలనుకుంటే ఆటోమేటిక్ కారు మంచిది. అలా కాకుండా, మీ ప్రయాణాలు ఎక్కువగా హైవేలపై ఉండి, బడ్జెట్ తక్కువలో కావాలనుకుంటే మాన్యువల్ కారును ఎంచుకోవచ్చు. మీ అవసరాలు, డ్రైవింగ్ స్టైల్ బడ్జెట్‌ను బట్టి ఈ రెండింటిలో దేనికైనా ఓటు వేయవచ్చు.

# ఫోన్‌పేలో రూ.5 లక్షల వరకు లోన్..

### సింపుల్‌గా ఇలా చేస్తే నిమిషాల్లోనే డబ్బు అకౌంట్లో జమ..

జేబులో చిల్లి గవ్వ లేదు.. అత్యవసరంగా డబ్బు కావాలి.. బ్యాంకుకు వెళ్తే డాక్యుమెంట్లు, షూరిటీలు అంటూ తిప్పుతున్నారు.. ఇలాంటి టెన్షన్?లో ఉన్నారా..? అయితే మీకు శుభవార్త. మనం రోజూ వాడే ఫోన్‌పే ఇప్పుడు మీకు అండగా నిలుస్తోంది. ఎలాంటి తాకట్టు లేకుండా కేవలం మీ మొబైల్ నుంచే రూ.5 లక్షల వరకు లోన్ పొందే అద్భుతమైన అవకాశం ఉంది. ఎలా అంటే..? ప్రస్తుతం మనకు ఏ అవసరం వచ్చినా టక్కున గుర్తొచ్చేది లోన్. గతంలో మాదిరి లోన్ కావాలంటే బ్యాంకులకు వెళ్లాల్సిన పనిలేదు. చేతిలో ఫోన్ ఉంటే చాలు. నిమిషాల్లో డబ్బు అకౌంట్?లోకి వస్తుంది. డిజిటల్ చెల్లింపుల్లో సంచలనం సృష్టించిన ఫోన్‌పే ఇప్పుడు సామాన్యులకు లోన్స్ ఇవ్వడంలోనూ ముందుంటుంది. అత్యవసర ఆర్థిక అవసరాల కోసం బ్యాంకుల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వివిధ బ్యాంకులు, చీదీఖీజలతో జతకట్టి తక్షణ లోన్స్ అందిస్తోంది. మీ క్రెడిట్ ప్రొఫైల్?ను బట్టి రూ. 10,000 నుండి గరిష్టంగా రూ. 5 లక్షల వరకు పొందవచ్చు. ఇవి అన్?సెక్యూర్డ్ రుణాలు, కాబట్టి ఎలాంటి ఆస్తి లేదా బంగారాన్ని తాకట్టు పెట్టాల్సిన పనిలేదు.

**72 గంటల్లోనే..**

మీ దరఖాస్తు ఆమోదం పొందిన 72 గంటల్లోపు డబ్బు నేరుగా మీ బ్యాంక్ ఖాతాలో జమ అవుతుంది. మీ సౌలభ్యాన్ని బట్టి 12 నెలల నుండి 60 నెలల వరకు గడువును ఎంచుకోవచ్చు. ఏటా 11.30శాతం నుండి 35శాతం వరకు ఉంటాయి. 21 నుండి 60 ఏళ్ల మధ్య వయస్సు ఉన్నవారు దీనికి అప్లై చేసుకోవచ్చు. నెలవారీ ఆదాయం కనీసం రూ.15,000 ఉండాలి. సిబిల్ స్కోర్ 650 కంటే ఎక్కువగా ఉంటే లోన్ వచ్చే అవకాశం ఉంటుంది.

**కావాల్సిన డాక్యుమెంట్స్**

ఈ ప్రక్రియ అంతా డిజిటల్ పద్ధతిలో జరుగుతుంది. మీకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, 6 నెలల బ్యాంక్ స్టేట్‌మెంట్, శాలరీ స్లిప్స్ సిద్ధంగా ఉంటే సరిపోతుంది.




**దరఖాస్తు విధానం:**

ఫోన్‌పే యాప్ ఓపెన్ చేసి ాశ్శుఅం విభాగంలోకి వెళ్లండి. మీ వ్యక్తిగత వివరాలు అందించి అర్హతను చెక్ చేసుకోండి. లోన్ మొత్తం, కాలపరిమితిని ఎంచుకుని అవసరమైన పత్రాలను అప్‌లోడ్ చేయండి. ఫోన్‌పేలో ప్రాసెసింగ్ ఫీజు, ఇఎంఐ వివరాలు అన్నీ ముందే స్పష్టంగా కనిపిస్తాయి. కాబట్టి ఎలాంటి హిడెన్ ఛార్జీలు ఉండవు. సకాలంలో ఈఎంఐలు చెల్లించడం వల్ల మీ క్రెడిట్ స్కోర్ పెరిగి, భవిష్యత్తులో మరిన్ని పెద్ద లోన్స్ సులభంగా పొందే అవకాశం ఉంటుంది. అత్యవసర వైద్య ఖర్చులు లేదా చిన్న వ్యాపార అవసరాలకు ఇది ఒక సురక్షితమైన మార్గం.

క్రీడా వాయిస్

# కప్ గెలిస్తే కోటీశ్వరులే..

### టీమిండియా ప్రైజ్ మనీ ఎంతో తెలిస్తే కళ్లు బైర్లుగమ్మాల్సిందే..



క్రికెట్ అంటే భారత్‌లో కేవలం ఆట మాత్రమే కాదు, అదొక ఎమోషన్. ఈ ఆటలో గెలిస్తే వచ్చే క్రేజ్, గౌరవం మాటల్లో చెప్పలేం. కానీ ఆ విజయంతో పాటు వచ్చే ప్రైజ్ మనీ కూడా అంతే స్థాయిలో ఉంటుంది. తాజాగా 2024 టీ20 వరల్డ్ కప్ గెలిచిన రోహిత్ శర్మ సేనకు బీసీసీఐ ఏకంగా రూ.125 కోట్ల భారీ నజరానా ప్రకటించింది. క్రికెట్ అంటే భారత్‌లో కేవలం ఆట మాత్రమే కాదు, అదొక ఎమోషన్. ఈ ఆటలో గెలిస్తే వచ్చే క్రేజ్, గౌరవం మాటల్లో చెప్పలేం. కానీ ఆ విజయంతో పాటు వచ్చే ప్రైజ్ మనీ కూడా అంతే స్థాయిలో ఉంటుంది. తాజాగా 2024 టీ20 వరల్డ్ కప్ గెలిచిన రోహిత్ శర్మ సేనకు బీసీసీఐ ఏకంగా రూ.125 కోట్ల భారీ నజరానా ప్రకటించింది. ఈ నేపథ్యంలో 18 ఏళ్ల క్రితం ధోనీ టీమిండియాకు తొలి వరల్డ్ కప్ అందించినప్పుడు ఎంత నగదు బహుమతి లభించిందో తెలుసుకుంటే కచ్చితంగా ఆశ్చర్యపోతారు. బీసీసీఐ ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డు. తన ఆటగాళ్లకు ఇచ్చే పారితోషికం విషయంలో బీసీసీఐ ఏమాత్రం వెనకాడదు. 2024 టీ20 వరల్డ్ కప్‌లో సౌతాఫ్రికాను ఓడించి భారత్ ఛాంపియన్‌గా నిలిచినప్పుడు, బోర్డు ఏకంగా రూ.125 కోట్లను జట్టు మొత్తానికి పంచింది. ఇందులో కేవలం 15 మంది ఆటగాళ్లే కాకుండా, రిజర్వ్ ప్లేయర్స్, కోచింగ్ స్టాఫ్, మెడికల్ టీమ్, సెలెక్టర్లు కూడా భాగస్వాములుగా ఉన్నారు. అయితే, 2007లో ఎంఎస్ ధోనీ సారథ్యంలో టీమిండియా తొలి టీ20 వరల్డ్ కప్ గెలిచినప్పుడు వచ్చిన ప్రైజ్ మనీ దీనితో పోలిస్తే చాలా తక్కువ. 2007లో యువ భారత్ సంచలనం సృష్టించినప్పుడు, బీసీసీఐ మొత్తం జట్టుకు కలిపి కేవలం రూ.12 కోట్లు మాత్రమే బహుమతిగా ఇచ్చింది. అంటే నేడు ఒక్కో ఆటగాడికి లభిస్తున్న రూ.5 కోట్లతో పోలిస్తే, అప్పుడు మొత్తం జట్టుకు లభించిన నగదు చాలా తక్కువని చెప్పవచ్చు. ఇక 2011 వన్డే వరల్డ్ కప్ గెలిచినప్పుడు తొలుత ఒక్కో ఆటగాడికి కోటి రూపాయలు ప్రకటించగా, తర్వాత దానిని రూ.2 కోట్లకు పెంచారు. 2013 ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచినప్పుడు కూడా ప్రతి ఆటగాడికి కోటి రూపాయల చొప్పున నగదు లభించింది. కానీ 2024 నాటికి ఈ లెక్కలు పూర్తిగా మారిపోయాయి.

రోహిత్ సేనలో ఎవరికి ఎంత దక్కింది?

2024 ప్రపంచకప్ విజేతలకు బీసీసీఐ పంపిణీ చేసిన రూ.125 కోట్ల వివరాలు ఇలా ఉన్నాయి:
ప్రధాన ఆటగాళ్లు (15 మంది): ఒక్కొక్కరికి రూ.5 కోట్లు(మ్యాచులు ఆడని వారు కూడా ఇందులో ఉన్నారు).
రిజర్వ్ ప్లేయర్స్ (నలుగురు ): ఒక్కొక్కరికి రూ.2.5 కోట్లు.
హెడ్ కోచ్ రాహుల్ ద్రవిడ్: రూ.5 కోట్లు.
కోచింగ్ స్టాఫ్: ఒక్కొక్కరికి రూ.కోటి.
సపోర్ట్ స్టాఫ్ (ఫిజియో, మెడికల్): ఒక్కొక్కరికి రూ.2 కోట్లు.
సెలెక్టర్లు: ఒక్కొక్కరికి రూ.కోటి.

ఈ గణాంకాలను బట్టి చూస్తే, భారత క్రికెట్ ఆదాయం ఎంత వేగంగా వృద్ధి చెందిందో అర్థమవుతుంది. స్పాన్సర్లు, టీవీ హక్కులు, ఐపీఎల్ వంటి లీగ్‌ల వల్ల బీసీసీఐ ఖజానా నిండిపోవడంతో ఆటగాళ్లకు కూడా భారీగా ప్రతిఫలం అందుతోంది. విజయానికి ఇచ్చే గౌరవం అప్పట్లోనూ ఇప్పట్లోనూ ఒకటే అయినప్పటికీ, ఆర్థికంగా మాత్రం ప్రస్తుత ఆటగాళ్లు చాలా అదృష్టవంతులని చెప్పాలి.

# వార్మప్ మ్యాచులోనే సెంచరీ కొడితే..

### వరల్డ్ కప్‌లో ప్లేస్ ఇస్తే డబుల్ సెంచరీ చేస్తాడేమో



టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభానికి ముందే భారత కుర్రాళ్లు మైదానంలో పరుగుల విధ్వంసం సృష్టించారు. అమెరికాతో జరిగిన తొలి వార్మప్ మ్యాచ్‌లో ఇండియా-ఎ బ్యాటర్లు సిక్సర్ల వర్షం కురిపించారు. ముఖ్యంగా వికెట్ కీపర్ బ్యాటర్ నారాయణ్ జగదీశన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయి సెంచరీ బాదాడు. టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభానికి ముందే భారత కుర్రాళ్లు మైదానంలో పరుగుల విధ్వంసం సృష్టించారు. అమెరికాతో జరిగిన తొలి వార్మప్ మ్యాచ్‌లో ఇండియా-ఎ బ్యాటర్లు సిక్సర్ల వర్షం కురిపించారు. ముఖ్యంగా వికెట్ కీపర్ బ్యాటర్ నారాయణ్ జగదీశన్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయి సెంచరీ బాదాడు. కెప్టెన్ ఆయుష్ బదోని, తిలక్ వర్మ కూడా మెరుపు ఇన్నింగ్స్‌లు ఆడటంతో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో భారీ స్కోరును సాధించింది. నవీ ముంబైలోని డివై పాటిల్ స్టేడియంలో జరిగిన ఈ మ్యాచ్‌లో నారాయణ్ జగదీశన్ బ్యాటింగ్ హైలైట్‌గా నిలిచింది. ఓపెనర్‌గా బరిలోకి దిగిన జగదీశన్, అమెరికా బౌలర్లను ఒక ఆట ఆడుకున్నాడు. కేవలం 49 బంతుల్లోనే 100 పరుగులు పూర్తి చేసి తన ఫామ్‌ను చాటుకున్నాడు. అతని మొత్తం ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 4 భారీ సిక్సర్లు ఉన్నాయి. 54 బంతుల్లో 104 పరుగులు చేసిన జగదీశన్, టీ20 ప్రపంచకప్ మెయిన్ స్క్వాడ్‌లో చోటు దక్కించుకోలేకపోయినా, భవిష్యత్తులో తన స్థానం సుస్థిరమని సెలెక్టర్లకు స్ట్రాంగ్ మెసేజ్ పంపాడు.సర్జరీ కారణంగా కొన్నాళ్లు ఆటకు దూరమైన తెలుగు తేజం తిలక్ వర్మ, ఈ మ్యాచ్‌తో మైదానంలోకి అడుగుపెట్టాడు. ఫిట్‌నెస్ నిరూపించుకోవడమే లక్ష్యంగా బరిలోకి దిగిన తిలక్, ఏమాత్రం తడబడకుండా ఆడాడు. కేవలం 24 బంతుల్లో 38 పరుగులు చేసి అలరించాడు. ఇందులో 3 ఫోర్లు, 2 సిక్సర్లు ఉన్నాయి. తిలక్ బ్యాటింగ్ చూస్తుంటే అతను పూర్తి ఫిట్‌నెస్‌తో ఉన్నాడని అర్థమవుతోంది. దీంతో ప్రపంచకప్ మెయిన్ టోర్నీలో అతను టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్‌లో ఉండటం ఖాయమైంది. జట్టు కెప్టెన్ ఆయుష్ బదోని క్రీజులోకి రాగానే మ్యాచ్ స్వరూపమే మారిపోయింది. కేవలం 21 బంతుల్లోనే హాఫ్ సెంచరీ బాదిన బదోని, అమెరికా బౌలర్లపై కనికరం లేకుండా విరుచుకుపడ్డాడు. 4 సిక్సర్లు, 5 ఫోర్ల సాయంతో 26 బంతుల్లోనే 60 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. మరోవైపు ఓపెనర్ ప్రియాంశ్ ఆర్య కూడా 13 బంతుల్లో 28 పరుగులతో మెరుపు ఆరంభాన్ని ఇచ్చాడు. వీరి విధ్వంసకర ఇన్నింగ్స్‌ల వల్ల ఇండియా-ఎ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 238 పరుగుల పర్వత సమానమైన స్కోరును బోర్డుపై ఉంచింది. టీమిండియా బ్యాటర్ల దాడిని తట్టుకోలేక అమెరికా ఏకంగా 10 మంది బౌలర్లను రంగంలోకి దించింది. టీమిండియా మూలాలున్న సౌరభ్ నేత్రవల్కర్ మాత్రం 4 ఓవర్లలో 33 పరుగులిచ్చి ఫర్వాలేదనిపించాడు. శుభమ్ రంజనే 2 ఓవర్లలో 12 పరుగులిచ్చి ఒక వికెట్ తీశాడు. అయితే మిగిలిన బౌలర్లందరూ జగదీశన్, బదోని దెబ్బకు భారీగా పరుగులు సమర్పించుకున్నారు. ఈ భారీ స్కోరు చూస్తుంటే టీమిండియా కుర్రాళ్లు వరల్డ్ కప్ కోసం ఏ రేంజ్ లో సిద్ధమయ్యారో అర్థమవుతోంది.

### అరే మీరు మారరా సామీ..

# ఐసీసీకే క్లాస్ పీకుతున్న అఫ్రిది..




పాకిస్థాన్ మాజీ ఆల్‌రౌండర్ షాహిద్ అఫ్రిది మరోసారి తన వివాదాస్పద వ్యాఖ్యలతో వార్తల్లోకి వచ్చారు. 2026 టీ20 వరల్డ్ కప్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడబోమన్న పాక్ ప్రభుత్వ నిర్ణయంపై స్పందించిన ఆయన, ఐసీసీ పనితీరుపైనే ప్రశ్నలు కురిపించారు. అఫ్రిది చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. ఒకవైపు మ్యాచ్ జరగనందుకు బాధపడుతున్నానని చెబుతూనే, మరోవైపు తన ప్రభుత్వ మొండి నిర్ణయానికి మద్దతు తెలపడం గమనార్హం. భారత్‌తో జరిగే హై-వోల్టేజ్ మ్యాచ్‌ను బహిష్కరిస్తామని పాకిస్థాన్ ప్రకటించిన తర్వాత, ఆ దేశ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది సోషల్ మీడియా వేదికగా తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "రాజకీయాలు మూసివేసిన తలుపులను క్రికెట్ తెరుస్తుందని నేను ఎప్పుడూ నమ్ముతాను. కానీ, ఈ టీ20 వరల్డ్ కప్‌లో పాకిస్థాన్ భారత్‌తో ఆడకపోవడం బాధాకరం" అని అఫ్రిది తన పోస్ట్‌లో పేర్కొన్నారు. అయితే వెంటనే ప్లేటు మార్చి, తన దేశ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సరైనదేనని, దానికి తాను కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. అఫ్రిది తన పోస్ట్‌లో ఐసీసీని టార్గెట్ చేసుకున్నారు. ఐసీసీ కేవలం ప్రకటనలకే పరిమితం కాకూడదని, నాయకత్వ లక్షణాలను చూపించాలని డిమాండ్ చేశారు. "ప్రతి సభ్య దేశానికి ఐసీసీ నిష్పక్షపాతంగా, స్వతంత్రంగా, న్యాయబద్ధంగా ఉండాలి. కేవలం మాటలతో కాకుండా చేతలతో న్యాయం చేయాల్సిన సమయం ఇది" అని ఆయన రాసుకొచ్చారు. అంటే భారత్ పాకిస్థాన్‌కు వచ్చి ఆడకపోయినా ఐసీసీ మిన్నకుండిపోతోందనే అర్థం వచ్చేలా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. అఫ్రిది చేసిన ఈ వ్యాఖ్యలు రెండు నాల్కల ధోరణిని తలపిస్తున్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఒకపక్క భారత్-పాక్ మ్యాచ్ లేకపోతే క్రికెట్ ప్రపంచానికి నష్టమని చెబుతూనే, మరోపక్క పాక్ ప్రభుత్వ మూర్ఖపు నిర్ణయాన్ని సమర్థించడంపై విమర్శలు వస్తున్నాయి. ముఖ్యంగా ఐసీసీని విమర్శించడం ద్వారా పాకిస్థాన్ తప్పును కప్పిపుచ్చే ప్రయత్నం చేస్తున్నారని భారత అభిమానులు మండిపడుతున్నారు. క్రికెట్‌లో రాజకీయాలు తీసుకురావద్దని చెబుతూనే, రాజకీయ నిర్ణయాలను సమర్థించడం అఫ్రిదికే చెల్లిందని ఎద్దేవా చేస్తున్నారు. పాకిస్థాన్ ప్రభుత్వం ఫిబ్రవరి 1న అధికారికంగా ప్రకటించిన ప్రకారం.. పాక్ జట్టు టీ20 వరల్డ్ కప్ ఆడుతుంది కానీ, ఫిబ్రవరి 15న శ్రీలంకలో భారత్‌తో జరగాల్సిన మ్యాచ్‌లో మాత్రం పాల్గొనదు. ఒకవేళ పాక్ గనుక నిజంగానే ఈ మ్యాచ్‌ను బహిష్కరిస్తే, ఐసీసీ నుంచి ఆ దేశానికి అందే కోట్లాది రూపాయల నిధులు ఆగిపోవడంతో పాటు కఠినమైన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. మరి అఫ్రిది మాటలు విని ఐసీసీ ఏమైనా స్పందిస్తుందా లేదా పాక్‌పై వేటు వేస్తుందా అన్నది వేచి చూడాలి.

# అబ్బే..ఊరికే అన్నాం బాబాయ్..

### పాకిస్థాన్ మళ్ళీ యూ-టర్న్ తీసుకోబోతుందా ?



పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఆడుతున్న మైండ్ గేమ్ ఇప్పుడు ఆ దేశానికే చుట్టుకునేలా కనిపిస్తోంది. 2026 టీ20 వరల్డ్ కప్‌లో భారత్‌తో మ్యాచ్ ఆడబోమని ప్రకటించి సంచలనం రేపిన పాక్, ఇప్పుడు తోక ముడిచే సూచనలు కనిపిస్తున్నాయి. ఐసీసీ నుంచి వస్తున్న తీవ్ర హెచ్చరికలు, ఆర్థికంగా దివాళా తీసే ముప్పు పొంచి ఉండటంతో పాక్ వెనక్కి తగ్గే అవకాశం ఉందని మాజీ కెప్టెన్ రషీద్ లతీఫ్ బాంబు పేల్చారు. వచ్చే 24 గంటల్లో పాకిస్థాన్ తన నిర్ణయాన్ని మార్చుకుంటుందని ఆయన జోస్యం చెప్పారు. భారత్‌తో మ్యాచ్ ఆడబోమని పాకిస్థాన్ చేసిన ప్రకటన క్రికెట్ ప్రపంచంలో పెద్ద దుమారమే రేపింది. అయితే ఈ నిర్ణయం వెనుక పాక్ క్రికెట్ బోర్డు చీఫ్ మొహసిన్ నఖ్వీ రాజకీయ ప్రయోజనాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో పాక్ మాజీ దిగ్గజం రషీద్ లతీఫ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్‌కు మాట మార్చడం అలవాటేనని, వచ్చే 24 గంటల్లోనే ఆ దేశ ప్రభుత్వం, బోర్డు తమ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే అవకాశం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. తెర వెనుక భారత్, పాక్ ప్రభుత్వాల మధ్య చర్చలు జరుగుతుండవచ్చని, పరిస్థితులు త్వరలోనే సద్దుమణుగుతాయని ఆయన పేర్కొన్నారు.నిజానికి పాక్ గనుక భారత్‌తో మ్యాచ్‌ను బహిష్కరిస్తే ఆ దేశ క్రికెట్ భవిష్యత్తు నామరూపాల్లేకుండా పోతుంది. ఐసీసీ ఇప్పటికే పీసీబీని తీవ్రంగా హెచ్చరించింది. భారత్‌తో మ్యాచ్ రద్దయితే బ్రాడ్‌కాస్టర్లకు వచ్చే వేల కోట్ల నష్టాన్ని పాకిస్థానే భరించాల్సి ఉంటుంది. ఇది కాకుండా ఐసీసీ నుంచి ఏటా వచ్చే వందల కోట్ల ఆదాయం ఆగిపోతుంది. ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్థాన్‌కు ఇది మరణశాసనమే అవుతుంది. ఈ భయం వల్లే పాక్ ఇప్పుడు వెనక్కి తగ్గేందుకు దారులు వెతుక్కుంటోంది. పాకిస్థాన్ మొండిగా ముందుకెళ్తే జరిగే నష్టాలు సామాన్యంగా లేవు. ముందుగా ఆ దేశాన్ని ద్వైపాక్షిక సిరీస్‌ల నుంచి సస్పెండ్ చేసే ప్రమాదం ఉంది. 2028 టీ20 వరల్డ్ కప్ ఆతిథ్య హక్కులు పాక్ నుంచి చేజారిపోతాయి. ఆసియా కప్ నుంచి కూడా బహిష్కరణ తప్పదు. అన్నిటికంటే ముఖ్యంగా, విదేశీ బోర్డులు తమ ఆటగాళ్లను పాకిస్థాన్ సూపర్ లీగ్ ఆడేందుకు పంపవు. దీంతో పీఎస్ఎల్ ఒక గల్లీ క్రికెట్ టోర్నమెంట్‌లా మారిపోతుంది. ఈ పరిణామాలన్నీ గమనిస్తున్న పాక్ పెద్దలు, పరువు పోకముందే భారత్‌తో తలపడటమే మేలని భావిస్తున్నట్లు సమాచారం. పీసీబీ చీఫ్ మొహసిన్ నఖ్వీ ఈ డ్రామా అంతా తన రాజకీయ ఇమేజ్ పెంచుకోవడానికే చేస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. పాకిస్థాన్ ప్రజల్లో భారత్‌కు ఎదురుతిరిగాడు అనే పేరు సంపాదించుకుని పాపులర్ అవ్వాలనేది ఆయన ప్లాన్ అని విమర్శకులు అంటున్నారు. అయితే ఐసీసీ నుంచి వస్తున్న ఒత్తిడి చూస్తుంటే, ఆయన రాజకీయ ఆటలు సాగేలా కనిపించడం లేదు. మొత్తానికి వచ్చే 24 గంటల్లో భారత్-పాక్ మ్యాచ్‌పై ఒక స్పష్టమైన అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.

# వరల్డ్ కప్ వార్మప్ మ్యాచులకు కుర్రాళ్లు రెడీ..



టీ20 వరల్డ్ కప్ 2026 సమరానికి కౌంట్‌డౌన్ మొదలైంది. ఈ మెగా టోర్నీకి ముందు టీమిండియా సన్నాహకాల్లో భాగంగా రెండు వార్మప్ మ్యాచ్‌లు ఆడనుంది. దీని కోసం బీసీసీఐ సోమవారం (ఫిబ్రవరి 2) ఇండియా-ఎ జట్టును ప్రకటించింది. టీ20 వరల్డ్ కప్ 2026 సమరానికి కౌంట్‌డౌన్ మొదలైంది. ఈ మెగా టోర్నీకి ముందు టీమిండియా సన్నాహకాల్లో భాగంగా రెండు వార్మప్ మ్యాచ్‌లు ఆడనుంది. దీని కోసం బీసీసీఐ సోమవారం (ఫిబ్రవరి 2) ఇండియా-ఎ జట్టును ప్రకటించింది. యువ సంచలనం తిలక్ వర్మ రీ-ఎంట్రీ ఇవ్వడం, ఐపీఎల్ స్పీడ్ స్టార్ మయాంక్ యాదవ్ జట్టులోకి రావడం ఈ స్క్వాడ్‌లో హైలైట్‌గా నిలిచింది. ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్ 2026 మరికొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న నేపథ్యంలో టీమిండియా తన సన్నాహకాలను ముమ్మరం చేసింది. ఇందులో భాగంగా అమెరికా, నమీబియాతో రెండు వార్మప్ మ్యాచ్‌లు ఆడనుంది. ఈ మ్యాచ్‌ల కోసం సీనియర్ ఆటగాళ్లకు విశ్రాంతినిస్తూ, యువ రక్తాన్ని పరీక్షించాలని బీసీసీఐ నిర్ణయించింది. ఢిల్లీకి చెందిన యువ బ్యాటర్ ఆయుష్ బదోనికి జట్టు పగ్గాలను అప్పగించింది. దేశవాళీ క్రికెట్‌లో, ఐపీఎల్‌లో అద్భుతంగా రాణిస్తున్న బదోనికి ఇది ఒక పెద్ద అవకాశం. తెలుగు క్రికెట్ అభిమానులకు గుడ్ న్యూస్ ఏంటంటే.. గాయం కారణంగా కొన్నాళ్లు దూరమైన తిలక్ వర్మ జట్టులోకి తిరిగొచ్చాడు. సర్జరీ తర్వాత కోలుకున్న తిలక్, ఫిట్‌నెస్ టెస్ట్ పాసై జట్టులో చేరాడు. అయితే ఇందులో ఒక చిన్న ట్విస్ట్ ఉంది. తిలక్ వర్మ ఇండియా-ఎ తరపున కేవలం ఒకే ఒక్క వార్మప్ మ్యాచ్ ఆడతాడు. ఆ మ్యాచ్‌లో తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకున్న తర్వాత నేరుగా టీమిండియా(సీనియర్ జట్టు)లో చేరి వరల్డ్ కప్ ఆడతాడు. ఇది తిలక్ కెరీర్‌కు అత్యంత కీలకమైన సమయం. ఐపీఎల్‌లో 150 కిలోమీటర్లకు పైగా వేగంతో బంతులు విసిరి అందరినీ ఆశ్చర్యపరిచిన మయాంక్ యాదవ్ కూడా ఈ జట్టులో ఉన్నాడు. ఐపీఎల్ 2025లో ఆడిన తర్వాత గాయపడిన మయాంక్, సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగుతున్నాడు. అతని వేగం టీమిండియాకు రాబోయే రోజుల్లో పెద్ద ఆస్తి కానుంది. మయాంక్ తో పాటు ఖలీల్ అహ్మద్, రవి బిష్ణోయ్ వంటి సీనియర్ బౌలర్లు కూడా ఈ జట్టులో ఉండటం విశేషం. మొదటి వార్మప్ మ్యాచ్ ఈరోజు సోమవారం (ఫిబ్రవరి 2) సాయంత్రం 5 గంటలకు నవీ ముంబైలోని డివై పాటిల్ స్టేడియంలో అమెరికాతో జరగనుంది. ఇక రెండో మ్యాచ్ ఫిబ్రవరి 6 (శుక్రవారం) నమీబియాతో జరుగుతుంది. ఈ మ్యాచుల ద్వారా యువ ఆటగాళ్ల ఫామ్‌ను పరిశీలించి, అవసరమైతే మెయిన్ వరల్డ్ కప్ స్క్వాడ్‌లోకి ఎవరినైనా తీసుకునే అవకాశం ఉంది. రియాన్ పరాగ్, నమన్ ధీర్, ఆశుతోష్ శర్మ వంటి హిట్టర్లు ఈ జట్టులో ఉండటంతో మ్యాచ్‌లు రసవత్తరంగా సాగే అవకాశం ఉంది. ఇండియా-ఎ స్క్వాడ్ (వార్మప్ మ్యాచుల కోసం): ఆయుష్ బదోని (కెప్టెన్), నమన్ ధీర్, ఆశుతోష్ శర్మ, ప్రియాంశ్ ఆర్య, ఎన్.జగదీశన్ (వికెట్ కీపర్), తిలక్ వర్మ, రియాన్ పరాగ్, మానవ్ సుతార్, అశోక్ శర్మ, ఉర్విల్ పటేల్ (వికెట్ కీపర్), గుర్జాప్నీత్ సింగ్, విప్రజ్ నిగమ్, రవి బిష్ణోయ్, ఖలీల్ అహ్మద్, మయాంక్ యాదవ్.

సినీ వాయిస్ CINEMA

ఆ సినిమా చేసుంటే

# నా కెరీర్ వేరేలా ఉండేది..

## హీరో సందీప్ కిషన్..



టాలీవుడ్ హీరో సందీప్ కిషన్.. తెలుగు సినీప్రియులకు ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేని పేరు. కొన్నాళ్లుగా తెలుగులో వరుస సినిమాలతో అలరిస్తున్న ఈ హీరో.. ఇప్పుడు సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తున్నారు. అయితే తన కెరీర్ లో ఎన్నో సినిమాలు వదిలేశానని.. ఆ తర్వాత ఆ చిత్రాలు సూపర్ హిట్ అయ్యాయని అన్నారు. అలాగే తన సినీ ప్రయాణంలోని ఒడిదుడుకులను పంచుకున్నారు. టాలీవుడ్ హీరో సందీప్ కిషన్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తున్నాడు. ఈ క్రమంలోనే ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన కెరీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తాను అనుకున్న విషయాలు తప్పాయని అన్నారు. తాను చేయనని చెప్పిన ఎన్నో కథలు బ్లాక్ బస్టర్లుగా మారాయని.. ముందుగా ఎక్కడికి పోతావ్ చిన్నవాడా వంటి చిత్రం రిజెక్ట్ చేశానని.. ఆ తర్వాత అదే సినిమా బ్లాక్ బస్టర్ హిట్ అయ్యిందని అన్నారు. ఈ సినిమా కథ టైగర్ సినిమా సమయంలో ఆనంద్ చెప్పినప్పుడు, దానిలో కొన్ని మార్పులు ఉండేవని, టైగర్పై తనకు నమ్మకం ఉన్నందున, విడుదల తర్వాత చూద్దామని వేచి ఉన్నానని వివరించారు. ఈలోగా ఆనంద్ నిఖిల్‌కి ఆ కథను చెప్పి కమిట్ అయ్యారని తెలిపారు. ఒకసారి కథను నమ్మి, దర్శకుడిని ఎంచుకున్న తర్వాత, తాను కేవలం తన నటనపై మాత్రమే దృష్టి సారిస్తానని, మిగిలిన ఎడిటింగ్ లేదా ఇతర సాంకేతిక అంశాలలో జోక్యం చేసుకోనని సందీప్ కిషన్ స్పష్టం చేశారు. కొత్తగా సినిమా పరిశ్రమలోకి రావాలనుకునే వారికి ఆయన ముఖ్యమైన సలహా ఇచ్చారు. లక్షలు, రెండు లక్షలు ఇచ్చి పాత్రలు కొనవద్దని, అలా డబ్బులు తీసుకునే నిర్మాతలు మంచి సినిమా తీయడానికి హామీ ఉండదని హెచ్చరించారు. సినీ రంగంలో విజయం సాధించడానికి ఓపిక, పట్టుదల చాలా ముఖ్యమని, విజయ్ సేతుపతి, రవితేజ వంటి వారు ఎన్నో ఏళ్ల కృషి తర్వాతే స్టార్‌లుగా ఎదిగారని గుర్తు చేశారు. అదృష్టం కన్నా ఓపిక ఉండాలని చెప్పారు. తేజ్ (సాయి ధరమ్ తేజ్), రెజీనా, రకుల్ ప్రీత్ సింగ్, రాహుల్ రవీంద్రన్, ఆదిత్య, సుధీర్, రోహిత్, రాజ్ తరుణ్ తన స్నేహితులను అన్నారు. కృష్ణవంశీతో పనిచేయడం తనకు ఒక జీవిత పాఠం నేర్పిందని, ఆయన ఒత్తిడితో కూడిన పని వాతావరణం శారీరకంగా, మానసికంగా బలహీనపరిచినా, అది తన వ్యక్తిత్వాన్ని మార్చిందని, ఇతరులలో మంచిని మాత్రమే చూడటం నేర్చుకున్నానని చెప్పారు.జెమినీ కిరణ్ తన పట్ల తండ్రిలా నిలిచారని, ఎటువంటి రక్త సంబంధం లేకపోయినా తనకు అండగా ఉన్నారని కృతజ్ఞతలు తెలిపారు. అనిల్ సుంకర రన్ సినిమా సమయంలో ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పుడు అడగకుండానే సహాయం చేశారని గుర్తు చేసుకున్నారు. తనను బెస్ట్ ఫ్రెండ్స్ అని నమ్మి చాలామంది మోసం చేశారని, కేవలం తమ సంబంధాల కోసం తనను ఉపయోగించుకున్నారని సందీప్ కిషన్ బాధగా తెలిపారు.

# సరికొత్త కథతో రానున్న నవీన్ చంద్ర..

## హనీ ట్రైలర్ అదిరిపోయిందిగా..!!



హనీ తప్పకుండా థియేటర్స్‌లో చూడాల్సిన సినిమా. ప్రేక్షకులకు చాలా డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుందని ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో నవీన్ చంద్ర అన్నారు. మరోసారి డిఫరెంట్ కాన్సెప్ట్ తో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు హీరో నవీన్ చంద్ర. నవీన్ చంద్ర, దివ్య పిళ్లై ప్రధాన పాత్రల్లో కరుణ కుమార్ రచన, దర్శకత్వం వహించిన సైకలాజికల్ హారర్ మూవీ హనీ. ౹ాహా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రాన్ని శేఖర్ స్టూడియోస్ సమర్పిస్తోంది. సైకాలజికల్ డెప్త్, సోషల్ రిలవెన్స్, హారర్ అంశాలతో రూపొందిన 'హనీ' ఫిబ్రవరి 6న థియేటర్‌లో రిలీజ్ అవుతుంది. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్ అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ ట్రైలర్ ని లాంచ్ చేశారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో హీరో నవీన్ చంద్ర మాట్లాడుతూ.. ట్రైలర్ కి చాలా అద్భుతమైన రెస్పాన్స్ రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా ఫిలిం మేకింగ్ ప్రాసెస్ నేను చాలా ఎంజాయ్ చేశాను. ఇది మౌత్ టాక్ తో నిలబడే సినిమా. మాకు ఉన్న బడ్జెట్లో థియేటర్స్ కి తీసుకొచ్చి ఆడియన్స్ కి ఒక డిఫరెంట్ ఎక్స్పీరియన్స్ ఇవ్వాలని నేను ఎప్పుడు ప్రయత్నం చేస్తూనే ఉన్నాను. ఫిబ్రవరి 6న దయచేసి ఒకసారి థియేటర్ కి రండి. ఇది థియేటర్ కి చాలా బాగుంటుంది. దివి చాలా అద్భుతమైన నటి. తను తప్పకుండా పెద్ద స్టార్ అవుతుంది. దివ్య కూడా చాలా చక్కగా నటించింది. ఈ సినిమా వెంటాడుతూనే ఉంటుంది. ఇది ఆలోచన రేకెత్తించే సినిమా. డివోపి మ్యూజిక్ డైరెక్టర్ అద్భుతమైన వర్క్ ఇచ్చారు. ఇందులో ఉన్న పాప కూడా చాలా చక్కగా నటించింది. మట్కా సినిమా సమయంలో కరుణ కుమార్ గారితో చాలా దగ్గర ఆయను. ఈ కథకు ఆయన నన్ను ఎంచుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఆయన నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నేను నిలబెట్టుకున్నానని అనుకుంటున్నాను అని అన్నారు.

అలాగే ఈ సమాజంలో ఆశ కోసం ప్రజలు ఏవేవో చేస్తున్నారు. ఇందులో ఒక డార్క్ సొసైటీని చూపించాము. ఈ కథ విన్న తర్వాత నేను చాలా జాగ్రత్తగా ఉన్నాను. మానసికంగా బలహీనంగా ఉన్నప్పుడే ఇలాంటి వాటికి మనం విక్టిమ్ అవుతాం. ఆనంద్ క్యారెక్టర్ ని క్రియేట్ చేసిన కరుణ కుమార్ గారికి థాంక్యూ సో మచ్. మీరు ఈ సినిమాని ఆదరిస్తే ఇలాంటి కథలు మరిన్ని వస్తాయి. ఈ సినిమా చేసిన్నప్పుడు చాలా మ్యాడ్ నెస్ లో ఉన్నాను. చాలా ఇంటెన్సిటీ ఉన్న క్యారెక్టర్ ఇది. ఈ సినిమా షూటింగ్లో ఒక సంఘటన జరిగింది. ఈ క్యారెక్టర్ ప్రభావం వల్ల ఒక వ్యక్తితో నేను దురుసుగా ప్రవర్తించాను. అయితే అది నేను కాదు.ఆ క్యారెక్టర్ అలా ప్రవర్తించింది. తప్పకుండా ఫిబ్రవరి 6న ఈ సినిమాని అందరూ థియే టర్స్ లో చూడాలని కోరుకుంటున్నాను అని చెప్పుకొచ్చారు నవీన్ చంద్ర.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
తీర్పు వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్



# అబ్బబ్బా.. ఏముందిరా బాబూ..

## అందమే అసూయ పడేలా.. చిరునవ్వుతో మత్తెక్కిస్తున్న చిట్టి..

తొలి చిత్రంతోనే నటిగా పాపులర్ అయ్యింది ఫరియా అబ్దుల్లా. చిట్టి పాత్రతో తెలుగు అడియన్స్ హృదయాలను దొచుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తాజాగా ఈ అమ్మడు షేర్ చేసిన ఫోటోస్ ఇప్పుడు తెగ వైరలవుతున్నాయి. మెరూన్ కలర్ చీరకట్టులో మరింత అందంగా కనిపిస్తుంది. ఫరియా అబ్దుల్లా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. జాతిరత్నాలు సినిమాతో తెలుగు తెరకు నటిగా పరిచయమైంది. తొలి చిత్రంతోనే ఓవర్ నైట్ స్టార్ అయిపోయింది. అందం, అభియనతో తెలుగు ప్రేక్షకుల మనసులు దోచుకుంది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఈ అమ్మడు ఇప్పుడు సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తుంది. అలాగే అటు సోషల్ మీడియాలో తన గ్లామర్ ఫోజులతో మతిపోగొట్టేస్తుంది. ఈ అమ్మడు ఎప్పుడూ హైట్ కారణంగానే వార్తలలో నిలుస్తుంది. అటు హీరోయిన్ గా.. ఇటు స్పెషల్ పాటలతో మరింత పాపులర్ అయ్యింది. ప్రస్తుతం తిరువీర్ హీరోగా నటిస్తున్న భగవంతుడు చిత్రంలో స్పెషల్ రోల్లున్నట్లు సమాచారం. ఇందులో పల్లెటూరి అమ్మాయి పాత్రలో ఫరియా కనిపించడమే కాకుండా అద్భుతమైన నటనతో మెప్పించనుందట. తాజాగా మెరూన్ కలర్ చీరకట్టులో చేతిలో గులాబీ పట్టుకుని ముసి ముసి నవ్వులతో ఫాలోవర్స్ హృదయాలను దోచుకుంటుంది. బ్లూ అండ్ ఆరెంజ్ కాంబోలో ఉన్న ప్లెయిన్ శారీలో కాటుక కళ్లతో మరింత అందంగా కనిపిస్తుంది ఈ అమ్మడు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఆ బ్యూటీ షేర్ చేసిన బ్యూటీఫుల్ ఫోటోస్ వైరలవుతున్నాయి. ఇదిలా ఉంటే ఇప్పుడు ఈ అమ్మడు భగవంతుడు చిత్రంలో నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమాపై మరింత ఆసక్తి నెలకొంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com